ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

గురువారం | 20-02- 2025 సంపుటి: 15 , సంచిక: 322, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

# మరింత పకడ్బందీగా..

## లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం..



### 25 శాతం సబ్సిడీ

### మార్చి 31 వరకు రెగ్యులరైజేషన్ అవకాశం

### ఎల్ ఆర్ ఎస్ పై మంత్రులు సమీక్ష

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ప్రజాకలం ప్రతినిధి): ఎల్ఆర్ఎస్ పథకం అమలును వేగవంతం చేసే కార్యక్రమంలో భాగంగా 25 శాతం సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ ఆర్ ఎస్)పై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు సమీక్ష నిర్వహించారు. కాగా, అనధికార లేఔట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు తెచ్చిన ఎల్ఆర్ఎస్‌ను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగేళ్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి మార్చి 31 వరకు రెగ్యులరైజేషన్ అవకాశం ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పది శాతం ప్లాట్లు రిజిస్టరైన లేఔట్లలో మిగిలిన ప్లాట్లను కూడా క్రమబద్ధీకరించుకోవడానికి అవకాశమివ్వాలని నిర్ణయించింది. నిషేధిత జాబితాలోని భూములపై అప్రమత్తంగా ఉండాలని మంత్రులు సూచించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో చెల్లింపులు చేసి ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

**కేసీఆర్ పగటి కలలు కంటున్నారు**

ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగిరిందన్నట్లు ఫాంహౌస్ దాటని కేసీఆర్... అధికారంపై పగటి కలలు కంటున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎద్దేవా చేశారు. అధికారం కోల్పోగానే తనకు పదేళ్లు అధికారం కట్టబెట్టిన ప్రజలను మరిచి అజ్ఞాతంలోకి వెళ్లిన కేసీఆర్‌కు 14 నెలలుగా కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న అభివృద్ధి ఎలా కనిపిస్తుందని బుధవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. కేసీఆర్ సీజనల్ రాజకీయ నాయకుడని, ఎన్నికల సమయంలోనే ఆయనకు ప్రజలు గుర్తుకొస్తారని దుయ్యబట్టారు. ఇప్పుడు స్థానిక ఎన్నికలు వస్తున్నందునే ప్రజల్లోకి వచ్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ భవిష్యత్తు గురించి చెప్పే కేసీఆర్... ముందు ఆయన భవిష్యత్తు, తన పార్టీ భవిష్యత్తు గురించి ఆలోచిస్తే బాగుంటుందని ఎద్దేవా చేశారు. పదేళ్లలో కేసీఆర్ చేసిన అప్పులకు తెలంగాణ సమాజం ఎప్పటికీ ఆయన్ను క్షమించదన్నారు.

తరువాయి 2వ పేజీలో...



### 6 నెలల్లోనే కాంగ్రెస్ సర్కార్‌పై

# ప్రజల్లో వ్యతిరేకత

## రేవంత్ అసమర్థతను అంతా గుర్తిస్తున్నారు

### వందశాతం మళ్లీ బీఆర్ఎస్సే అధికారంలోకి..
### 10 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు తథ్యం
### కాంగ్రెస్ తొత్తులుగా కమ్యూనిస్టులు: కేసీఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ప్రజాకలం ప్రతినిధి): తెలంగాణలో ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్న కాంగ్రెస్ గ్రాఫ్ పాతాళానికి పడిపోయిందని.. ఈ సర్కార్‌పై ఆరు నెలల్లోనే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ గెలవదని.. తమది తెలంగాణ అస్తిత్వ పార్టీ అని, వందశాతం మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సేనని ఆయన జోస్యం చెప్పారు. బుధవారం తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.

తరువాయి 2వ పేజీలో...

# ఏడాది అభివృద్ధిని ప్రజలకు వివరించండి

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి - ఎమ్మెల్సీ ఎన్నికలకు కాంగ్రెస్ సన్నాహం



హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ప్రజాకలం ప్రతినిధి): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ నాయకులకు సూచించారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన బుధవారం కాంగ్రెస్ పార్టీ జూమ్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, సీతక్క, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటూనే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. 55 వేల ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ మంజూరు చేసి పనులు చేపట్టామని, దాదాపు రెండు లక్షల కోట్ల పెట్టుబడులు తేవడం జరిగిందని, ఇవన్నీ యువతకు వివరించాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విజయావకాశాలు మెండుగా ఉన్నాయని అన్నారు. తెలంగాణ ఇన్చార్జ్‌గా నియామకమైన తర్వాత తొలిసారిగా మీనాక్షి నటరాజన్ జూమ్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణను దేశానికిఒక మోడల్ రాష్ట్రంగా తీర్చిదిద్దామని అన్నారు.అంతా కలిసికట్టుగా పనిచేయాలని,పట్టభద్రుల ఎన్నికలనుక్యాడర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో గెలిచి తీరాలని సూచించారు.

### బార్ కౌన్సిల్ పదవీకాలం ముగిసినా

# ఎలా కొనసాగుతారు?



హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ప్రజాకలం ప్రతినిధి): తెలంగాణ బార్ కౌన్సిల్ పదవీకాలం చాలాకాలం క్రితమే ముగిసిపోయినా బార్ కౌన్సిల్ కార్యవర్గం సభ్యులు ఎలా పదవుల్లో కొనసాగుతారని హైకోర్టు ప్రశ్నించింది. బార్ కౌన్సిల్‌కు ఎప్పుడు ఎన్నికలు నిర్వహిస్తారని తెలంగాణ బార్ కౌన్సిల్, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ)ని ప్రశ్నించింది. బార్ కౌన్సిల్ గడువు ముగిసినా ఎన్నికలు నిర్వహించడం లేదని పేర్కొంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం.. బార్ కౌన్సిల్ ఎన్నిక షెడ్యూల్ సమర్పించాలని ఆదేశాలు జారీచేసింది. ఈ ఆదేశాలు అమలు కాకపోవడంతో కోర్టు ధిక్కరణ వ్యాజ్యం దాఖలైంది. దీనిపై బుధవారం విచారణ చేపట్టిన ధర్మాసనం.. బార్ కౌన్సిల్ సభ్యులు తమ పదవీకాలం పూర్తయినప్పటికీ ఫిర్యాదులు వచ్చిన అడ్వొకేట్లపై చర్యలు తీసుకుంటున్నారని.. అలా ఎలా చేస్తారని ప్రశ్నించింది. వచ్చే వాయిదాకు ప్రస్తుత అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి సైతం హాజరై ఎన్నికల నిర్వహణపై వివరణ ఇవ్వాలని ధర్మాసనం పేర్కొంది. అలాగే ప్రస్తుత కార్యవర్గాన్ని తప్పించి ప్రత్యేక కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణకు ఆదేశిస్తామని వ్యాఖ్యానించింది. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తరఫున న్యాయవాది సమయం కోరడంతో కౌంటర్ దాఖలు చేయాలంటూ విచారణను ఈ నెల 25కు వాయిదా వేసింది.

### నెల రోజుల్లోగా 'సీతారామ'కు

# సాంకేతిక అనుమతులు

## - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ హామీ



హైదరాబాద్, ఫిబ్రవరి 19 : సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన సాంకేతిక అనుమతులు నెల రోజుల్లోగా జారీ అయ్యేలా చర్యలు తీసుకుంటామని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డికి హామీ ఇచ్చారు. అలాగే, మేడిగడ్డ కుంగుబాటుపై జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ(ఎన్‌డీఎసఏ) నివేదిక నెలాఖరులోగా రాష్ట్రానికి అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో జరుగుతున్న అఖిలభారత నీటిపారుదల శాఖ మంత్రుల సదస్సుకు విచ్చేసిన కేంద్ర మంత్రి పాటిల్‌తో ఉత్తమ్ బుధవారం ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీతారామ, కాళేశ్వరం ప్రాజెక్టులతోపాటు వివిధ అంశాలపై కేంద్ర మంత్రితో చర్చించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ డిజైన్లు/డ్రాయింగ్‌లు పరిశీలించాకే సీతారామకు సాంకేతిక అనుమతులు ఇస్తామని సాంకేతిక సలహామండలి(టీఏసీ) చెప్పిందని, అన్నిరకాల అనుమతులు వచ్చిన తర్వాత ప్రాజెక్టుకు సాంకేతిక అనుమతులు ఇవ్వడం లేదని కేంద్ర మంత్రికి తెలియజేశారు. ఇందుకు స్పందించిన కేంద్ర మంత్రి నెలరోజుల్లోగా సాంకేతిక అనుమతి వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇక, మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు జరిగి ఏడాదైందని ఎన్‌డీఎసఏ నిపుణుల కమిటీ నివేదిక అందిస్తే తమ ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటుందని ఉత్తమ్ కేంద్ర మంత్రికి తెలియజేశారు. నిపుణుల కమిటీ నివేదికను నెలాఖరులోగా అందిస్తామని కేంద్ర మంత్రి బదులిచ్చారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించాలని ఉత్తమ్ కోరారు. ఈ సందర్భంగా కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ కల్పించుకొని.. 50 ఏళ్ల కాలానికి వడ్డీ లేకుండా రుణాలు చెల్లించేలా ప్రాజెక్టుల నిర్మాణానికి రుణాలు లభించేలా చేస్తామని తెలిపారు. కాగా, మూసీ పునరుజ్జీవన పథకానికి కేంద్రం సహాయం అందించాలని ఉత్తమ్ కోరగా.. ఆ విషయాన్ని పరిశీలిస్తామని మంత్రి బదులిచ్చారు.




## అదనపు రుణం రూ.1,474 కోట్లు

### - అంచనా కంటే ఎక్కువగా అప్పు తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం
### - కాగ్ జనవరి నివేదిక

హైదరాబాద్, ఫిబ్రవరి 19: రాష్ట్ర ప్రభుత్వం అదనంగా మరో రూ.1,474 కోట్ల బహిరంగ మార్కెట్ రుణం తీసుకుంది. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వేలం పాటల ద్వారా సేకరించే రుణాల్లో భాగంగా దీనిని సేకరించింది. ఈసారి రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి(జీఎస్‌డీపీ) పెరుగుతుందంటూ కేంద్ర ప్రభుత్వానికి వివరించి, ఈ అదనపు రుణం తీసుకుని ఉంటుందని తెలుస్తోంది. ఆర్థిక శాఖ అధికారులు మాత్రం దీనిపై ఎలాంటి స్పష్టతనివ్వడం లేదు. ఈమేరకు రాష్ట్ర ఆదాయ, వ్యయాలకు సంబంధించి 'కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్)' బుధవారం జనవరి నెల నివేదికను విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో అంచనా వేసిన మార్కెట్ రుణాల కంటే అదనంగా రూ.1,474 కోట్లను అప్పుగా తీసుకున్నట్లు తేలింది. 2024-25 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం రూ.57,122 కోట్ల మార్కెట్ రుణాలు తీసుకుంటామని అంచనా వేసింది.

తరువాయి 2వ పేజీలో...

### సమష్టి నిర్ణయాలతోనే

# పథకాల అమలు

- సీఎం, మంత్రుల మధ్య భేషజాలు లేవు
- ఆరు నెలలుగా కుంభకర్ణుడిలా కేసీఆర్ నిద్ర
- అలాంటి వ్యక్తికి ప్రతిపక్ష నేత హోదా ఎందుకు?
- ఆత్మీయ సమ్మేళనంలో టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్




నిజామాబాద్/కామారెడ్డి, ఫిబ్రవరి 19 : సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రులకు ఎలాంటి భేషజాలు లేవని, సమష్టి నిర్ణయాలతోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలకులపై బీజేపీ, బీఆర్ఎస్ సోషల్ మీడియాలో విష ప్రచారం చేస్తున్నాయని, వాటిని ప్రజలు నమ్మవద్దని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డిలో బుధవారం పట్టభద్రులతో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. అనంతరం నిజామాబాద్‌లో కాంగ్రెస్ నాయకులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ ఆరు నెలల పాటు కుంభకర్ణుడిలా నిద్రపోయిన కేసీఆర్.. ఇప్పుడు బయటకు వచ్చి కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయిందని ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడని వ్యక్తికి ప్రతిపక్ష హోదా ఎందుకని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల గురించి మాట్లాడే హక్కు కేసీఆర్‌తోపాటు బీఆర్ఎస్ నేతలకు లేదన్నారు.

తరువాయి 2వ పేజీలో...

# మరింత పకడ్బందీగా..

మొదటి పేజీ తరువాయి...

రాష్ట్రంలో ఎవరి గ్రాఫ్ పడిపోయిందో ప్రజలకు తెలుసునని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టడంతో ఇన్నాళ్లూ కేసీఆర్ మొహం చాటేశారన్నారు. ఇన్ని నెలల తర్వాత తెలంగాణ ప్రజలు ఆయనకు గుర్తుకు వచ్చారన్నారు. మునిగి పోతున్న బీఆర్ఎస్ నావను కాపాడుకునేందుకు కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష ఎమ్మెల్యేలను చేర్చుకున్నప్పుడు రాని ఉప ఎన్నికలు ఇప్పుడు ఎందుకు వస్తాయని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపుల గురించి మాట్లాడే నైతికత కేసీఆర్‌కు లేదన్నారు. కేసీఆర్‌కు 15 నెలల తర్వాత ప్రజలు గుర్తుకు వచ్చారా? అని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్‌గౌడ్ ప్రశ్నించారు.

**భూ భారతి.. క్షేత్ర స్థాయి సమస్యలపై మేథోమథనం**

భూ భారతి నిబంధనల రూపకల్పనలో భాగంగా మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ కార్యాలయంలో జరిగిన వర్క్‌షాపలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు. కొత్త చట్టం విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకుని నిబంధనలు రూపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి సిబ్బందితోపాటు కలెక్టర్లు పలు సందేహాలను లేవనెత్తారు. సాదాబైనామా, భూధార్ కార్డుల జారీ, సర్వే మ్యాపింగ్, గ్రామ స్థాయి రికార్డులు, హక్కుల రికార్డులో తప్పులు, చేరికలు వంటి సవరణలకు ఎవరిని బాధ్యులను చేయాలనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

**వీలైనంత త్వరగా అమల్లోకి**

వీలైనంత త్వరగా భూభారతి చట్టాన్ని అమల్లోకి తెస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో భూమికి సంబంధించి అనేక సమస్యలు ఉన్నా గత ప్రభుత్వ నిర్వాకం వల్ల సరైన పరిష్కారం దొరకలేదన్నారు. ధరణి వల్ల రైతులు తమ భూములు కోల్పోయే పరిస్థితి తలెత్తిందన్నారు. తొందరపాటు నిర్ణయాలతో రెవెన్యూ వ్యవస్థ భ్రష్టుపట్టిపోయిందని, సామాన్యులకు రెవెన్యూ సేవలు దూరమయ్యాయని చెప్పారు. ఈ సమస్యలన్నింటికీ భూ భారతి పరిష్కారం చూపుతుందన్నారు. సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిత్తల్, భూ చట్టాల నిపుణుడు భూమి సునిల్, సీఎంఆర్‌వో మకరంద్, పలు జిల్లాల కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

# అదనపు రుణం రూ. 1,474 కోట్లు

మొదటి పేజీ తరువాయి...

ఇవి కాకుండా జీఎస్‌టీ పరిహారం కింద మరో రూ. 3,900 కోట్ల రుణాన్ని రాష్ట్రానికి ఇస్తామని కేంద్రం ప్రకటించింది. ఇతర రుణాల కింద రూ. 1000 కోట్లను తీసుకుంటామని రాష్ట్రం బడ్జెట్‌లో తెలిపింది.

ఇలా మొత్తం రూ. 62,012 కోట్ల రుణాలు వస్తాయని తెలిపింది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ. 3,900 కోట్ల రుణాలకు మార్కెట్ రుణాలతో సంబంధం లేదు. అవి ఎలాంటి వడ్డీ లేని రుణాలు. 50 ఏళ్ల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అసలు(ప్రిన్సిపల్) మొత్తాన్ని మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. మిగతా రూ. 1000 కోట్లు రిజర్వు బ్యాంకు ద్వారా కాకుండా బడ్జెట్‌కు ఆవల తెచ్చుకునే రుణాలు. ఈ దృష్ట్యా మార్కెట్ రుణాలను మాత్రమే పరిగణలోకి తీసుకుంటే రూ. 57,112 కోట్ల అంచనాలకుగాను కేంద్ర ప్రభుత్వం రూ. 49,255 కోట్లకు మాత్రమే అనుమతి ఇచ్చింది. అయినా రాష్ట్ర ప్రభుత్వం ఈ జనవరి నాటికి రూ. 58,586.64 కోట్ల మార్కెట్ రుణాలు తీసుకున్నట్లు 'కాగ్' వెల్లడించింది. ఇది 118 శాతమని తెలిపింది. బడ్జెట్‌లో అంచనా వేసిన రూ. 57,112 కోట్లను పరిగణలోకి తీసుకున్నా రాష్ట్ర ప్రభుత్వం రూ. 1,474 కోట్ల అప్పును అదనంగా తీసుకున్నట్లయింది. అయితే జీఎస్‌డీపీ పెరుగుతుందన్న ధీమాతో, కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఈ అదనపు రుణాలు తీసుకుని ఉంటుందని భావిస్తున్నారు.

**మొత్తం రాబడులు రూ. 1,83,437 కోట్లు**

జనవరి నాటికి రాష్ట్ర రాబడుల కింద మొత్తం రూ. 1,83,437 కోట్లు సమకూరాయి. అంచనా వేసిన రాబడులు రూ. 2,74,057 కోట్లలో ఇది 66.57 శాతమే. ఈసారి అంచనా వేసిన వ్యయం రూ. 2,54,431 కోట్లలో సంక్షేమ పథకాలు, జీత భత్యాలు, వడ్డీ చెల్లింపులు, సబ్సిడీల కోసం జనవరి నాటికి రూ. 1,78,947 కోట్ల(70.33%)ను వ్యయం చేసినట్లు వెల్లడించింది.

# నైపుణ్యాభివృద్ధితో ఉపాధిలో మెరుగ్గా రాణించాలి

### అద్భుతమైన రుచితో టీ బాగుంది చెల్లెమ్మ అంటూ కితాబుచ్చిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పాలేరు ఫిబ్రవరి19( ప్రజా కలం న్యూస్)

ప్రజలలో నమ్మకం కలిగిస్తూ నాణ్యతను పెంచుతూ వ్యాపారాలను విస్తరించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ లోని తరుణ్ హాట్ సమీపంలోని ఇందిరా మహిళా శక్తి స్త్రీ టీ స్టాల్ ను బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. స్త్రీ టీ స్టాల్ నిర్వహకురాలుతో కలెక్టర్ ముచ్చటించారు. మంచి సెంటర్ లో టీ స్టాల్ పెట్టారు ఏలా నడుస్తుంది, ఇంకా ఏమైనా వ్యాపారం విస్తరించాలని ఉందా.. మేము అండగా ఉంటాం.. ధైర్యంగా ముందు అడుగు వేయాలని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఇక్కడ ఎన్ని రకాల టీ లు అమ్ముతున్నారు. ప్రస్తుత ఉన్న కాలాన్ని అనుగుణంగా ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని నాణ్యతను ఉంచుతూ, నమ్మకాన్ని పెంచుకోవాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధితో స్వంత బలం మీద ఉపాధి పొందడమే కాక పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. టీ స్టాల్



నిర్వహకురాలి కోరిక మేరకు కలెక్టర్ టీ సేవించారు. టీ అద్భుతమైన రుచితో బాగుంది చెల్లెమ్మ అంటూ కలెక్టర్ కితాబు ఇవ్వారు. మహిళలు ఆర్థికంగా బలపడాలనే సంకల్పంతో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా స్త్రీ టీ స్టాల్స్, మిల్క్ పార్లర్, పాడి పశువుల యూనిట్ లు, బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ, మైక్రో ఎంటర్ ప్రైజెస్, క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నిరంతరం పర్యవేక్షణ చేస్తూ స్త్రీ టీ క్యాంటీన్ మంజూరు చేసి నిర్వాకులకు వ్యాపారంలో తోడుగా అధికారులు ఉంటున్నారని అన్నారు. యూనిట్ కేటాయించాక ఏ మేరకు లాభాలు ఉంటాయనే అంశంతో పాటు వాటి నిర్వహణ, లాభాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. మహిళలు స్వయం ఉపాధి పొందాలనే ఉద్దేశ్యంతో స్త్రీ టీ క్యాంటీన్లు ఖమ్మం బ్యాండ్ ఉండే విధంగా ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వం తరపున యూనిట్ గ్రౌండ్ చేసి, స్థల గుర్తింపు, ఏమేం అమ్మాలి, నాణ్యతపై క్షుణ్ణంగా చర్చించి , శిక్షణ ఇప్పించాకే వారికి అర్థిక సహాయం అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

## 6 నెలల్లోనే కాంగ్రెస్ సర్కార్‌పై

# ప్రజల్లో వ్యతిరేకత

మొదటి పేజీ తరువాయి...

ఇందులో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ముఖ్యనేతలు హరీశ్‌రావు, కల్వకుంట్ల కవిత, మధుసూదనాచారి, నిరంజన్ రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, పార్టీ రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, రాష్ట్ర కార్యవర్గ ప్రతినిధులు, ఇతరనేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసంగించిన కేసీఆర్.. ప్రస్తుత సీఎంపై ఇంత త్వరగా ప్రజల్లో వ్యతిరేకత వస్తుందనుకోలేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్ర ఆదాయం ఏటా పెరిగిందన్న ఆయన.. అదే అధికారులున్నా కూడా కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ఆదాయం పూర్తిగా తగ్గిపోవడం బాధాకరమన్నారు. అధికారులతో పనిచేయించుకోలేని స్థితిలో ముఖ్యమంత్రి ఉన్నారని.. రాష్ట్ర ఆదాయం పడిపోవడంలో రేవంత్ అసమర్థతను అంతా గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పాలన పూర్తిగా విఫలమైందని, ప్రజలకోసం పోరాటాలు చేయాల్సిన అవసరం ఏర్పడిందని పేర్కొన్నారు. గత గాయాల నుంచి కోలుకున్న తెలంగాణను మళ్లీ అదే స్థితికి తీసుకు వెళ్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. రాష్ట్రాన్ని మరోసారి దోపిడీ, వలసదారుల బారిన పడకుండా కాపాడుకోవాలని.. ఈ 25ఏళ్ల స్ఫూర్తితో కార్యకర్తలు మరో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. వామపక్షాల నేతలు కాంగ్రెసుకు తొత్తులుగా మారారని ఆరోపించారు. ఎన్టీఆర్ హయాంలో టీడీపీ ఓటమి.. తర్వాత ప్రజల మద్దతుతో మళ్లీ ఆ పార్టీ అధికారం చేపట్టడం వంటి అంశాలను కేసీఆర్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. టీడీపీ ప్రస్థానం, కష్టనష్టాలు, ప్రజల మద్దతు పొందేందుకు పార్టీ కార్యకర్తలను ఎన్టీఆర్ ప్రోత్సహించిన తీరును బీఆర్ఎస్ శ్రేణులకు వివరించారు.

**సొంత నేతలే..**

ఎంపీ ఎన్నికల్లో ఓటమి చెందగానే పార్టీ పనైపోయిందని బీఆర్ఎస్ నేతలే ప్రచారం చేశారని.. అందుకే 10 మంది ఎమ్మెల్యేలు నైరాశ్యంతో పార్టీ మారారని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్.. ఒక్కసారి ఓటమితో పడిపోయే పార్టీ కాదని, ప్రజల్లోకి వెళ్లి తిరిగి నిలబడగలుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికీ మించి పోయిందేమీలేదని.. స్థానిక ఎన్నికల్లో పార్టీ కోసం అంతా కష్టపడాలని సూచించారు. పార్టీ ఫిరాయించిన 10మంది ఎమ్మెల్యేలపై వేటు పడటం ఖాయమని.. ఈ అంశంపై తానే న్యాయవాదులతో మాట్లాడానని.. త్వరలోనే ఉప ఎన్నికలు వస్తాయని అన్నారు. బీఆర్ఎస్ సిల్వర్‌జూబ్లీ వేడుకలను ఏడాది పొడవునా ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ ఆదేశించారు. ఏప్రిల్ 10న పార్టీ ప్రతినిధుల సభ ఉంటుందని తెలిపిన ఆయన.. అదే నెల 27న భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 10 నుంచి 27 వరకూ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని, ప్రతి జిల్లా కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. బహిరంగ సభ తర్వాత పార్టీ సంస్థాగత కమిటీలను వేయాలని నిర్ణయించిన కేసీఆర్.. ఆ కమిటీల ఎంపికకు ఇన్‌చార్జిగా హరీశ్‌రావుకు బాధ్యతలు అప్పగించారు. అలాగే బీఆర్ఎస్ అనుబంధ సంఘాల పటిష్ఠతకు సీనియర్ నేతలతో కమిటీలు వేయనున్నట్లు ప్రకటించారు. అక్టోబర్‌లో పార్టీ అధ్యక్ష పదవికి ఎన్నికలు ఉంటాయని కేసీఆర్ ప్రకటించారు. బీఆర్ఎస్ సంస్థాగత నిర్మాణంలో భాగంగా అన్ని రకాల కమిటీలతోపాటు మహిళా కమిటీలను కూడా ఏర్పాటు చేస్తామని కేసీఆర్ తెలిపారు. డీలిమిటేషన్‌తో అసెంబ్లీ స్థానాలు 160వరకు పెరిగే అవకాశం ఉందని.. అలా పెరిగితే మహిళలకు 53 సీట్లు కేటాయిస్తామని వెల్లడించారు.

**ఒర్లకండిరా బాబూ.. దండం పెడుతా!**

దాదాపు ఏడునెలల తర్వాత కేసీఆర్ తెలంగాణభవన్‌కు రావడంతో అక్కడంతా కోలాహల వాతావరణం నెలకొంది. కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆయన్ను చుట్టుముట్టి సీఎం.. సీఎం అంటూ నినాదాలు చేశారు. దీంతో ఆయన ఒకింత అసహనానికి లోనయ్యారు. "ఒర్లకండిరా బాబూ.. మీకు దండం పెడతా" అని వ్యాఖ్యానించారు.

**పాస్‌పోర్టు ఆఫీసుకు కేసీఆర్**

రెజిమెంటల్‌బజార్: మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, భార్య శోభతో కలిసి పాస్‌పోర్టు రెన్యూవల్ కోసం బుధవారం సికింద్రాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయానికి వచ్చారు. కేసీఆర్ దంపతులను ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి స్నేహజ వారి వాహనం వద్దకు వెళ్లి ఆహ్వానించారు. అరగంటపాటు పాస్‌పోర్టు రెన్యూవల్ ప్రక్రియ పూర్తి చేసుకుని కేసీఆర్ తిరిగి వెళ్లిపోయారు.

**ఎవర్నీ వదిలిపెట్టం**

సిరిసిల్లలో టీ స్టాల్ వ్యాపారి పట్ల కలెక్టర్ అనుచిత వైఖరి ప్రదర్శించారని కేటీఆర్ ఎక్స్‌లో మండిపడ్డారు. టీ స్టాల్ వ్యాపారి వద్ద ట్రేడ్ లైసెన్స్ లేదనే కారణంతో అనుచితంగా వ్యవహరించిన కలెక్టర్‌కు వార్నింగ్ ఇస్తూ.. ప్రతిదీ గుర్తు పెట్టుకుంటామని స్పష్టం చేశారు. ఇక మరో ట్వీట్‌లో.. సింగపూర్ పార్లమెంట్‌లో రెండు అబద్ధాలు చెప్పిన ఎంపీకి 14 వేల డాలర్ల జరిమానా వేశారని, మరి కాళేశ్వరం ప్రాజెక్టు, రాష్ట్ర అప్పుల గురించి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి, రైతురుణమాఫీ, రైతుబంధు, రూ. 4000ల పింఛన్, మహిళలకు రూ. 2500ల పింఛన్ అని ఇట్లా 420 అబద్ధాలు చెప్పిన ముసలి నక్క కాంగ్రెస్ పార్టీకి, రేవంత్‌రెడ్డికి రూ. 4.20 లక్షల కోట్ల జరిమానా వేసినా తప్పులేదని వ్యంగంగా వ్యాఖ్యానించారు.

**ఏడాదంతా బీఆర్ఎస్ రజతోత్సవాలు నిర్వహణ కోసం ప్రత్యేక కమిటీలు: కేటీఆర్**

హైదరాబాద్, ఫిబ్రవరి 19 : బీఆర్ఎస్ ఏర్పడి 25 ఏళ్లు పూర్తిచేసుకోవడం తెలంగాణ సామాజిక చరిత్రలోనే ఒక ఉజ్వల ఘట్టమని, ఈ నేపథ్యంలో ఏడాదంతా పార్టీ రజతోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. విస్తృతస్థాయి సమావేశం తరువాత కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఏడాదంతా పార్టీ రజతోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తూనే ప్రజా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్నారు. కృష్ణా జలాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలతో చెలగాటం ఆడుతోందన్నారు. కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో పోరాడకుంటే బీఆర్ఎస్ తరఫున తమ కార్యాచరణ ప్రకటించాలని నిర్ణయించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ ఎంత అవసరమో.. ఆయన తిరిగి ముఖ్యమంత్రి కావడం ఎంత ఆవశ్యకతనో.. పార్టీ అధినేత పుట్టినరోజు వేడుకలకు వెల్లువలా తరలివచ్చిన ప్రజలే సాక్ష్యమన్నారు. పార్టీ రజతోత్సవాల కోసం ఉద్యమకారులు, పార్టీ ముఖ్యులతో వారం రోజుల్లో కమిటీలను ప్రకటిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో సంక్షోభం తలెత్తిందని, తెలంగాణ కోసం జరిగిన త్యాగాలు వృథా కావద్దంటే ఈ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం అవసరమన్నారు. ఎనిమిది మంది చొప్పున బీజేపీ ఎంపీలు, కాంగ్రెస్ ఎంపీలున్నా.. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు నయాపైసా రాలేదని, బీఆర్ఎస్ ప్రాతినిధ్యం ఢిల్లీలో ఉంటే గతంలోలాగా కేంద్రం మెడలు వంచేందుకు పోరాడేదన్నారు.

# చిట్ట చివరి ఆయకట్టుకు సాగునీరు అందించాలి

### సాగునీటి పై నీటిపారుదల, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ఫిబ్రవరి 19( ప్రజా కలం న్యూస్ )

చిట్ట చివరి ఆయకట్టుకు సాగునీరందలా పకడ్బందీ ప్రణాళిక చేపట్టి, కార్యాచరణ చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో సాగునీటి సరఫరా పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సాగునీటి సరఫరాకి ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ చేయాలన్నారు. హెడ్ ఎండ్ లో ఉన్న రైతులు, చివరి ఆయకట్టు రైతుకు నీరు చేరేలా సహకారం అందించాలన్నారు. నీటిపారుదల అధికారులకు ఈ విషయమై సహకరించాలని, ఈ దిశగా రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని కోరారు. నీటిపారుదల, వ్యవసాయ, విద్యుత్ శాఖల మధ్య సమన్వయం ఉండాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ వారి పరిధిలో క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ చురుకుగా ఉండాలని, ఏ సమస్య ఎదురైనా పరిష్కరించే విధంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. రైతులు ఎంతో వ్యయ ప్రయాసాలకోర్చి సాగు చేస్తారని, పంటకు నీరు రాకపోతే నష్టపోతారని, సైంటిఫిక్ గా నీటిని కేటాయించాలన్నారు. సమస్యలు ఎక్కడెక్కడ తలెత్తుతాయో ముందుగా అనలైజ్ చేసి, అందుకనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. సంబంధిత శాఖలు జాయింట్ టీమ్ లు గా ఏర్పడి, సమన్వయంతో వ్యవహరించాలన్నారు. గ్రామాల వారిగా టీముల



ఏర్పాటు చేయాలన్నారు.

నీటి విడుదల షెడ్యూల్ రూపొందించాలని, ఏ గ్రామం, ఏ ప్రాంతానికి ఎప్పుడు నీటి విడుదల చేసేది ముందస్తుగా తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ అధికారులు, నీటిపారుదల ఇంజనీర్లతో టచ్ లో ఉండాలన్నారు. ఏ ఒక్కరైతు సాగునీటి విషయమై ఇబ్బందులు పడకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# సమష్టి నిర్ణయాలతోనే పథకాల అమలు

మొదటి పేజీ తరువాయి...

రాష్ట్రంలో కులగణన చేపట్టడం ద్వారా చరిత్ర సృష్టించామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించేందుకు త్వరలోనే చట్టం తెస్తామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 56 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న మరో లక్ష ఉద్యోగాలను భర్తీ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గత పదేళ్లలో 50 వేల ఉద్యోగాలను కూడా బీఆర్ఎస్ భర్తీ చేయలేకపోయిందని గుర్తు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సైతం 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మాట ఇచ్చి, తప్పిందన్నారు. ఆ రెండు పార్టీలను నమ్మవద్దని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బలపరిచిన నరేందర్‌రెడ్డిని గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బీజేపీతో లోపాయికారీ ఒప్పందం కారణంగానే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను బరిలో దింపలేదన్నారు. కేవలం కాంగ్రెసను ఓడించాలన్నదే ఆ రెండు పార్టీల లక్ష్యమని విమర్శించారు. ఆర్థిక ఇబ్బందులున్నా.. ఎన్నికల వేళ ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారెంటీలను అమలులోకి తెచ్చామన్నారు. రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు ఉన్నా కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ఇచ్చింది గుండుసున్నా అని విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వచ్చే కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలను పట్టభద్రులు నిలదీయాలని పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని, విజయం సాధించేందుకు కృషి చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయదుందుబి మోగించేందుకు దోహదపడుతుందన్నారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పథకాలను ఓటర్లకు వివరించి, నరేందర్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే ప్రధాన పోటీ ఉందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. మత, కుల రాజకీయాలు చేసే బీజేపీని నమ్మవద్దని పట్టభ?ద్రులను కోరారు. మే?ధావులైన పట్టభద్రులు ఆలోచించి కాంగ్రెస్ అభ్యర్థికే ఓటు వేయాలని కోరారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు ఓటువేసి గెలిపిస్తే సొంత నిధులతో పట్టభద్రులందరికీ రూ. 3లక్షల మేర బీమా కార్డులు ఇస్తానని నరేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు. పట్టభద్రుల, ఉపాధ్యాయుల సమస్యలు తనకు తెలుసని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.


ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
ప్రకటనలకు ఆహ్వానం
క్లాసిఫైడ్స్
లీగల్ నోటీసులు
ప్రారంభోత్సవం
స్వదేశాగమనం
షష్టిపూర్తి మహోత్సవం
జన్మదిన శుభాకాంక్షలు
షష్టిపూర్తి మహోత్సవం
వివాహ మహోత్సవం
శ్రద్ధాంజలి
పదవీ విరమణ
ప్రజా కలం TV
అన్ని రకముల ప్రకటనలకు సంప్రదించండి
94403 52123, 9010972526
79939 41570, 80083 72900
95535 39999, 98490 07793



## గళం మీది కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, ఫోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల◆ పెద్దపల్లి ◆




# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

గురువారం, ఫిబ్రవరి 20, 2025




## తవ్వారు... నిర్లక్ష్యంగా వదిలేశారు..



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 19 (ప్రజా కలం)మిషన్ భగీరథ పైపులైను వాలు వద్ద సమస్య తలెత్తగా మరమ్మత్తుల కోసం వాలు వద్ద రోడ్డును తవ్వి మరమ్మతులు చేశారు. అయితే మరమ్మతులు చేసిన సిబ్బంది గుంతను, మట్టిని నిర్లక్ష్యంగా వదిలిపెట్టడంతో రాకపోకలు సాగించే వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరూ బాధ్యులని వాహన చోదకులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## మెట్ పల్లి గీత కార్మిక కార్యవర్గానికి ఘన సన్మానం



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 19 (ప్రజా కలం) పట్టణంలోని గీతా కార్మిక సహకార సంఘ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కార్యవర్గానికి బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు.అధ్యక్షులుగా వరుసగా రెండోసారి ఎన్నికైన పూదరి సుధాకర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన చర్లపల్లి రాజేశ్వర్గౌడ్ లతో పాటు డైరెక్టర్లు ఏనుగందుల శ్రీనివాస్ గౌడ్, పొన్నం శ్రీనివాస్ గౌడ్, గుండవేని ప్రణయ్ గౌడ్ ,గొట్టిపర్తి రాజేందర్ గౌడ్, బక్కూరి రమేష్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం వారికి మిఠాయిలు తినిపించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్లపల్లి రామా గౌడ్, జిల్లా అధ్యక్షులు చెట్ల చంద్రశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ గౌడ్, కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు ఏపూరి శ్రీనివాస్ గౌడ్ నాయకులు చర్లపల్లి చిన్న అంజగౌడ్ ముంజ సత్యనారాయణ గౌడ్ జోగున్పల్లి రాజేశ్వర్గౌడ్ చెట్లపల్లి అశ్విన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజాకలం ఎఫెక్ట్

## సిసి రోడ్డు మీద ఉన్న మట్టి తొలగింపు




రుద్రంగి, పిబ్రవరి 19, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ కృషితో పలు వీధులకు సిసి రోడ్లు మంజూరు కాగా వాటిని నెల క్రితం నిర్మాణం పూర్తి చేసారు. అయితే నేవూరి పల్లెకు వెళ్ళే దారిలో వేసిన సిసి రోడ్డు పై క్యూరింగ్ చేయడం కోసం వేసిన మట్టి కట్టలు నెల రోజుల దాటిన మట్టిని తొలగించకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనిపై ' సిసి రోడ్డు వేసారు.. మట్టి కట్టలు తొలగించడం మరిచారు ' అనే కథనం మంగళవారం ప్రజాకలం దినపత్రికలో ప్రచురించగా స్పందించిన కాంట్రాక్టర్ సిసి పై ఉన్న మట్టి కట్టలను తొలగించి శుభ్రం చేసారు. దీంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు షాకీర్ సిద్ధికి కి సన్మానం..



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 19 (ప్రజా కలం)కాంగ్రెస్ సీనియర్ నాయకుడు షాకీర్ సిద్ధికినీ 12వ వార్డు రబ్బానీ పుర కాలని వాసులు ఘనంగా సన్మానించారు. కెనాల్ కట్టపై సీసీ రోడ్డు లేకపోవడంతో కాలని వాసులకు, వ్యవసాయ పనులకు వెళ్లే వ్యవసాయదారులకు వర్షాకాలంలో నీరు నిలిచి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎస్సారెస్పీ కెనాల్ కట్టపై అయ్యప్ప దేవాలయం నుండి రబ్బానీ పుర వరకు ఒక కోటి పదకొండు లక్షల రూపాయల తో సీసీ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించి రోడ్డు వేయించిన సందర్భంగా షాకీర్ సిద్ధికిని సన్మానించినట్లు కాలని వాసుల తెలిపారు. కాలనీలో సీసీ రోడ్డు, డ్రైనేజ్ లు లేకపోవడంతో వర్షాలు కురిసి నీళ్లు ఇండ్లలోకి వచ్చేవని వాటితో పాటు పాములు, కప్పాల బెడద ఉండేదని,రైతులు వ్యవసాయ పనులకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని సీసీ రోడ్డు, మురుగు కాలువ, కల్వర్టు నిర్మాణం ద్వారా సమస్యలు తొలగిపోతాయని తమ కాలనీ సిసి రోడ్డు కోసం నిధులు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, సంబధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి కుమార్,చందు, హన్మంతు, అనిత, అప్సరి, బేగం, హసీనా, సురేష్, సంగీత, శాంత, రాము, లక్ష్మి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా ఘరానా దొంగ అరెస్ట్

## - మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి వెల్లడి

మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 19 (ప్రజా కలం)గత కొంతకాలంగా మెట్ పల్లి సబ్ డివిజన్ పరిధిలో తాళం వేసి ఉన్న ఇళ్లు, మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ఘరానా దొంగను చాకచక్యంగా పట్టుకున్నట్లు మెట్ పల్లి సిఐ ఏ నిరంజన్ రెడ్డి వెల్లడించారు. బుధవారం మెట్ పల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుని వివరాలు తెలిపారు. నిందితుని వద్ద మల్లాపూర్ ఎస్సై కే రాజు 103 గ్రాముల బంగారు ఆభరణాలు, 125.3 గ్రాముల వెండి ఆభరణాలు, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్, మెట్పల్లి డిఎస్పి ఏ రాములు పర్యవేక్షణలో, మెట్ పల్లి సీఐ ఏ నిరంజన్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ బృందం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితుడిని గుర్తించిందన్నారు.18 న మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో మల్లాపూర్ ఎస్సై కే రాజు తన సిబ్బందితో కలిసి ముత్యంపేట గ్రామ శివారులోని షుగర్ ఫ్యాక్టరీ సమీపంలో వాహనాల తనిఖీ చేస్తుండగా, మోటార్ సైకిల్ పై వస్తున్న నిందితుడిని అనుమానాస్పద స్థితిలో అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. విచారణలో నిందితుడు దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నాడన్నారు.నిర్మల్ జిల్లా. స్వస్థలం: బైంసా కు చెందిన లక్ష్మణ్ ఏ పుండలిక్ విజయ్ చిన్నతనంలో తల్లిదండ్రులతో కలిసి రాజీవ్ నగర్, బైంసాలో ఉండేవాడన్నారు. అతనికి నలుగురు అన్నదమ్ములు, ఇద్దరు అక్కలు ఉన్నారన్నారు. నలుగురు అన్నదమ్ములలో లక్ష్మణ్ మూడవ వాడని, 6వ తరగతి వరకు బైంసాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాడన్నారు. పాఠశాలకు సరిగా వెళ్లకపోవడంతో తండ్రి కొట్టడంతో ఇంటి నుండి పారిపోయి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు చేరుకున్నాడన్నారు.. అక్కడ దాతలు పెట్టిన భోజనం తింటూ రైల్వే స్టేషన్ లోనే పడుకునేవాడు. కొన్ని రోజుల తర్వాత నాంపల్లిలోని భావర్చి హొటల్ లో 3 సంవత్సరాలు టేబుల్ క్లీనర్ గా పనిచేశాడన్నారు. హొటల్ యజమాని జీతం సరిగా ఇవ్వకపోవడంతో గొడవపడి బయటకు వచ్చాడు. నాంపల్లి కూలీ అడ్డాలో కూలీగా పని చేస్తుండగా, ఒక వ్యక్తి పరిచయం అయ్యాడన్నారు. అతను పని ఇప్పిస్తానని గుల్బర్గా, కర్ణాటకకు తీసుకువెళ్లి దొంగతనాలు ఎలా చేయాలో నేర్పించాడన్నారు.ఒకరోజు



ఆ వ్యక్తి లక్ష్మణ్ ను గుల్బర్గా రైల్వే స్టేషన్ లో వదిలి పారిపోయాడన్నారు. లక్ష్మణ్ తిరిగి హైదరాబాద్ వచ్చి అక్కడక్కడ పనులు చేస్తూ మద్యం, పేకాటకు బానిసయ్యాడన్నారు. కూలీ పనితో వచ్చిన డబ్బులు సరిపోకపోవడంతో దొంగతనాలు చేయడం ప్రారంభించాడన్నారు.

లక్ష్మణ్ ఒంటరిగా బస్సుల్లో వివిధ గ్రామాలకు వెళ్లి, తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించి, తాళాలు పగలగొట్టి, బీరువాలు తెరిచి బంగారు, వెండి ఆభరణాలు, డబ్బులు దొంగిలించేవాడన్నారు. రోడ్లపై నిలిపి ఉంచిన తాళం లేని మోటార్ సైకిళ్లను కూడా దొంగిలించి, వాటిని ఉపయోగించి మరికొన్ని దొంగతనాలు చేసి, వదిలివేసేవాడన్నారు. దొంగిలించిన సొమ్ముతో లాడ్జిల్లో ఉంటూ జల్సాలు చేసేవాడన్నారు.లక్ష్మణ్ ఇప్పటి వరకు 40 దొంగతనాలు చేయగా, 28 కేసులు కోర్టులో పెండింగ్ లో ఉన్నాయన్నారు. 12 కేసుల్లో కోర్టు జైలు శిక్ష విధించిందని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. అతను గతంలో మూడుసార్లు (మహబూబ్ నగర్, జగిత్యాల, కరీంనగర్) పోలీసుల నుండి తప్పించుకుని పారిపోయాడన్నారు. చివరగా, ఆగస్టు 2024లో నిజామాబాద్ జిల్లాలోని ముప్కాల్ మండలంలో ఒక దొంగతనం, అక్టోబర్ 2024లో కమ్మర్పల్లి మండలంలో ఒక దొంగతనం చేసి, పోలీసులకు పట్టుబడి జైలుకు వెళ్ళాడని సిఐ వివరించారు. డిసెంబర్ 2024లో బెయిల్ పై బయటకు వచ్చి మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామంలో ఒక దొంగతనం, ముత్యంపేట గ్రామంలో మరొక దొంగతనం, మెట్ పల్లి పట్టణంలో ఒక మోటార్ సైకిల్ దొంగతనం, మేడిపల్లి మండలం దమ్మన్నపేటలో మరొక దొంగతనం చేశాడని నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈ అంతర్ జిల్లా గజదొంగను చాకచక్యంగా పట్టుకున్న మెట్ పల్లి సిఐ ఏ నిరంజన్ రెడ్డి, మల్లాపూర్ ఎస్సై కే రాజు, వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మరియు మెట్ పల్లి డిఎస్పి ఏ రాములు ను ప్రత్యేకంగా అభినందించారు.

# అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలి

### జిల్లా మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం లో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

జగిత్యాల ఫిబ్రవరి 19(ప్రజాకలం జిల్లా ప్రతినిధి):

బుధవారం రోజున జిల్లా సమావేశ మందిరంలో జిల్లాలోని అక్రమ ఇసుక రవాణా జరగకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకే జిల్లాలో అక్రమ ఇసుక రవాణా జరగకుండా శాఖల సమ్వయంతో ప్రత్యేక టీం లో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ టీం లో బృందాలుగా ఏర్పడి చెక్ పోస్టులు వద్ద పటిష్ట భద్రత చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ట్రాక్టర్, లారి అయినా చెక్ చేయాలని అనుమతి లేని వాహనాలను ఎమ్మార్వో పర్మిషన్ ఉందా లేదా అని తనిఖీ చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన ఇసుక వాగుల ద్వారా మాత్రమే ఇసుక రవాణా జరగాలని ఇల్లీగల్ ఇసుకను జరగకుండా ఏర్పాటుచేసిన టీం బృందాల ద్వారా ఎప్పటికప్పుడు నిఘ ఉంచాలని తెలిపారు. జిల్లాలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఇసుక రవాణా జరగాలని అన్నారు. ఎక్కువగా అర్ధ రాత్రి వేళల్లో అక్రమ ఇసుక రవాణా జరిగే మండలాల్లో కథలాపూర్




నాగులపేట్ మల్లాపూర్ వంటి ఏరియాలో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి అన్ని శాఖల సమ్వయంతో అక్రమ ఇసుక రవాణా జరిగే వాహనాలను పట్టుకుని కేసులు నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. గోదావరి నది తీరాన ఉన్న ఇబ్రహీంపట్నం, ధర్మపురి వంటి ఏరియాలో గోదావరి నుండి ఇసుక తీసుకువడానికి అనుమతి లేదని.ఏర్పాటు చేసిన ఇసుక రిచ్ ల ద్వారా మాత్రమే ఇసుక రవాణా జరగాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, ఎస్పీ అశోక్ కుమార్,కోరుట్ల మెట్ పెల్లి ఆర్డీవోలు, జివకార్ రెడ్డి, శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ,కరాటే పోటీలలో

# జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, - 10 బంగారు పతకాలు,3 వెండి పతకాలు సాధన

### - రాష్ట్ర స్థాయి కరాటే, కుంగ్ ఫూ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి,ఫిబ్రవరి19:(ప్రజాకలం ప్రతినిధి)రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ,కరాటే పోటీలలో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన కనబరిచారని వీరిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో రాష్ట్ర స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచిన పెద్దపల్లి జిల్లా విద్యార్థినులను జిల్లా కలెక్టర్ అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఫిబ్రవరి 16న రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ %డ% కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీలలో పెద్దపల్లి విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని అన్నారు.రాష్ట్ర స్థాయి ఛాంపియన్షిప్ 2025 పోటీలకు 12 జిల్లాల నుంచి 1000 మందికిపైగా విద్యార్థిని విద్యార్థులు వచ్చి పోటీలలో పాల్గొన్నారని,మన గోదావరిఖని కు చెందిన 20 మంది విద్యార్థిని విద్యార్థులు మాస్టర్



ఎం.రాజేశం ఆధ్వర్యంలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని అన్నారు.వివిధ కేటగిరీలలో 10 బంగారు పతకాలు,3 వెండి పతకాలు సాధించారని అన్నారు.రాష్ట్ర స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని పతకాలు సాధించిన విద్యార్థినులను కలెక్టర్ అభినందించారు.విద్యార్థినులకు కరాటే,కుంగ్ ఫూ,పై శిక్షణ అందించిన మాస్టర్లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కరాటే కుంగ్ ఫు మాస్టర్ ఎం.రాజేశం,విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సరపరా చేస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు

### - దర్యాప్తు చేస్తున్న ధర్మపురి ఎస్ఐ పులిచెర్ల ఉదయ్ కుమార్

ఎండపల్లి, ధర్మపురి ఫిబ్రవరి 19 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం లో గంజాయి సరఫరా చేస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు ధర్మపురి మండలం లోని మగ్గిడి కి చెందిన ముగ్గురు వ్యక్తులు గంజాయి సరపరా చేస్తున్నారనే సమాచారం తో దొంతాపూర్ గ్రామానికి చెందిన దుర్గం నిశాంత్, కాలువ గంగాధర్, ఎస్.కె ఆసిఫ్ అనే ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని తనికీ చేయగా వారివద్ద నుండి 829 గ్రాముల గంజాయి కలదు. ఎస్సై పంచనామ నిర్వహించి వారి వద్ద నుంచి గంజాయిని, ఒక్క బైక్ ను స్వాధీన పర్చుకొని పోలీసులు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు ఎస్సై పి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఎవరైనా వ్యక్తులు గంజాయి సరఫరా చేసిన, వ్యక్తుల వద్ద గంజాయి కలిగి ఉన్న అట్టి వ్యక్తుల పై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ని గెలిపించండి

### - రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్




మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 19 (ప్రజా కలం)కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి పట్టభద్రులు గెలిపించాలని రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్ కోరారు.మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పుట్కూరి నరేంద్ర రెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని తెలిపారు. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ అని పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి ఈయన పట్టుదలతో కృషి చేస్తారని పేర్కొన్నారు. వారికి పట్టభద్రుల సమస్యలు అవగాహన ఉన్నదని,మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పట్టభద్రుల తరపున గెలిపించాలని కోరారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా రాష్ట్రం అత్యధిక అభివృద్ధి చెందుతుందని పేదలకు ఫలాలు అద్దుతున్నాయని, కేసీఆర్ ఆరిపోయే దీపమని పార్టీ మనుగడ లేకుండా పోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని, ఏ సహాయం కావాలన్నా అండగా ఉంటామని అన్నారు. అన్ని విధాల ఈ సమస్యలకు ముందుండి పరిష్కరిస్తామని, కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్సీగా గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, రాష్ట్ర నాయకులు ఆఏజ్, పట్టణ యూత్ అధ్యక్షులు లక్ష్మణ్, నాగభూషణం, కొంతం రాజు, వెంకటి, నాయిని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ 395 వ జయంతి వేడుకల సందర్భంగా ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన పొన్నం తిరుపతి, సాన రామకృష్ణారెడ్డి



ఎండపల్లి, ఫిబ్రవరి 19 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో బుధవారం రోజున ఛత్రపతి శివాజీ 395 వ జయంతి వేడుకల సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ దాత పొన్నం తిరుపతి అన్నదాన దాత సాన రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ చేయడం జరిగింది విగ్రహవిష్కరణ తర్వాత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది చత్రపతి శివాజీ మహారాజ్ కమిటీ అధ్యక్షులు మడ్డి మహేష్ ఉపాధ్యక్షులు స్వామి భీమరాజ్ రాజేశం శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి గొల్ల రాజు కోశాధికారి మహేష్ ప్రశాంత్ ప్రచార కార్యదర్శులు సాయి కిరణ్ రామ్ చరణ్ సలహాదారులు అమరగొండ నాగేష్ గౌరవ అధ్యక్షులు సత్యం నరేష్ తిరుపతి కిరణ్ సాయికుమార్ ఆర్వీఎస్ బ్రదర్స్ ఓరగంటి నాగేష్ ఈ కార్యక్రమంలో ద్యావ మహిపాల్ రెడ్డి సింహాచలం జగన్ సాన మారుతి ప్రభాకర్ గొల్లపెల్లి మల్లేశం మూదిగంటి వెంకట రమణారెడ్డి అమరగొండ సత్యనారాయణ భూసారపు రమేష్ తదితరులు పాల్గొన్నట్లు చత్రపతి శివాజీ మహారాజ్ కమిటీ అధ్యక్షులు మడ్డి మహేష్ తెలిపారు.

## విఎస్ఆర్ గార్డెన్ లో పట్టభద్రులు పార్టీ నాయకులు కార్యకర్తల సమావేశం

### - ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ఎండపల్లి, ఫిబ్రవరి 19 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండల కేంద్రం లో వి ఎస్ ఆర్ గార్డెన్ లో పట్టభద్రుల పార్టీ నాయకుల కార్యకర్తల సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత



డాక్టర్ వి. నరేందర్ రెడ్డి కి పట్టభద్రులు ఓట్లు వేసి భారీ మెజార్టీ అచ్చే విధంగా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి భారీ మెజార్టీతో గెలిపించే విధంగా మండల స్థాయిలో ఉన్న టువంటి ప్రతి గ్రామ గ్రామాని కి వెళ్లి ప్రచారం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్సీ అభ్యర్థి నరేంద్ర రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించుకుందాం ఈ కార్యక్రమంలో పట్టభద్రులు ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు యూత్ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాకలం

గురువారం, ఫిబ్రవరి 20, 2025


## ఆర్టిఫిషియల్ సన్ సాధ్యమేనా?

టెక్నాలజీ పరంగా భారత్ అగ్రదేశాలకు పోటీగా నిలబడింది. అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ ఇప్పుడు ప్రపంచదేశాల దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ క్రమంలోనే, అంతర్జాతీయ సహకార కార్యక్రమాల్లో భారత్ భాగస్వామ్యం కోసం అగ్రదేశాలన్నీ ఎదురుచూస్తున్నాయి. అందుకే, అమెరికాలో కొత్త ప్రెసిడెంట్ వచ్చీ రాగానే భారత్ ప్రధాని నరేంద్ర మోడీకి ఆహ్వానం పలికారు. అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇన్విటేషన్‌తో.. అమెరికా వయా ఫ్రాన్స్ ప్రయాణాన్ని షెడ్యూల్ చేసుకున్న భారత్ ప్రధాని? ఫ్రాన్స్‌లో ఒక చారిత్రక కార్యక్రమాన్ని కూడా సందర్శించారు. అదే ఇప్పుడు దేశవ్యాప్తంగా కీలకమైన అంశాన్ని చర్చకు పెట్టింది. ఈ జర్నీలో మోడీ ఫ్రాన్స్‌లో ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో కలిసి.. దక్షిణ ఫ్రాన్స్‌లోని అంతర్జాతీయ థర్మో న్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్-ఐటీఈఆర్ ప్రాజెక్టును సందర్శించారు. "ది వే" అని పిలుస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా.. భూమిపైన 'మినీ సూర్యుణ్ని' సృష్టిస్తున్నారు. అవును, నిజం. అంతరిక్షంలో భగ భగ మండే సూర్యుడి శక్తి లాంటి అత్యున్నత శక్తిని ఇక్కడ సృష్టిస్తున్నారు. న్యూక్లియర్ ఫ్యూజన్ ప్రక్రియ ద్వారా పారిశ్రామిక స్థాయిలో న్యూక్లియర్ ఎనర్జీని ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుంది. అందుకే, ఈ ప్రాజెక్ట్‌తో.. భూమిపై మొట్టమొదటి "మినీ సన్" అభివృద్ధి జరుగుతోందనేది ఆసక్తిని రేపుతోంది. ఈ ప్రదేశాన్ని ప్రధాని మోడీ సందర్శించిన తర్వాత ఈ 'కృత్రిమ మినీ సూర్యుడి'పై మరింత చర్చ జరుగుతోంది. నిజానికి, సూర్యుడు, నక్షత్రాలకు శక్తినిచ్చే న్యూక్లియర్ ఫ్యూజన్ ఎనర్జీని ఉపయోగించడమే ఐటీఈఆర్ ప్రాజెక్ట్ లక్ష్యం. ఈ ప్రక్రియ ద్వారా స్థిరమైన, కార్బన్-ఉద్గారరహిత క్లీన్ ఎనర్జీని సృష్టించాలని ఎంతో కాలంగా ప్రపంచ దేశాలు ఆలోచిస్తున్నాయి. కాగా, ఫ్రాన్స్ నేలపై తలపెట్టిన ఈ ప్రపంచ ప్రాజెక్ట్‌లో భారత్ కీలక భాగస్వామిగా ఉంది. ఈ భారీ ప్రాజెక్ట్ మొత్తం ఖర్చులో 10% వాటా.. అంటే, రూ.17 వేల 500 కోట్లు భారతదేశం ఖర్చు చేస్తోంది. ఇది మాత్రమే కాదు.. ఈ ప్రత్యేకమైన రియాక్టర్‌లోని అతిపెద్ద భాగమైన రిఫ్రిజిరేటర్‌ను కూడా భారతదేశమే అందిస్తోంది. అంటే, ఈ ప్రాజెక్ట్‌లోని కీలక, ప్రధాన మిషిన్‌పై 'మేడ్ ఇన్ ఇండియా' స్టాంప్ కనిపిస్తుంది. ఈ ఐటీఈఆర్ ప్రస్తుతం ఫ్రాన్స్‌లోని కాడరాచే ప్రాంతంలో నిర్మాణ స్థాయిలో ఉంది. రాబోయే కొన్ని సంవత్సరాల్లో ఈ ప్రాజెక్ట్ ద్వారా మొదటి ప్లాస్మాను సృష్టించాలని భావిస్తున్నారు. ఇక, ఈ ప్రాజెక్ట్ పూర్తయ్యి, పనిచేయడం ప్రారంభించగానే..ఐటీఈఆర్ దాని ఫ్యూజన్ ప్రతిచర్యను మొదలుపెట్టడానికి, ఎక్కువ ఎనర్జీని ఉత్పత్తి చేసే మొదటి భారీ-స్థాయి ఫ్యూజన్ రియాక్టర్ కావాల్సి ఉంది. ఇక, ప్రపంచంలోనే అతిపెద్ద టోకామాక్ అనే అయస్కాంత ఫ్యూజన్ పరికరాన్ని అసెంబుల్ చేయడంతో సహా, మండుతున్న ప్లాస్మాను సృష్టించి, దాన్ని నియంత్రించి, చివరికి 500 మెగా వాట్ల న్యూక్లియర్ ఫ్యూజన్ శక్తిని ఉత్పత్తి చేసే అయస్కాంత ఫ్యూజన్ పరికరం పని ఇప్పటికే పూర్తయ్యింది. దాదాపు 200 మంది భారతీయ శాస్త్రవేత్తలు, సహచరులు ప్రముఖ పరిశ్రమలఐటీఈఆర్ ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్నాయి. 1985లోనే ఈ అంతర్జాతీయ ఉమ్మడి ప్రయోగం అనే ఆలోచన మొదలయ్యిందిప్రపంచవ్యాప్తంగా అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ఐటీఈఆర్ ప్రాజెక్ట్ 2034లో శాస్త్రీయ కార్యకలాపాలను ప్రారంభించే అవకాశం కనిపిస్తుంది. అలాగే, 2036లో డ్యూటెరియం ప్లాస్మాలపై, పూర్తి అయస్కాంత శక్తితో పని మొదలౌతుందని అనుకుంటున్నారు. నిజానికి, ఈ ప్రాజెక్ట్ అసలు ప్లాన్‌తో పోలిస్తే ఇది మూడు సంవత్సరాల ఆలస్యం అయ్యింది. అయినప్పటికీ, దీని సంబంధిత ఫ్యూజన్ ఇంధనం డ్యూటెరియం-ట్రిటియంతో ఆపరేషన్ 2039లో ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే, భారత్, ఫ్రాన్స్‌లు అధునాతన అణు రియాక్టర్లపై ఒప్పందం కుదుర్చుకున్నాయి. అత్యాధునిక అణు సాంకేతికతపై ఇండో-ఫ్రెంచ్ సహకారానికి పెద్ద ప్రోత్సాహకంగా, ప్రధాని మోడీ తాజా పర్యటనలో సంతకం చేసిన మూడు అణు ఒప్పందాలలో ఇది ఒకటి. ఇందులో భాగంగా.. రెండు దేశాలు సంయుక్తంగా కొత్త తరం అధునాతన అణు రియాక్టర్లను అభివృద్ధి చేయడానికి అంగీకరించాయి. ప్రపంచానికి అపరిమితమైన క్లీన్ ఎనర్జీ సరఫరాను అందించడానికి ఈ ప్రాజెక్ట్ ప్రయత్నిస్తుంది. దీని మొత్తం ఖర్చు దాదాపు 22 బిలియన్ యూరోలకు పైగా ఉంటుంది. అయితే, ఈ ప్రాజెక్ట్ పూర్తి అయిన తర్వాత భారత్ ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని 100% పొందునుంది. నిజానికి, ఈ ప్రాజెక్ట్.. భారత్ పాల్గొంటున్న అత్యంత ఖరీదైన మెగా-సైన్స్ ప్రాజెక్ట్. అలాగే, ప్రపంచవ్యాప్తంగా, ఐటీఈఆర్ అనేది భూమిపైన 21వ శతాబ్దంలో చేపట్టబోయే అత్యంత ఖరీదైన సైన్స్ ప్రాజెక్ట్‌గా కూడా గుర్తింపు పొందింది. ఇంత భారీ ప్రాజెక్ట్‌లో అత్యంత కీలకమైన రియాక్టర్‌ను కలిగి ఉన్న ప్రపంచంలోనే అతిపెద్ద రిఫ్రిజిరేటర్‌ను భారత్ తయారుచేయడం గర్వించాల్సిన అంశం. ఈ రిఫ్రిజిరేటర్‌ను గుజరాత్‌లోని లార్సెన్ ఉ టూబ్రో రూపొందించింది. దీని బరువు ఏకంగా 3 వేల 800 టన్నులకు పైగా ఉంటుంది. అంటే, కుతుబ్ మినార్ ఎత్తులో దాదాపు సగం అనమాట. కాగా, ఈ భారీ ప్రాజెక్ట్ కోసం, భారతదేశం "ఇన్-కన్డ్" మెటీరియల్‌ను కూడా అందించింది. ఇక, ఈ మొత్తం ప్రాజెక్ట్ నిర్మాణ వ్యయంలో 45% యూరోపియన్ యూనియన్ భరిస్తుండగా.. మిగిలిన సభ్య దేశాలు 9.1% ఖర్చును పంచుకుంటున్నాయి. అలాగే, 45 కి పైగా దేశాల నుండి పది లక్షలకు పైగా విభిన్న భాగాలను సేకరిస్తున్నారు. ఒకటి కేంద్రక విచ్ఛిత్తి.. మరొకటి, కేంద్రక సంలీనం. కేంద్రక విచ్ఛిత్తి అంటే ఒక అణువును రెండుగా విడగొట్టడం. న్యూక్లియర్ ఫ్యూజన్ అంటే రెండు అణువులను కలిపి ఒక అణువును తయారు చేయడం. ఈ రెండు పద్ధతుల్లోనూ అమితమైన శక్తి విడుదలౌతుంది. ఈ ప్రక్రియ ప్రకృతి సిద్ధంగా కూడా జరుగుతుంది. ఉదాహరణకు, సూర్యుడి నుంచి వేడి పుట్టడానికి న్యూక్లియర్ ఫ్యూజనే కారణం. అణు విద్యుత్ కేంద్రాల్లో అణు విచ్ఛిత్తిని ఉపయోగించి విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. కాగా, ఈ రెండూ ప్రక్రియలను అణ్వాయుధాల తయారీలో కూడా వాడతారు. అందుకే, చైనా తయారు చేస్తున్న సరిగ్గా ఇలాంటి కృత్రిమ సూర్యుడి గురించి ఆందోళనలు కూడా వస్తున్నాయి. చైనాలోని నైరుతి ప్రాంతంలో ఉన్న మియాన్యాంగ్ సిటీలో భారీ ఎత్తున లేజర్-ఇగ్నిటెడ్ న్యూక్లియర్ ఫ్యూజన్ పరిశోధన కేంద్రాన్ని చైనా నిర్మిస్తోంది. దీనిని, అధునాతన పద్ధతిలో విద్యుత్ ఉత్పత్తి కోసం మాత్రమే కాకుండా.. అణ్వాయుధాల పరిశోధనా, తయారీని మెరుగు పరచడానికి కూడా వాడే అవకాశం ఉందనీ నిపుణులు భావిస్తున్నారు. అయితే, చైనా రహస్యంగా ఈ ప్రాజెక్ట్ అభివృద్ధి చేయడం.. ఆధునిక అణు పరిశోధనల్లో చైనా ఎంత విస్తృతంగా పనిచేస్తుందో తెలియజేస్తుంది. సాంప్రదాయ అణు పరీక్షలు అవసరం లేకుండా.. అణ్వాయుధ కేంద్రాన్ని బలోపేతం చేసే ప్రయోగాలకు చైనా సిద్ధమవుతోందని ఈ పరిణామం స్పష్టం చేస్తోంది. అయితే, ఈ ఫెసిలిటీని.. అణ్వాయుధాల అభివృద్ధి కోసం వాడుతుందా.. లేదంటే, అణు విద్యుత్తు కోసమే వినియోగిస్తుందా అనేది అంతుబట్టడం లేదు. ఈ అనుమానం ఎందుకొచ్చిదంటే.. మియాన్యాంగ్‌లో ఉన్న ఈ ఫెసిలిటీ.. అణ్వాయుధాల రూపకల్పనకు కూడా వాడుకోడానికి అనువుగా ఉంది. ఇక్కడున్న లేజర్-ఇగ్నిటెడ్ ఫ్యూజన్‌లో ఉపయోగించే టెక్నాలజీ.. న్యూక్లియర్ టెస్ట్ నిర్వహించకుండానే అణ్వాయుధాలను అభివృద్ధి చేయడానికి, శుద్ధి చేయడానికి పనికొస్తుంది. అందుకే, తాజాగా దీనికి సంబంధించిన ఫెసిలిటీ గురించి శాటిలైట్ చిత్రాలు బయటపడిన తర్వాత ప్రపంచం విస్తుపోయింది. ఈ ప్రక్రియ ద్వారా అణు విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తారు. న్యూక్లియర్ ఫ్యూజన్ అంటే.. రెండు చిన్న పరమాణువుల కేంద్రకాలు సంలీనం చెంది, ఒకే ఒక పెద్ద కేంద్రకంగా ఏర్పడుతుంది. ఈ ప్రక్రియలో విచ్ఛిన్నమైన ద్రవ్యరాశి ఎనర్జీగా పుడుతుంది. సరిగ్గా, ఇలాంటి కేంద్రక సంలీన చర్య సూర్యుడిలో కూడా నిరంతరం జరుగుతుండటం వలన ఎనర్జీ అనంతంగా పుడుతూనే ఉంటుంది. ఈ చర్యలో రెండు హైడ్రోజన్ పరమాణువులు కలిసి ఒక హీలియం అణువుగా ఏర్పడుతూ అనంత శక్తి వస్తూనే ఉంటుంది. కాబట్టి, చైనా తయారుచేసే సూర్యుడిలా? ఈ మినీ సూర్యుడు కూడా ఇన్ఫినిటీ ఎనర్జీని సృష్టిస్తుంది. యువ భారతీయ ఇంజనీర్లు కలిసి తయారు చేస్తున్న ఈ మిలియన్ ముక్కల భారీ పజిల్ లాంటి మినీ సూర్యుడి తయారీలో సంక్లిష్టతలను భారతదేశం కంప్లీట్‌గా నేర్చుకోవాలంటే.. పూర్తి స్థాయి సిబ్బందిని పంపించడం చాలా ముఖ్యం. దీనికి సంబంధించి అన్ని విభాగాల్లో భారతీయులు ఉన్నప్పుడే.. భారతదేశం నిస్సందేహంగా ప్రాజెక్ట్‌కు సంబంధించిన డ్రాయింగ్‌లు, బ్లూప్రింట్‌లు పొందడానికి అవకాశం ఉంటుంది.

## మద్దతు ఇవ్వండి

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 19 (ప్రజా కలం)కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు మద్దతు ఇవ్వాలని మెట్ పల్లి కి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులను గ్రంథాలయ రియాజ్ కోరారు. ఎమ్మెల్సీ ఎలెక్షన్ లో భాగంగా కాకతీయ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్, 6 గ్యారెంటీ ల రూపకర్త రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రషీద్ మెట్ పల్లి లో నీ సీనియర్ కాంగ్రెస్ లీడర్ యం డి షకీర్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు షకీర్,అడ్వకేట్ కొమిరెడ్డి శేషు, ఇంజనీర్ జాకీర్, ఆవేజ్ ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు యం ఎల్ సి ఎన్నికల పై చర్చించారు. మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు తో ఉన్న ప్రత్యేక అనుభందాన్ని వారు గుర్తుచేసుకున్నారు.



## అక్రమ ఇసుక తవ్వకం, రవాణా పై తనిఖీలు చేపట్టిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

### - దమ్మన్నపేట ఆరెపెల్లి గోదావరి నది ఇసుక రీచ్ ల పరిశీలన



జగిత్యాల ఫిబ్రవరి 19 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి):

ఇసుక అక్రమంగా తవ్వకాలు, రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం రోజున ధర్మపురి మండలంలోని దమ్మన్నపేట మరియు అరెపెల్లి గ్రామాల్లోని శివారులో ని గోదావరి నది ఇసుక రీచ్ వాగులను జిల్లా ఎస్పీ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుపుతున్న దమ్మన్నపేట గ్రామ శివారులోని గోదావరి నది లో స్వయంగా పోలీస్ బృందాలు రెవెన్యూ మైనింగ్ రవాణా అధికారులు కలిసి తనిఖీ చేశారు. గోదావరి నది తీరంలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న 4 ట్రాక్టర్లు ఇసుక లోడు తో ఉన్న వాహనాలను స్వయంగా పట్టుకున్నారు. వెంటనే ట్రాక్టర్ పై కేసులు నమోదు చేయాలని కలెక్టర్ పోలీస్ శాఖ అధికారులకు ఆదేశించారు. అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిని పట్టుకొని వారి నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోజు ఇసుక రవాణా చేస్తున్నారా ఇసుక ఎక్కడికి తరలిస్తున్నారు అని వివరాలు ఆరా తీశారు. ఇసుక రీచ్ ల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలతో రాత్రి వేళల్లో విస్తృతంగా తనిఖీలో చేపట్టాలని అన్నారు. బ్లాక్ మార్కెట్ అరికట్టి పేదలకు ఇసుకను అందుబాటులో ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట, తహసిల్దార్ , మైనింగ్ రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- కేజీబీవీ లో విద్యార్థినులకు సరిపడా హీటర్ పంప్స్ అందుబాటులో ఉంచాలి
- 10వ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాల కోసం కృషి
- పాఠశాలల్లో అవసరమైన మరమ్మత్తు పనులు వెంటనే ప్రారంభించాలి
- అభా రిజిస్ట్రేషన్ లను కట్టుదిట్టంగా నమోదు చేయాలి
- 100 శాతం ఎన్.సి.డి స్క్రినింగ్ పూర్తి చేయాలి
- రామగిరి మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



రామగిరి,ఫిబ్రవరి19:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. రామగిరి మండలం పన్నూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రం,రత్నాపూర్ గ్రామంలోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాల,నాగేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,అంగన్వాడీ కేంద్రం,రామయపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,అంగన్వాడి కేంద్రం,బేగంపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,తహసిల్దార్ కార్యాలయం,పన్నూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం,లను కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో విద్యార్థులకు అవసరమైన మేర వాటర్ హీటర్లు అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. కస్తూర్బా గాంధీ విద్యాలయం మూడు వైపుల కాంపౌండ్ వాల్ ఏర్పాటు,డ్యూయల్ డెస్క్ లకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని,వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,పిల్లలకు అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలను బోధించాలని,ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమమైన బోధన పద్ధతులను అనుసరించాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమమైన ఫలితాలను సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. బేగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎన్.సి.డి స్క్రిన్నింగ్ 100 శాతం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్.సి.డి.సర్వే చేసిన ప్రతి ఒక్కరికి అబా నెంబర్ జెనరేట్ చేయాలని అన్నారు. మాతా శిశు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిపేలా తల్లులను ప్రోత్సహించాలని,పిల్లలకు టీకాలు సరిగా అందులో ఉండేలా చూడాలని,ఆర్.బి.ఎస్.కే ద్వారా పిల్లలకు వైద్య పరీక్షలు సక్రమంగా జరపాలని,అనేమియా నిర్మూలనకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని, అనేమీయాతో బాధపడుతున్న వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు. రామగిరి మండలం మేడిపల్లి గ్రామంలో పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు జారీ చేసిన ప్రాథమిక భూసేకరణ నోటిఫికేషన్ సంబంధించి ఎంజాయ్మెంట్ సర్వే చేసి రికార్డ్ నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. జాతీయ రహదారి పెండింగ్ ట్రెంచ్ కటింగ్ పూర్తి చేయాలని, ఎవరికైనా పేమెంట్స్ పెండింగ్ ఉంటే తక్షణమే పూర్తి చేయాలని అన్నారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో సురేష్,తహసిల్దార్ సుమన్,ఎంపీడీవో శైలజా రాణి,ఎంఈఓ కొమురయ్య,ఎంపీ ఓ ఉమేష్,డాక్టర్ రవి సింగ్,డాక్టర్ ప్రవీణ్ కుమార్,సి.హెచ్.ఓ భరత్ కుమార్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## జిజియాబాయి ప్రేరణతో హిందూ స్వరాజ్యాన్ని స్థాపించిన శివాజి




### - ఘనంగా ఛత్రపతి జన్మదిన వేడుకలు..

పెద్దపల్లి,ఫిబ్రవరి19:(ప్రజాకలం ప్రతినిధి)తన పరాక్రమంతో మొఘలుల గుండెల్లో నిద్రించిన హిందూ హృదయ సామ్రాట్ విరోచిత పోరాటాల కారణంగా ఇంకా సనాతన హిందూ ధర్మం మిగిలి ఉందని బజరంగదళ్ నగర సంయోజక్ బోలవేణ మణిదీప్ అన్నారు. ఛత్రపతి శివాజి మహరాజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని బుదవారం జెండా చౌరస్తా వద్ద విశ్వహిందూ పరిషత్ బజరంగదళ్ ఆద్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మణిదీప్ మాట్లాడుతూ,తల్లి జిజియాభాయి స్పూర్తి,తనదేశం పట్ల మంకారం శివాజీని వీరుడిగా మలిచాయని,అలాంటి శివాజీలు ప్రస్తుతం ప్రతీ ఇంట్లో పుట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. భారత్ ను సనాతన హిందూ దేశంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ అంతిమ లక్ష్యం చేరుకునే వరకు యువకులుగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. హిందూద్రోహ రాజకీయ పార్టీల పట్ల హిందువులు అప్రమత్తంగా ఉండాలని మణిదీప్ పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో విశ్వహిందూ పరిషత్ నగర అధ్యక్షులు విజయ,జిల్లా కార్యదర్శి నాగులమల్యాల సత్యం,సత్సంగ ప్రముఖ్ బొమ్మకంటి రవి,నాయకులు మురలీ మోహన్,రాజ్ కుమార్, రాహుల్,సూర్య,శివ,శ్రావణ్, అవినాష్, అఖిల్,అభి,సిద్దు,వంశీ,చందు,విష్ణు,మనీ,శ్రీనివాస్,బజరంగదళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగను కలిసిన మేడిపల్లి కథలాపూర్ మండలాల నాయకులు



మేడిపల్లి ఫిబ్రవరి 19(ప్రజా కలం ప్రతినిధి)

బుధవారం రోజున సెంటర్ కోర్ట్ హొటల్లో జరిగిన ఎస్సీ కమిషన్ సమావేశం లో పాల్గొని వస్తున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ను కలిసిన కథలాపూర్ మేడిపల్లి మండలాల ఎమ్మార్పీఎస్ నాయకులు త్వరలో మేడిపల్లి మరియు కథలాపూర్ మండలాల్లో పర్యటనకు రావలసిందిగా ఆహ్వానించగా సానుకూలంగా స్పందించరని తెలిపారు. కథలపూర్, మేడిపల్లి నాయకులు ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్ మాజీ సర్పంచ్ మొలిగే శ్రీనివాస్, మండల అధ్యక్షులు కలిగొట రాజం, ఎమ్మార్పీఎస్ జిల్లా తదితరులు అధికార ప్రతినిధి తెడ్డు శేఖర్, మండల నాయకులు బాలే నిలకంఠం, బొడ్డు గణేష్, పోడేటి అర్జున్, శనిగరపు గణేష్, తెడ్డు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రమాదశవత్తు చేపలు పడుతూ

## బండ మీద పడి మృత్యు ఒడిలోకి



మేడిపల్లి ఫిబ్రవరి 19 ( ప్రజాకలం ప్రతినిధి )

వేడిపల్లి మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన పల్లికొండ నారాయణ, వయస్సు( 42 )సంవత్సరాలు అనువ్యక్తి వృత్తిరీత్యా చేపలు పడుతూ జీవిస్తుంటాడు, అతనికి భార్య ఇద్దరు కొడుకులు సంతానం కలరు అయితే ఎప్పటిలాగే తేదీ 04-02-2025 రోజున ఉదయం 8 గంటల సమయంలో తన కులస్తులతో కలిసి పోరుమళ్ళ గ్రామ శివారులోని పాములవర్తి కుంటకు చేపలు పట్టడానికి వెళ్ళాడు చేపలు పట్టే క్రమంలో నీటిలో ప్రమాదవశాత్తు కాలుజారి బండరాయిపై పడగా తలకు బలమైన గాయం కాగా వెంటనే చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా డాక్టర్లు పరిశీలించి తల భాగంలో రక్త గడ్డకట్టిందని ఆపరేషన్ చేయాలని, కరీంనగర్ తీసుకెళ్ళమని చెప్పగా కరీంనగర్ ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకెళ్లి ఆపరేషన్ చేయించారు అయినా కూడా మృతుడి కోమా నుండి బయటకు రానందున మరియు మృతుడి ఆర్థిక పరిస్థితి సరిగా లేనందున తిరిగి అతడిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో చనిపోయాడు. మృతుడి భార్య పల్లికొండ సత్యవతి ఫిర్యాదు మేరకు ఎస్.ఐ.%+% . శ్యాం రాజ్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మతసామరస్యాన్ని పాటించిన మహారాజు శివాజీ

### - రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య



కాల్వశ్రీరాంపూర్,ఫిబ్రవరి19:(ప్రజాకలం ప్రతినిధి)ఛత్రపతి శివాజీ మహారాజు గొప్ప పరిపాలనాదక్షుడే కాకుండా మతసామరస్యాన్ని పాటిస్తూ ప్రజలను కన్నబిడ్డల్లాగా చూసుకునేవాడని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఊ షన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు. బుధవారం పాఠశాలలో ఊషన్నపల్లికి చెందిన ఛత్రపతి శివాజీ యూత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి,కొబ్బరికాయలు కొట్టి,శివాజీ మహారాజ్ కి జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ శివాజీ మహారాజు అన్ని మతాలను సమానంగా చూసేవాడని,గుళ్ళు,గోపురాలే కాకుండా మసీదులను కట్టించాడని,తన సైన్యంలో ముస్లిములను చేర్చుకున్నాడన్నారు. శివాజీ మహారాజు గొప్ప వీరుడని,మొగలులు,సుల్తానులను తరిమి వేశాడన్నారు. తాను చేస్తున్న పని పట్ల అంకితభావం కలిగి ఉండేవాడని,ప్రజలకు నిస్వార్థంగా సేవ చేసి అందరికీ ఆదర్శంగా నిలిచాడన్నారు. అనంతరం పాఠశాల పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు పెల్లి రాజేందర్రెడ్డి,కూసరాజు రెడ్డి,ధరణి మణికంఠాచారి,ముసుకు శివరామకృష్ణ రెడ్డి,ముసుకు సంపత్ రెడ్డి,ఆవుల సాయిరెడ్డి,కొనుకటి గణేష్ రెడ్డి,పొన్నాల సంతోష్ రెడ్డి,కొనుకటి శ్రీవాణి,పిటిఎస్ పి.లింగయ్య,పిల్లలు,పలువురు పాల్గొన్నారు.

## ప్రాజెక్ట్ ఆఫీసర్ మధుసూదన్ కు ఘన సన్మానం

8 ఇంక్లైన్ కాలని,ఫిబ్రవరి19:(ప్రజాకలం ప్రతినిధి)పదోన్నతిపై సింగరేణి,కొత్తగూడెం హెడ్ ఆఫీస్ కి వెళుతున్న,ఆర్జిటు ప్రాజెక్ట్ ఆఫీసర్ మధుసూదన్ కు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు,ఆర్జి టు ఓసిపి త్రీ ప్రాజెక్ట్ ఆఫీసర్ గా,విధులు నిర్వహిస్తున్న మధుసూదన్ కు ఇటీవల,కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో జీఎం సిఎంసి గా పదోన్నతి లభించింది,ఈమెరకు ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు,బొకే,అందించి,శాలువ కప్పి ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు,రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్,హబీబ్ షా,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాళ్ల కిష్టయ్య,జిల్లా కో కన్వీనర్,ఆకునూరి బాల అంకుష్,రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు కొంకటి సిద్దు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

గురువారం, ఫిబ్రవరి 20, 2025

కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి




## డైరెక్టర్ ఆపరేషన్ ను కలిసిన బీసీ ఎంప్లాయిస్..



గోదావరిఖని, ఫిబ్రవరి 19 (ప్రజా కలం ప్రతినిధి)

డైరెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం డైరెక్టర్ ఆపరేషన్ సి ఎల్ వి సూర్యనారాయణ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ.. అందరూ కలిసికట్టుగా పనిచేసి కంపెనీ యొక్క అభివృద్ధికి పాటుపడి ఉన్నత లక్ష్యాలని ఉత్పాదకను పెంచాలని కోరడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి చీఫ్ అడ్వైజర్ చిలుక శ్రీనివాస్,ప్రెసిడెంట్ వసంత్ కుమార్, జనరల్ సెక్రెటరీ దేవా చారి,ట్రెజరర్ దేవులపల్లి రాజేందర్, వైస్ ప్రెసిడెంట్ మంద రమేష్, పెంచాల తిరుపతి,జాయింట్ సెక్రెటరీ మధు బాబు, కడారి కుమారస్వామి, నవీన్, సదానందం, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ సమావేశాన్ని విజయవంతం చేయండి

### - బిజెపి నేత సురేష్ రెడ్డి పిలుపు



పెద్దపల్లి,ఫిబ్రవరి19:(ప్రజాకలం ప్రతినిధి) తెలంగాణా రాష్ట్రంలో జరుగుతున్న పట్టాభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించబోతున్నారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టెముక్కుల సురేష్ రెడ్డి అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో 21న జరగబోయే కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ,కేంద్రమంత్రి హోదాలో మొట్టమొదటిసారి బండి సంజయ్ కుమార్ పెద్దపల్లి కేంద్రానికి రానున్నారని పేర్కొన్నారు.బండి సంజయ్ సమావేశంతో ఎమ్మెల్సీ ఎన్నికల వాతారవరణం మరింతగా మారుతుందని తెలిపారు.పెద్దపల్లి నియోజకవర్గంలోని బిజెపి కార్యకర్తలు, నాయకులు,అభిమానులు పెద్ద ఎత్తున సమవేశానికి తరలిరావాలని సురేష్ రెడ్డి పిలుపునిచ్చారు.

## అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఆధ్వర్యంలో వేద పండితులకు సన్మానం..




గోదావరిఖని, ఫిబ్రవరి 19 : (ప్రజా కలం ప్రతినిధి)

గోదావరిఖని, జవహర్ నగర్ లోని శ్రీజయ దుర్గ దేవి ఆలయంలో గత ఆరు రోజులుగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్నేహలత ల ఆధ్వర్యంలో అమ్మవారి హోమ సహిత చండీ యాగాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా బుధవారం రామగుండం పారిశ్రామిక ప్రజలందరూ క్షేమంగా ఉండాలని లోక కళ్యాణార్థం నిర్వహించిన ఈ యొక్క యాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన వేద పండితులకు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఆధ్వర్యంలో రమణనంద భారతి స్వామి తో పాటు మరో 30 మంది వేద పండితులను ఘనంగా సన్మానించడం జరిగిందనీ అన్నారు. అలాగే వారికి 2025 సంవత్సరం పంచాంగాలను రాంబట్ల శివశర్మ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ కార్యవర్గ సభ్యులు చల్లా రవీందర్ రెడ్డి, జాతీయ అన్నదాన కమిటీ సభ్యులు అబ్బ గంగాధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనగామ తిరుపతి, పరస రామస్వామి, వడ్డేపల్లి దినేష్, అబ్బా అరుణ, బంగారి రమ,శ్రీలత, మానస తో పాటు భక్తులు, సేవకులు పాల్గొన్నారు.

## గాయత్రి కళాశాలలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



పెద్దపల్లి,ఫిబ్రవరి19:(ప్రజాకలం ప్రతినిధి)ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శివాజీ చత్రపతి మహారాజ్ 395వ జయంతి వేడుకలను గాయత్రి డిగ్రీ,పీజీ ళాశాలలో ఘనంగా నిర్వహించారు.భారతమాత మొగలుల పాలనలో నలిగిపోతున్న సమయంలో,ఈ గడ్డపై ఒక హిందూ శక్తి ఉద్భవించింది.ఖడ్గం చేతబూని, ప్రళయకాల రుద్రుని రూపం దాల్చి, మొగల్ సామ్రాజ్య పునాదులను కదిలించి,దుర్మార్గమైన మార్గంలో ఓటమి లేకుండా ఒక్కొక్క కోటను జయిస్తూ మహా సామ్రాజ్యాన్ని స్థాపించిన హిందూ పులి చత్రపతి శివాజీ గొప్పతనాన్ని ఈ కార్యక్రమంలో కొనియాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్,కళాశాల ప్రిన్సిపల్ రవీందర్,ఉపాధ్యాయులు శారద,శ్రీవిద్య,రాజకుమార్,ఆమని మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖని ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు..



గోదావరిఖని, ఫిబ్రవరి 19: (ప్రజా కలం ప్రతినిధి) గోదావరిఖని చౌరస్తా లో ఛత్రపతి శివాజీ మహారాజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం శివాజీ మహారాజ్ 395వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్ అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడు మాత్రమే కాకుండా, సామంత రాజ్య స్థాపనకు పాటుపడిన మహానేత అని పేర్కొన్నారు. ఉత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా సంగీతం, డాన్స్ లు, సాంస్కృతిక కార్యక్రమాలు ఈ శోభాయాత్ర ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ప్రాంతీయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాలు కొన్ని రోజుల పాటు కొనసాగి, చివరిదినానికి శివాజీ మహారాజ్ ఆశయాల స్ఫూర్తితో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయి అని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఛత్రపతి శివాజీ మహారాజ్ ఉత్సవ కమిటీ, కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు తాజా మాజీ కార్పొరేటర్లు సంబంధిత కమిటీ సభ్యులు తదితరులున్నారు.

## క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనుల పరిశీలన

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఇంచార్జ్ కమిషనర్ జే. అరుణశ్రీ



గోదావరిఖని, ఫిబ్రవరి 18: (ప్రజా కలం ప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ ఎ సి) జె. అరుణశ్రీ బుధవారం నగరం లోని వివిధ డివిజన్ లను సందర్శించి పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను పరిశీలించారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 48, 42, 50 లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్ లలో పురోగతి లో ఉన్న రోడ్ల వెడల్పు , సి సి రోడ్ల నిర్మాణం, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, నీటి సరఫరా పైప్ లైన్లు, నల్లా కనెక్షన్ పనులను పరిశీలించారు. అలాగే 6, 7 డివిజన్ ల లోని ఐ బి కాలనీ, సప్త గిరి కాలనీ, వవర్ హౌజ్ కాలనీ లలో జరుగుతున్న వరద కాలువ నిర్మాణం తదితర పనులను పరిశీలించారు. అంతకుముందు తిలక్ నగర్ లో మణి చంద్ర మహిళా స్వశక్తి సంఘం బ్యాంక్ లింకేజ్ రుణం పొంది ఎంబ్రాయిడరీ కుట్టు యంత్రాన్ని కొనుగోలు చేసి ఏర్పాటు చేసుకున్న స్వయం ఉపాధి యూనిట్ ను సందర్శించి నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. అనంతరం మెప్మా ఆర్ పి లతో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించి స్వచ్ఛ సర్వేక్షణ్ పౌర స్పందన ( సిటిజెన్ ఫీడ్ బ్యాక్ ) ప్రాధాన్యత వివరించారు. స్వశక్తి మహిళలకు, ప్రజలకు సిటిజెన్ ఫీడ్ బ్యాక్ పై అవగాహన కల్పించి రామగుండం నగర%శీ% మెరుగైన ర్యాంక్ సాధించడానికి ఆర్ పి లు సహకరించాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో వార్డు అధికారులతో సమన్వయంతో పని చేయాలని అన్నారు. అర్హులైన వారిని గుర్తించి కొత్త స్వశక్తి సంఘాలు ఏర్పాటు చేయించాలని అన్నారు. పథకాలపై అవగాహన కల్పించి స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకునేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. తీసుకున్న రుణాలను స్వశక్తి మహిళలు సకాలంలో తిరిగి చెల్లించేలా అవగాహన కల్పించి వడ్డీ మినహాయింపుకు అర్హులయ్యేలా చూడాలని అన్నారు. ఈ సంధర్భంగా నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి, ఎస్ ఇ శివానంద్, ఇ ఇ రామన్, సానిటరీ ఇన్స్పెక్టర్ లు నాగ భూషణం, కుమార స్వామి, సునీల్ రాథోడ్, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్, మెప్మా టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ మౌనిక, ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, కమ్యూనిటి ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు హెచ్చరిక సూచిక బోర్డులు ఏర్పాటు

### - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు

### - డి.ఎస్.పి రఘు చందర్ సూచన మేరకు - సీఐ ఎలపాటి రామ్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో

ఎండపల్లి, ఫిబ్రవరి 19 : ( ప్రజా కలం ప్రతినిధి ) వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఎస్ హెచ్-7 హైవే పై రాజారాంపల్లి నుంచి జగిత్యాలకి వెళ్లే రోడ్డుపై జరుగు తున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జగిత్యాల డిఎస్పి డి రఘుచందర్ సూచనలతో ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేసుకొని ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న ప్రదేశంలో వాహనదారులను అప్రమత్తం చేయడానికి హెచ్చరిక బోర్డులను గతంలో ప్రమాదాలు ఎక్కువగా జరిగిన ప్రదేశాలను గుర్తించి ఇకపై అట్టి ప్రదేశాల లో ప్రమాదం జరగ కుండా ఉండడానికి తగు హెచ్చరి క సూచికలను పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలో అమర్చడం జరిగింది. వాహనదారులు రోడ్డుపై తమ వాహనాలు బైక్ నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, కారు నడి పేటప్పుడు సీట్ బెల్ట్




ధరించాలి. ఎట్టి పరిస్థితులను మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు వారు కారణం కాకూడదు. ఇట్టి కార్యక్రమం లో సిఐ ధర్మపురి ఎలపాటి రామ్ నర్సింహారెడ్డి మరియు ఎస్సై వెల్గటూర్ ఆర్. ఉమాసాగర్, కానిస్టేబుల్ ఆదిల్ రాజేష్ లు పాల్గొన్నారు. విద్యార్థులు భాగా చదివి తల్లి తండ్రులకు, స్కూల్ కు మంచి పేరు తీసుకురావాలి..

## విద్యార్థులు భాగా చదివి తల్లి తండ్రులకు, స్కూల్ కు మంచి పేరు తీసుకురావాలి

### ఆర్జీ-1 ఏరియా సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్



గోదావరిఖని, ఫిబ్రవరి 19, (ప్రజా కలం ప్రతినిధి)

గోదావరిఖని సెక్టర్-2 సింగరేణి ఉన్నత పాఠశాల 49వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించడము జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా ఆర్జీ-1 సేవా అధ్యక్షురాలు డి. అనిత లలిత్ కుమార్, శ్రీనివాస్ ఎడ్యుకేషన్ సెక్రటరీ, కార్పొరేట్ కొత్తగూడెం లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిత లలిత్ కుమార్ మాట్లాడుతూ.. సింగరేణి ఉన్నత పాఠశాలలో నాణ్యమైన విద్యను అతి తక్కువ ఫీజుతో అందిస్తున్నామని, ఈ అవకాశాల్ని స్థానిక ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అలాగే విద్యార్థులు మంచిగా చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు, సింగరేణి యాజమాన్యం కు మంచిపేరు తీసుకొని రావాలని కొనియాడారు. పాఠశాలకు అవసరమైన అన్ని సౌకర్యాలను అందించేందుకు ఆర్జీ-1 యాజమాన్యం ఎల్లవేళలా సిద్ధంగా ఉందని, విద్యార్థులు బాగా చదివి, మంచి అవకాశాలు అందిపుచుకోవాలని సూచించారు. అలాగే 10వ తరగతి విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు. సాదించాలని వ్యక్తం చేశారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన పలు రకాల క్రీడాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు అందరిని ఆకర్శించాయి. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్), పాఠశాల కరస్పాండెంట్ కిరణ్ బాబు, శ్రీదేవి శ్రీనివాస్, చిలుక లక్ష్మి లేడీస్ క్లబ్ సెక్రటరీ, టీచర్స్ స్వర్ణలత, రాధిక, శ్రీలత, సుజాత, శశికళ, హెప్సిబా, కుమార స్వామీ, శ్రీనివాస్ పూర్వచందర్, రేష్మ , తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సాంబశివ కరపత్రం గోడ పత్రికల ఆవిష్కరణ

బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 19:

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం లోని శ్రీ సాంబ శివ నాగేశ్వర ఆలయంలో ఈనెల 24 సోమవారం నుండి 27 గురువారం వరకు మహా శివరాత్రి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడునని ఆలయ కమిటి చైర్మన్ మసర్తి రాజిరెడ్డి తెలిపారు. బుధవారం రోజున ఆలయ ప్రాంగణంలో శివ దీక్షా స్వాముల చేతుల మీదుగా ఆహ్వాన పత్రిక, గోడ పత్రిక లను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ మసర్తి రాజిరెడ్డి మాట్లాడుతూ ఈనెల 24 సోమవారం ఉదయం రుద్రాభిషేకం, రుద్ర హోమం నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈనెల 25 మంగళ వారం రోజున మహిళలచే కుంకుమ పూజ, గీతా హవన యజ్ఞం, అన్నదానం కార్యక్రమాలు ఉంటాయని, ఈనెల 26 బుధ వారం మహా శివరాత్రి జాతర, సాయంత్రం శివ పార్వతుల కళ్యాణం, రాత్రికి బిల్వార్చన కార్య క్రమాలు, 27 గురు వారం రోజున మధ్యాహ్నం 12-05 గంటలకు శ్రీ సాంబ శివుని రథోత్సవం



అనంతరం అన్నదానం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించ బడునని తెలిపారు . భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతర మహోత్సవం ను విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, శివదీక్షా స్వాములు కటుకూరి అంజయ్య, పెద్దన వేణి రాగన్న, పోలం పల్లి మల్లేశం, బొద్దుల లక్ష్మణ్, ఆల్ ఇండియా మీడియా అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, ప్రచురణ కర్త, శ్రీ గ్లోబల్ హై స్కూల్ కరస్పాండెంట్ డా.నక్క రాజు, గడ్డం రమేష్, రాఘవేంద్ర, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశాన్ని సనాతన హిందూభారత్ గా ప్రకటించాలి

### - ఘనంగా ఛత్రపతి జన్మదిన వేడుకలు..



పెద్దపల్లి,ఫిబ్రవరి19:(ప్రజా కలం ప్రతినిధి)దేశాన్ని సనాతన హిందూ భారతదేశంగా ప్రకటించాలని బజరంగదళ్ నాయకులు అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి మండల నిమ్మనపల్లి గ్రామంలో బుధవారం శోభాయాత్ర బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రముఖ వేదపండితులు కొండపాక శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ, తల్లి జిజియాభాయి స్ఫూర్తి, తనదేశం పట్ల మమకారం శివాజీని వీరుడిగా మలిచాయని, అలాంటి శివాజీలు ప్రస్తుతం ప్రతీ ఇంట్లో పుట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. భారత్ ను సనాతన హిందూదేశంగా ప్రకటించిననాడే భవిశ్యత్ తరాలకు సనాతన ధర్మ శ్రద్ధా గుణాలను అందించగలుగుతామన్నారు. హిందువుల పట్ల, హిందూ పండగలు, వేడుకలు, కుంభమేళాల పట్ల విషాన్ని వెల్లగక్కుతున్న వారిని దేశం నుండి తరిమివేస్తామని శ్రీనివాసాచార్యులు స్పష్టం చేశారు. హిందూద్రోహ రాజకీయపార్టీల పట్ల హిందువులు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో నాయకులు వేల్పుల రమేష్, వేల్పుల చందన్, అట్లా మధుకర్, వేల్పుల మనోజ్, సందనవేని శ్రీనివాస్, వేల్పుల అభినవ్, ఎత్తిరాజు మధు, బండారి అజయ్, వేల్పుల రాజు, అజయ్, రిషిత్ ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ విగ్రహానికి మెట్లు ఏర్పాటు చేయాలి

పెద్దపల్లి,ఫిబ్రవరి19:(ప్రజాకలం ప్రతినిధి)బస్టాండ్ సమీపంలో గల బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహ వద్ద శాశ్వతంగా ఉండేలా మెట్లు ఏర్పాటు చేయాలని మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి కైలాసం అధికారులను కోరారు.ఈమేరకు బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ వేణుకు వినతిపత్రం అందజేశారు.విగ్రహాన్ని ఏర్పాటు చేసి వెట్ల నిర్మాణం చేయకపోవడం వల్ల జయంతి,వర్ధంతి వేడుకలు నిర్వహణ సందర్భంగా పూలమాలలు వేయడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు.తక్షణమే దృష్టి సారించింది మెట్లు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఆయన వెంట కండె కరుణాకర్ పాల్గొన్నారు.అలాగే సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో అధికారిని కలవకుండా అడ్డుకుంటున్న అటెండర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు.



## ఇచ్చిన హామీలు నెరవేర్చాలని పోస్ట్ కార్డు ఉద్యమం



జగిత్యాల ఫిబ్రవరి 19 (ప్రజాకాలం జిల్లా ప్రతినిధి):

జగిత్యాల జిల్లా కేంద్రం లో ని పోస్ట్ ఆఫీస్ బాక్స్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పోస్ట్ కార్డు ద్వారా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని జగిత్యాల జిల్లా ఉద్యమకారుల ఫోరం చేర్మెన్ జవ్వాజి శంకర్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డులు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా చేర్మెన్ జవ్వాజి శంకర్ మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇస్తనన్న 250 గజాల ఇట్టి స్థలం, ఇంటి నిర్మాణానికి అయ్యే ఖర్చు పెన్షన్ 25000 రూపాయలు గుర్తింపు కార్డులు బస్ పాస్,రైల్ పాసు, హామీలను వెంటనే నెరవేర్చాలని అన్నారు, ఈ కార్యక్రమలో వైస్ చైర్మన్ రగుల రాజు, ప్రధాన కార్యదర్శి భరతపు లింగారెడ్డి, అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ కొండ్రా ప్రేమ్ కుమార్ కళాకారుల ప్రధాన కార్యదర్శి మల్యాల సతీష్ కార్యదర్శ ఉమేందర్ రాకేష్ పరకాల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనం అపురూపం

పెద్దపల్లి,ఫిబ్రవరి19:(ప్రజాకలం ప్రతినిధి) పెద్దపల్లి కలెక్టరేట్ ఆవరణలోని శ్రీ అలువేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అధ్యయనోత్సవ బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి దివ్య దర్శనం అపురూపం అని ఎమ్మార్పీఎస్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.స్వామివారిని దర్శనం చేసుకుని వేదపండితులచే ఆశీర్వాదం పొందామని చెప్పారు.బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో విశేష కృషి చేసిన ఆలయ కమిటీ చైర్మన్,టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులు,ఉద్యోగ జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్ ను ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అంబాల రాజేందర్,తాండ్ర శ్రీనివాస్,మండల ఇంచార్జి అంబాల నరేష్,మండల అధ్యక్షులు దాసరి సతీష్,పట్టణ అధ్యక్షులు పెర్క సాగర్,ఆర్నకొండ ప్రసాద్,కనుకుంట్ల అజయ్,అంబాల రవితేజ,దూడపాక రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.



## మొగలు సామ్రాజ్యా పునాదులను కదిలించిన ధీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్

**- బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్**



కాల్వశ్రీరాంపూర్,ఫిబ్రవరి19:(ప్రజాకలం ప్రతినిధి)మొగలు సామ్రాజ్యా పునాదులను కదిలించిన ధీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కొనియాడారు.బుధవారం మండల కేంద్రంలో మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.జయంతి సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చిలువేరు సంపత్ మాట్లాడుతూ.భారతమాత మొగలుల పాలనలో నలిగిపోతున్న సమయంలో,ఈ గడ్డపై ఒక హిందూ శక్తి ఉద్భవించిందని.ఖడ్గం చేతబూని,ప్రళయకాల రుద్రుని రూపం దాల్చి,మొగల్ సామ్రాజ్య పునాదులను కదిలించి,దుర్మార్గమైన మార్గంలో ఓటమి లేకుండా ఒక్కొక్క కోటను జయిస్తూ మహా సామ్రాజ్యాన్ని స్థాపించిన హిందూ పులి చత్రపతి శివాజీ గొప్పతనాన్ని కీర్తించాడు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్ తో పాటు గరిడే కిషన్,సల్వాల బాలకృష్ణ,దాసరి కృష్ణ,తోట శ్రీధర్,పూరెల్ల దిలీప్,చీర్లంచ తిరుపతి,సముద్రాల శ్రీనివాస్,బేర గణేష్,కరుపాకల శంకర్,చిక్కుల శివ,తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వృద్ధుడు



పెద్దపల్లి,ఫిబ్రవరి 19:(ప్రజాకలం ప్రతినిధి)

జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణు గోపాల్ ఆదేశాల మేరకు ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి స్వర్ణ లత పెద్దపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో రోడ్డు పక్కన నిస్సహాయ స్థితిలో పడి ఉన్న గుర్తు తెలియని వృద్ధుడికి సహాయం అందించారు.గత రెండు రోజులుగా వృద్ధుడు రోడ్డు పక్కన ఉన్నట్లు సమాచారం అందడంతో,స్వర్ణ లత వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని అతని వివరాలు తెలుసుకున్నారు.వృద్ధుడు కేరళకు చెందిన వాడని,తనకు ఎవరూ లేరని చెప్పాడు.స్వర్ణ లత వెంటనే అతనికి అల్పహారాన్ని అందించారు.అతని ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచడానికి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి,అక్కడ వైద్య సిబ్బందితో మాట్లాడి అన్ని రకాల పరీక్షలు చేయించి,చికిత్స అందించే ఏర్పాట్లు చేశారు.ఈ మానవతా చర్యకు స్వర్ణ లతను పలువురు అభినందించారు.

## శివాజీ జయంతి శోభాయాత్ర..




గోదావరిఖని, ఫిబ్రవరి 19: (ప్రజాకలం ప్రతినిధి) చత్రపతి శివాజీ మహారాజ్ 395 జయంతి వేడుకలను బుధవారం 8 ఇంక్లైన్ కాలనీ లో రామంచ శ్రావణ్ కుమార్ అధ్యక్షతన లో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం హనుమాన్ నగర్ లోని హనుమాన్ టెంపుల్ నుండి ఎనిమిదవ కాలనీ, పురవీధుల గుండా శోభాయాత్ర శోభానయంగా ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. పలువురు వక్తలు మాట్లాడుతూ.. చత్రపతి శివాజీ యొక్క జీవిత చరిత్రను వివరించడం జరిగింది మరియు శివాజీ అడుగుజాడల్లో నడవాలని ప్రతి ఒక్క యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన మహా గొప్ప యోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ అధ్యక్షులు తిరుపతి, తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్, వైకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు కందే సురేష్ కుమార్, సాయి ఆకుల సాయి కుమార్ ,జితేంద్ర, నవీన్, సందీప్, కిరణ్ తేజ, ప్రవీణ్ అనిల్ శీను రవికుమార్ శివ హిందూ అనుబంధ సంస్థ నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివాజీ జయంతి శోభాయాత్ర

బుగ్గారం ప్రజాకలంప్రతినిధి , ఫిబ్రవరి 19: చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలను బుధవారం రోజున బుగ్గారం మండల కేంద్రం లో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం హనుమాన్ టెంపుల్ నుండి బస్టాండ్,ఎడ్ల నాగలి కుడాలి నుండి పురవీధుల గుండా శోభాయాత్ర శోభానయంగా ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది.నిర్వాకులు మాట్లాడుతూ చత్రపతి శివాజీ యొక్క జీవిత చరిత్రను వివరించడం జరిగింది మరియు శివాజీ అడుగుజాడల్లో నడవాలని ప్రతి ఒక్క యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన మహా గొప్ప యోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుంకం ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల శుభాష్, నాగునూరి నర్సాగౌడ్, సిగిరి అంజిత్, పొలంపెల్లి మల్లేశం, తాడేపు లింగన్న,పొన్నం సత్తన్న,ముద్దం వెంకటేష్, సాంబశివ దీక్ష స్వాములు,హిందూ అనుబంధ సంస్థ నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపుకు కలిసికట్టుగా కృషి చేయాలి

**- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**- క్రమ సంఖ్య రెండులో నరేందర్ రెడ్డి కి మొదటి ఓటు ప్రాధాన్యతగా ఇవ్వాలి**

**- కాల్వశ్రీరాంపూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల,పట్టభద్రులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే**



కాల్వశ్రీరాంపూర్,ఫిబ్రవరి19:(ప్రజాకలం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపుకు కలిసికట్టుగా కృషి చేయాలని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కోరారు.బుధవారం మండల కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఉమ్మడి మెదక్,నిజామాబాద్, ఆదిలాబాద్,-కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" డా. వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం కాల్వశ్రీరాంపూర్ మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు,పట్టభద్రులతో కలిసి ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గురించి దిశా నిర్దేశం చేసి పట్టభద్రులంతా అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కరపత్రాన్ని స్థానిక నాయకులతో,పట్టభద్రులతో కలిసి ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ప్రతి ఒక్క పట్టభద్రునికి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసే విధంగా ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం నిర్వహించాలని సూచించారు.సంవత్సరం కాలంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతకు అందించిన ఉద్యోగాలు రానున్న రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలను క్లుప్తంగా వివరించి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి,మాజీ జెడ్పిటిసి లంక సదయ్య,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సదయ్య,ఎండీ మునీర్,వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రాజమల్లు,ఎండి సజ్జు,దొంకిన మొగిలి,పనాస మల్లయ్య, రావి సదానందం,మొగిలి సదానందం,పనాస మల్లయ్య,ఆరెల్లి రమేష్,కొత్తూరు ముండయ్య,మాదాసి సతీష్,ఈద సత్యనారాయణ,గాజుల మోహన్,జిన్న రామచంద్రన్ రెడ్డి,బంగారు రమేష్,దేవేందర్రావు,ఆయా గ్రామాల మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు నాయకులు, కార్యకర్తలు,పట్టభద్రులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేట మండలం వ్యాప్తంగా ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**- కొత్తపేట గ్రామంలో శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన సంగ్రామ్ మహారాజ్..**

మెదక్ ,ఫిబ్రవరి 19, ప్రజాకలం ప్రతినిధి

యువకుల నినాదాలతో దద్దరిల్లిన గ్రామాలు .చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రం తోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో పలు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కొత్తపేట గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణను శ్రీశ్రీశ్రీ కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్ .. దుద్యాల మహారాజ్ లు ఆవిష్కరించారు..ఆయా గ్రామాల్లో యువకులు డీజే చప్పుళ్ల మధ్య కాషాయ ధ్వజాలతో ద్విచక్ర వాహన ప్రదర్శనలు నిర్వహించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ కి జై.. జై భవాని వీర శివాజీ అనే నినాదాలు



హోరెత్తాయి. యువకుల నినాదాలతో గ్రామాలు దద్దరిల్లాయి. శ్రీ సంగ్రామ్ మహారాజ్ మాట్లాడుతూ శివాజీ తన 17వ ఏటనే యుద్ధం చేసి బీజాపూర్ ను కైవసం చేసుకున్నారన్నారు. మొఘల్ పాలకులను ఎదురించి మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హిందూ నాయకులు సీతారామరావు దేశ్పాండే.. బండల శ్రావణ్.. గాంధ్ల సర్వేశ్వర్.. సంతోష్ కుమార్.. బుడగట్టు మల్లేష్ ఆయా గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల సమక్షంలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలు

పాలేరు ఫిబ్రవరి 19( ప్రజా కలం న్యూస్)

పాలేరు బుధవారం ఎదులాపురం మున్సిపాలిటీ, పెద్దతండా నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్,ఆధ్వర్యంలో, మోఫి మానసిక వికలాంగుల సమక్షం లో ఖమ్మం ఎం పి శ్రీ రామసహాయం.రఘురాం రెడ్డి,జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మానసిక వికలాంగులతో కలిసి కేక్ కట్ చేసి,పండ్లు పంపిణీ చేశారు.అలాగే వారికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ శ్రీ తొంబూరు.దయాకర్ రెడ్డి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక వికలాంగులు ఖమ్మం ఎం పి శ్రీ రామసహాయం.రఘురాం రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే భూక్యా.సురేష్ నాయక్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మానసిక




వికలాంగుల కేంద్రం నిర్వాహకురాలు ప్రమీల, ప్రియాంక,పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి,ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు రాయల.కృష్ణ వేణి,ప్రతిభా రెడ్డి,సుకన్య, పి ఎస్ ఆర్ యూత్ అధ్యక్షులు దుంపాల.రవి కుమార్, ఎదులాపురం మున్సిపల్ నాయకులు కందుకూరు.వెంకట్నారాయణ, బుజంగ రెడ్డి,తోట.చిన్న వెంకట్ రెడ్డి,భాస్కర్,మోహన్, సంగయ్య,వెంకటేష్,శేష్ రెడ్డి,నగేష్,పుల్ల రావు,ఖాజా మియా,వెంకట్రములు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద గట్టు జాతర ఏర్పాట్లు భేష్

**- అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మేకల మల్లిబాబు**

**యాదవ్ చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్ కి ఘన సన్మానం**

పాలేరు ఫిబ్రవరి 19( ప్రజా కలం న్యూస్)

సూర్యాపేట జిల్లా పెద్ద(గొల్ల)గట్టు లింగమంతుల స్వామి ఆలయ ఛైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్ ను ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు బుధవారం కలసి శాలువాతో ఘనంగా సత్కరించారు.తొలుత యాదవుల ఆరాధ్య దైవమైన గొల్లగట్టును దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఆలయ ఛైర్మన్ నర్సయ్య యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సహకారంతో పెద్దగట్టు జాతర అంగరంగ వైభవం జరుగుతుందని తెలిపారు.భక్తులకు,ప్రజలకి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చక్కగా చేశారని ఆయన సేవలను కొనియాడారు.అనంతరం అఖిల భారత యాదవ మహాసభ



జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో యువ యాదవ మహాసభ కూసుమంచి మండల అధ్యక్షుడు చెన్ను వెంకటరమణ యాదవ్,నాయకులు లోడిగ వెంకట రమణ యాదవ్, మొండె వెంకటేష్ యాదవ్,భారీ సురేష్ యాదవ్, ఎర్రబోయిన వీరభద్రం యాదవ,పల్లెబోయిన శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు రక్తదానం

భీమరం ఫిబ్రవరి 19 (ప్రజా కలం ప్రతినిధి)



జగిత్యాల జిల్లా భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన విడుగు లక్ష్మీ గారు అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేట్. హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా అర్జెంట్ గా బ్లడ్ అవసరం ఉంది అని వైద్యులు తెలపగా వెంటనే స్పందించిన కాంగ్రెస్ పార్టీ బీమారం మండల సేవాదళ్ అధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి మరియు కాటిపెల్లి రాజు రెండు యూనిట్ల రక్తాన్ని ఇచ్చారు. వారిని కుటుంబ సభ్యులు హాస్పటల్ యాజమాన్యం ధన్యవాదాలు తెలిపారు. గడ్డం జీవన్ రెడ్డి మాట్లాడుతూ రక్తాన్ని దానం చేయడం ప్రతి ఒక్కరికి మంచిదని ఆరోగ్యంగా ఉండాలంటే రక్త దానం చేయాలి అన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



గొల్లపెల్లి ఫిబ్రవరి 19 ప్రజాకలం ప్రతినిధి మండల కేంద్రముతోపాటు ఆయా గ్రామాలలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి గ్రామలలో ఛత్రపతి శివాజీ ఊరేగింపు డిజే చప్పుళ్ళతో యువత శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి .యువకులు మాట్లాడుతూ హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృషి చేసిన మరాఠా పోరాట యోధుడు శివాజీ ఆశయాలను యువత కృషి చేయలని అన్నారు .గ్రామీణ ప్రాంతాలలో యువత శివాజీ మహారాజు అడుగు జాడల్లో నడవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో రమేష్ రెడ్డి,ఆకుల మహేష్, ఎన్.ఎం నికిల్,ఆకుల సుమన్ సతీష్ ,దామోదర్ ,కృపాకర్ సంతోష్,శ్రీధర్ ,దయాకర్,జగదీష్ శశి,అభి,అనిల్ , రాకేష్ గ్రామ యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## జయహో మందకృష్ణ మాదిగ జయహో

పాలేరు ఫిబ్రవరి 19( ప్రజా కలం న్యూస్)



శ్రమల జీవితం లో కన్నీళ్లు ఆవిరైపోయాయి
ఆకలి వేట ఒక్కటే ని లక్ష్యం ఒక్కటే
నేను కలలు కన్నా జీవితం తుది అంకందాకా
ఉద్యమములో దూసుకుపోయిన
మందకృష్ణ మాది ..
నా జయం కళ్ళల్లో తేలిపోగా నైపుణ్యంగా నా లక్ష్యం నాది..
లోకం నిన్ను అవ హేళన లతో చేస్తున్న
పట్టించుకోకుండా నీ లక్ష్యాన్ని చేరుకున్నావు
అలాగే నీ కండలతో కొండలు
పిండి చేసే నీ సత్తా చూపించి
ఎస్సీ వర్గీకరణ చేసినావు ముళ్ళ తుప్పలు
ఎండలు మంటలు ఆకలి దప్పికలు మరిచి
పోరాటమే చేసినావు .. సునామీలా దూసుకుపోయావు
అంతిమ విజయ శిఖరాలు నీ పాదాలను ముద్దాడుతూ దిగ్విజయ బావుట చేతుల కందిస్తూ నీ మనో శరీర దురల భ శ్రమల జ్ఞానం ముందు మోకరిల్లి పాదాభివందనం చేస్తున్నాము.
నీ సోదరులను అన్న మందకృష్ణ మాది
సూర్యుని ధగ ధగ ల్లో గాలిలో ముంగూరులు తేలిపోతున్న బంగారు మనిషి మందకృష్ణ నీకు జయహో జయహో విజయం వర్థించే సమయంలో అప్రమతంగా ఉండి బుల్లెట్ల దూసుకుపోతున్న..
జయహో మందకృష్ణ మాదిగ జయహో

రచన:- సబ్బు నాగ సునీత ప్రజా కవి
రాజుపేట గ్రామం

## చీకటి కార్తీక్ కు మంత్రి పొంగులేటి అభినందన

**- పార్టీ గెలుపులో యువజన నాయకుల పాత్ర కీలకం**

**- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచన.**

భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 19( ప్రజా కలం న్యూస్)



భద్రాద్రి కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడిగా నియమితులై ప్రమాణస్వీకారం చేసిన అనంతరం తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని చీకటి కార్తీక్ హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చీకటి కార్తీక్ ను మంత్రి పొంగులేటి అభినందించారు. పార్టీ గెలుపులో యువజన నాయకుల పాత్ర కీలకమన్నారు. రాబోవు స్థానిక ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ సత్తా చాటేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పూర్తి స్థాయిలో ప్రజల్లోకి వెళ్ళేలా యువజన నాయకులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా యువజన విభాగం తరుపున విస్తృతంగా సేవా కార్యక్రమాలను చేపట్టాలని చీకటి కార్తీక్ కు మంత్రి పొంగులేటి సూచించారు.

## ఘనంగా ఎంపీ క్యాంప్ కార్యాలయంలో జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసిన వీల్ చైర్ క్రికెటర్లు

ఖమ్మం ఫిబ్రవరి 19( ప్రజా కలం న్యూస్ ) ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా తెలంగాణ వీల్ చైర్ క్రికెట్



అసోసియేషన్ క్రీడాకారులు. బుధవారం సాయంత్రం నగరంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ. ఎంపీ పై అభిమానంతో ఇక్కడిదాకా వచ్చి కేక్ కట్ చేయడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వీల్ చైర్ క్రికెట్ క్రీడాకారులు షేక్ సమీరుద్దీన్, బి.రాము, జె.సురేష్, సిహెచ్. శ్రీను, కాంగ్రెస్ నాయకులు పాపా నాయక్, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, ఎస్సీ సెల్ మండల బాధ్యులు ఆరెపుల రామయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## చౌదర్ గూడ నుండి జూకల్ గ్రామానికి తరలిస్తున్న

# అక్రమ ఎర్ర మట్టి తరలింపు

### అక్రమంగా ఎర్ర మట్టి తరలిస్తున్న పట్టించుకోని రెవెన్యూ సిబ్బంది అధికారులు

### వెంటనే అక్రమ మట్టి మాఫియా పై చర్యలు చేపట్టాలి

### భారీగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న మట్టి మాఫియా

శంషాబాద్, ఫిబ్రవరి 19, (ప్రజా కలం)



శంషాబాద్ మండల కేంద్రం చౌదర్ గూడ నుండి జూకల్ గ్రామానికి అక్రమ ఎర్ర మట్టి తరలిస్తున్న రెవెన్యూ సిబ్బంది అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆందోళన చేస్తున్నారు. మాఫియా ప్రభుత్వ వనరులను గండి కొడుతున్న ఎర్ర మట్టి మాఫియా ఈ తతంగం గత రెండు సంవత్సరాల నుంచి నడుస్తున్న రెవెన్యూ అధికారులకు తెలిసిన మాకేం పోయిందిలే అన్నట్లుగా ఉన్నది ఈ రెవెన్యూ అధికారుల వ్యవహారం దిన పత్రికలలో రాగానే ఏదో హడావిడి చేసినట్టు చేసి వెళ్ళిపోతున్నారు. కానీ ఎర్ర మట్టి మాఫియా పై ఏమైనా చర్యలు తీసుకున్నారా? ఎర్రమట్టి మాఫియాతో రెవెన్యూ అధికారులు చేతులు కలపకపోతే మీరు చర్యలు ఎందుకు తీసుకోలేదు? దిన పత్రికలలో రాగానే రెండు మూడు రోజులు హడావిడి? మళ్ళీ ఎర్రమట్టి మాఫియా రెచ్చిపోతున్నారు ఎర్రమట్టి మాఫియా పై ఉక్కు పాదం మోపాలి చౌదర్ గూడ గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. శంషాబాద్ మండలం చౌదర్ గూడ గ్రామ రెవిన్యూ లో సర్వే నంబర్ 220,221 లో సుమారుగా అసైన్డ్ ల్యాండ్ 150 ఎకరాలు పొలం ఉన్నది అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం పేదలకు ప్రభుత్వ భూమిని అసైన్డ్ చేసింది భూమి పొందిన రైతులు కొన్ని సంవత్సరాలు వ్యవసాయం చేశారు. ఈ భూములు ఎర్రమట్టితో నిండి ఉన్నాయి మార్కెట్లో ఎర్ర మట్టికి విపరీతమైన డిమాండ్ ఉంది. ఎర్రమట్టిపై కన్నేసిన శంషాబాద్ మండలం జూకల్ గ్రామ నివాసి అసైన్డ్ రైతులకు నాయాననో భయాననో కాసులు చూపించి వారిని లోబరుచుకొని ఎర్ర మట్టిపై కన్నేసిన జూకల్ గ్రామ నివాసి జెసిబి లతో టిప్పర్లతో పెద్ద ఎత్తున ఎర్రమట్టి తవ్వకాలను ప్రారంభించారు. ఈ తతంగం గత రెండు సంవత్సరాల నుండి ఎర్ర మట్టి తవ్వకాలను తొవ్వారు. ఇంతకుముందు దినపత్రికలలో చౌదర్ గూడ ఎర్రమట్టి మాఫియా పేరుతో కథనాలు ప్రచురితమయ్యాయి. ఆ కథనాలను చూసి రెవిన్యూ అధికారులు హడావిడి చేశారు. కానీ మీరు ఏమైనా చర్యలు తీసుకున్నారా? కొన్ని రోజుల తర్వాత తిరిగి మళ్లీ ఎర్రమట్టి మాఫియా తవ్వకాలను ప్రారంభించారు. దినపత్రికలలో వస్తేనే రెవిన్యూ అధికారులు హడావిడి చేసి వెళ్ళిపోతున్నారు వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. ఎర్ర మట్టి మాఫియాతో రెవెన్యూ అధికారుల కు ఏమైనా వాటా ఉందా చౌదర్ గూడ గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు? రెండు సంవత్సరాల నుండి ఎర్ర మట్టిని తరలిస్తున్న జూకల్ గ్రామ నివాసి మీకు తెలియదా? నెలవారి మామూళ్లకు ఆశపడి కక్కుర్తి పడ్డారా? రైతులను మాయమాటలు చెప్పి నయానను భయాననో కాసులు చూపించి కోట్లాది రూపాయలు పడగలెత్తిన ఎర్రమట్టి మాఫీ యా పై ఉక్కు పాదం మోపాలే కఠినాది కఠిన చర్యలు తీసుకోవాలి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న జూకల్ గ్రామ నివాసి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి చౌదర్ గూడ గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గుమ్మడవెల్లి గ్రామంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి

### మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్

కందుకూరు, ఫిబ్రవరి 19, (ప్రజా కలం)



సనాతన ధర్మ పరీక్షకుడు హిందూ సామ్రాట్ గిరిల్లా యోధుడు సర్వ మానవాళికి దిక్సూచి చత్రపతి శివాజీ జయంతి కార్యక్రమం గుమ్మడవెల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17 సంవత్సరాల చిరుపాయంలోనే యుద్ధం చేసి కోటలను గెలుస్తూ మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి వారి దురాగాతాలను చమర గీతం పాడి భారత దేశ చరిత్రలో మరోట సామ్రాజ్యాన్ని స్థాపించిన వ్యక్తి చత్రపతి శివాజీ భారతదేశంలో చరిత్రలో అక్షరాలతో లెక్కించబడుతున్న పేరు వింటే భారతావని పులకరించిపోతుంది హిందూమతం తెలియాడుతుంది మొగలిల మతాన్ని దాడులను ఎదుర్కొని రక్షింపబడుతున్న ఘనత మారాటయోధుడు దక్కుతుంది శివాజీ పేరు ఎంతో ఉత్సాహంగా శివాజీ తన పరిపాలన దేశ సంస్కృతి వంటి ప్రాంతము భాషలకు మద్దతిచ్చారు అన్ని మతాల వారిని సమానంగా చూశారు. ముస్లింల రాజ్యంలో అనేక తిరుగుబాట్లు చేశారు. అన్ని మతాల వారిని సమానంగా చూశారు. తన రాజ్యంలో ఉన్న ముస్లింల పట్ల అపార గౌరవాన్ని ప్రదర్శించారు అని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు యువకులు వివిధ సంఘాల నాయకులు పాల్గొని శివాజీ విగ్రహానికి పూలమాలతో సత్కరించి విజయవంతం చేయడం జరిగింది. అదేవిధంగా సాయంత్రం చత్రపతి శివాజీ శోభయాత్ర గ్రామంలో కులాలకు మతాలకు అతీతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ముఖ్యమంత్రిని విమర్శించే నైతిక హక్కు కేటీఆర్ కు బీఆర్ఎస్ నాయకులకు లేదు

### గత పది సంవత్సరాలలో రాష్ట్రంలోని అన్ని వర్గాలను మోసం చేసింది బిఆర్ఎస్ కాదా

### రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటూ మహారాజులుగా చేస్తున్న ప్రభుత్వం మా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

### రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి - క్యామ రాజేష్

ఆమనగల్, ఫిబ్రవరి 19, (ప్రజా కలం)



కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో చేపడుతున్న రైతుల సంక్షేమ పథకాలపై అదే విధంగా ఇతర సంక్షేమ పథకాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిపై బురద జల్లే మాటలు కేటీఆర్ మాట్లాడడం సిగ్గుచేటని యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్ అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ పట్టణ కేంద్రంలో రైతుల పేర్లతో పెట్టిన రైతు దర్నా దీక్ష అని దొంగ దీక్షలో కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలపై కేటీఆర్ మాట్లాడటం తప్పుపట్టారు. ఈ సందర్భంగా విలేకరులతో యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్ మాట్లాడుతూ పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో రైతులకు ఏమాత్రం న్యాయం చేశారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. గత హయాంలో మోసపూరితమైన హామీలతో ప్రజలను నమ్మించి పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఏనాడూ ప్రజలను కలవడానికి ఇష్టపడని మీరు ఇప్పుడు అధికారం పోగానే ప్రజలు గుర్తుకొస్తున్నారా అని అన్నారు. రైతుల పేర్లు చెప్పుకొని రైతు దీక్ష అని దొంగ దీక్షతో రైతుల సంక్షేమ పథకాల గురించి కేటీఆర్ మాట్లాడే మాటలను ప్రజలు చీకొడుతున్నారని, పదేళ్ళు చేసిన పనులను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. గత మీ ప్రభుత్వ హయాంలో రైతులందరూ మీరు మాట్లాడుతున్నట్లు రాజులు కాదు కదా కనీసం కూలీల వారి కూడా చూడకుండా అన్యాయం చేశారని కానీ ఈరోజు రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు. రైతుల రుణమాఫీ అని మోసపూరితమైన హామీతో రెండుసార్లు గద్దెనెక్కి కనీసం ఒక్కసారైనా లక్ష రూపాయల రుణమాఫీ కూడా చేయని ప్రభుత్వం మీ గత ప్రభుత్వమని అన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 7 లక్షల కోట్లు అప్పుల రాష్ట్రంగా మార్చారని, ఈ యొక్క అప్పుకు దాదాపు 6000 వేల కోట్లకు పైగా మిత్తి కడుతున్నామని, అయినా సరే మా యొక్క కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే రైతులందరికీ భారతదేశ చరిత్రలోనే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిది అని అన్నారు. అదేవిధంగా రైతులందరికీ రైతు భరోసా కింద సంవత్సరానికి ఎకరానికి 12000 రూ ఇస్తున్నామని అన్నారు. ఇదివరకే చాలామంది రైతులకు 6000 రూ తమ ఖాతాలో పడ్డాయని అన్నారు. త్వరలోనే ప్రతి ఒక్క రైతు ఖాతాలో రైతు భరోసా వేస్తామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క కౌలు రైతును పట్టించుకోకపోగా, ఈరోజు మా ప్రభుత్వం రైతు ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12000 రూ వేస్తున్నామని అన్నారు. అదేవిధంగా వరి సాగు చేసే రైతులందరికీ 500రూ రూపాయల బోనస్ ఇస్తున్నామని తెలిపారు. కానీ మీరు రైతుబంధు పేరు చెప్పి అసలైన రైతులకు ఇవ్వకుండా గుట్టలకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు, రోడ్లకు, మరియు వందల ఎకరాలు ఉన్న భూసావ్రములకు వృధా నిధులను సమకూర్చారని విమర్శించారు. రైతులకు వ్యవసాయ పనిముట్ల సబ్సిడీలు 10 సంవత్సరాలు ఇవ్వకుండా ఎగ్గొట్టింది మీ అయ్యా కేసీఆర్ కాదా కేటీఆర్ అని దుయ్యపట్టారు. పదేళ్ల అధికారంలో ఉండి రాష్ట్ర ప్రజలను మోసం చేశారని ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, రుణమాఫీ చేయలేదని, ఉద్యోగాలు కల్పించలేదని, డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని పైగా ఇందిరమ్మ ఇల్లు ఏవి అని అడగడానికి కూడా సిగ్గుండాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కేటీఆర్ కు బీఆర్ఎస్ పార్టీకి తప్పకుండా తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. ఈ యొక్క కల్వకుర్తి నియోజకవర్గం నుండే కేటీఆర్ మరియు బీఆర్ఎస్ పార్టీ పతనం స్టార్ట్ అయిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని చెప్పారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 70 వేల ఉద్యోగాలు మరియు పదిలక్షల ఆరోగ్యశ్రీ బీమా పథకాలను అమలు చేశామని తెలిపారు. అదేవిధంగా రేషన్ కార్డులు, ఇద్దరమ్మ ఇండ్లు ఇస్తున్నామని అన్నారు. ప్రజలందరూ ఈ యొక్క సంక్షేమ పథకాలు వినియోగించుకొని మా ప్రభుత్వానికి బ్రహ్మరథం పడుతున్నారని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో నియోజకవర్గ చరిత్రలోనే మా నాయకులు శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి నియోజకవర్గానికి వందల కోట్లు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని చెప్పారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజల మద్దతుతో అన్ని స్థానాలను క్లీన్ స్వీప్ చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అసెంబ్లీ ఉపాధ్యక్షులు శాబ్బుద్దీన్, మండల అధ్యక్షులు బోసు రవి, టౌన్ అధ్యక్షులు భానుకిరణ్, నాయకులు ఎర్రోళ్ల శ్రీకాంత్, సాయి గౌడ్, గంట నరేష్, ఆకాశ్ గౌడ్, రమేష్ నాయక్, మొగిళ్ళ మహేష్, తులసిరాం, శ్రీకాంత్ రెడ్డి, కర్రోల్ల రమేష్, గురిగల్ల రామకృష్ణ, శ్రీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

- రెండోసారి నిర్వహిస్తున్న కులగనన సర్వే ను సద్వినియోగం చేసుకోవాలి
- అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాళ్ల శ్రీనివాస్ గౌడ్

శంషాబాద్, ఫిబ్రవరి 19,(ప్రజా కలం)



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాళ్ల శ్రీనివాస్ గౌడ్

పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాళ్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా తాళ్ల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రెండోసారి నిర్వహిస్తున్న కులగనన సర్వే ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

ఇంతకుముందు సర్వేలో పేర్లు రాని వాళ్ళ రాయించలేని వారు మళ్లీ సర్వేలో తమ పేర్లను రాయించుకోవాలని ప్రజా సంక్షేమ పథకాలు కోసం సర్వేలో పాల్గొని సంక్షేమ పథకాలను పొందాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించాలని ఉద్దేశంతోనే ప్రభుత్వం సర్వే చేస్తుందన్నారు. సర్వే ద్వారా నిరుపేదలను గుర్తించి వారందరికీ సంక్షేమ పథకాలు అందించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షాన నిలుస్తుందని సంక్షేమానికి నిదర్శనంగా కాంగ్రెస్ ప్రభుత్వ నిలుస్తుంది అన్నారు. ఇందిరమ్మ ఇల్లు రైతు రుణమాఫీ రైతు సంక్షేమ మహిళకు ఉచిత ఆర్టీసీ బస్సు ఇలా అనేక సంక్షేమ పథకాల అమలు చేసి ప్రజల ఆదరణ పొంది ప్రజా సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందన్నారు.

## బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ని పరిమర్శించిన ఏఐసీసీ విచార్ విభాగ్ ఇంచార్జ్ తెలంగాణ అరుణ్ త్రిపాటి

మహేశ్వరం,ఫిబ్రవరి 19, (ప్రజా కలం)



మహేశ్వరం మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ని ఏఐసీసీ విచార్ విభాగ్ ఇంచార్జ్ తెలంగాణ అరుణ్ త్రిపాటి పరిమర్శించారు. సెన్సార్ బోర్డ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మెంబర్ ఆదిత్య రాజ్ పుత్ ఏఐసీసీ కోఆర్డినేటర్ విచార్ విభాగ్ తెలంగాణ ప్రమోద్ జైన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కోలుకుంటున్న రాఘవేందర్ రెడ్డి ని పరిమర్శించి త్వరగా కోలుకోవాలని మంచి ఆరోగ్యంతో ప్రజాక్షేత్రంలో తిరగాలని ఆకాంక్షించారు.

# అర్హులెవరు..?

## రెవెన్యూ బృందాల ఏర్పాటు - క్షేత్రస్థాయిలో వివరాల సేకరణ - అర్హతలపై 12 అంశాల పరిశీలన ప్రత్యేక యాప్‌లో నమోదు - త్వరలోనే సర్వే నివేదిక - జిల్లా అధికారులకు సమర్పణ

భీమవరం : వైసీపీ ప్రభుత్వ హయాంలో భీమవరంలో కేటాయించిన 300 మంది లబ్ధిదారుల ఇళ్లను తక్షణమే నిర్మించాలంటూ కాంట్రాక్టర్‌పై గతంలో ఒత్తిడి తెచ్చారు. ప్రభుత్వమే నిర్మించి ఇచ్చే మూడో కేటగిరీలో ఇళ్ల నిర్మాణానికి భీమవరంలో కాంట్రాక్టర్‌కు బాధ్యతలు అప్పగించారు. లబ్ధిదారుల జాబితాలో 300 అనర్హులని ఆరోపణలు వచ్చాయి. గతంలో మున్సిపల్ కమిషనర్ వైసీపీ నేతల ఒత్తిడి మేరకు అనర్హులను జాబితాలో చేర్చినట్టు విమర్శలు వెల్లువెత్తాయి. జిల్లాలో ఇటువంటి దందాలు అనేకం ఉన్నాయి. దీనిపై ఇప్పుడు కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టింది.

ప్రధాన మంత్రి ఆవాస యోజనలో గత వైసీపీ ప్రభుత్వం పేదలకు కేటాయించిన ఇళ్ల లబ్ధిదారుల వివరాలను అధికారులు పరిశీలిస్తున్నారు. అనుమతి పొందిన లబ్ధిదారుల్లో అర్హులు, అనర్హుల లెక్కలు తేల్చేందుకు జిల్లా అధికారులు సిద్ధమ య్యారు. రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారుల వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తు న్నారు. వివరాలను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

**కమిటీ సభ్యులు వీరే..** అనర్హులను గుర్తించేందుకు కమిటీలను నియమించారు. కమిటీలో తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, సర్వేయర్, వీఆర్వో, హౌసింగ్ ఏఈలతో మండలాల్లో కమిటీలు ఏర్పాట య్యాయి. ఈ కమిటీలను ఆర్డీవోలు పర్యవేక్షిస్తారు. పెనుమంత్ర మండలం భట్లమగుటూరులో నరసాపురం ఆర్డీవో దాసి రాజు రెవెన్యూ అధికారుల బృందంతో కలిసి జగనన్న లేఅవుట్‌లో సర్వే పరిశీలించారు. సర్వే ప్రక్రియ త్వరితగతిన ముగించాల్సి ఉండడంతో అధికారులు ఉరుకులు పరుగులు పెడుతున్నారు.

**అప్పట్లో మాయాజాలం...**వైసీపీ ప్రభుత్వ హయాంలో అర్హత లేకున్నా అంగబలం, అధికారుల ఆశీస్సులు, పాలకుల సిఫార్సులతో ఇంటి పట్టాలు పొందిన ఉదంతాలు న్నాయి. పలు గ్రామాల్లో ఒకే ప్లాట్ నెంబరు ఇద్దరు, ముగ్గురికి పట్టాలు ఇచ్చినట్లు గుర్తిస్తున్నారు. కొన్ని పట్టాలపై తహసీల్దార్ కాకుం డా వీఆర్వోల సంతకాలున్నాయి. వీటన్నింటినీ మండల స్థాయి కమిటీలు ఇప్పుడు పరిగణన లోకి తీసుకుంటుంది.

**అర్హులకు కొత్తగా మంజూరు...** వైసీపీ హయాంలో అర్హులను గుర్తించి ఇల్లు పొందినట్టు ఆన్‌లైన్‌లో నమోదు చేసినా వారికి స్థలం ఇవ్వలేదు. వారందరికీ ఇప్పుడు ఊరట లభించనుంది. వైసీపీ హయాంలో స్థలాలు పొందని అర్హులకు కూటమి ప్రభుత్వం కొత్తగా ఇంటి స్థలం కేటాయించనుంది. పల్లెల్లో 3 సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇస్తారు. అదే స్థలం అందుబాటులో ఉండి ఇవ్వకపోతే అక్కడే గత ప్రభుత్వం ఇచ్చినట్టు పట్టణాల్లో సెంటు, పల్లెల్లో లబ్ధిదారులకు సెంటున్నర స్థలానికి పరిమితం చేస్తారు. గతంలో స్థలం లేకపోవడంతో గుర్తించిన లబ్ధిదారులకు కూడా ఇవ్వలేదు.



వారంతా ఇప్పుడు తెరపైకి వస్తున్నారు. అటువంటి వారికి కూటమి ప్రభుత్వం కొత్త పథకంలో స్థలాలు ఇవ్వనుంది.

**జిల్లాలో 47,362 మంది...** గత వైసీపీ ప్రభుత్వంలో జిల్లాలో జగనన్న కాలనీల్లో అర్హులుగా గుర్తించిన 47,362 మంది ఇళ్ల పట్టాలపై రెవెన్యూ అధికారులు గ్రామాల వారీగా కాలనీల్లో విచారణ చెయ్యనున్నారు. ఒకటి రెండు రోజుల్లో సర్వే కొలిక్కి రానుండడంతో అర్హులు, ఎవరు అనర్హులు ఎవరనేది తేలనుంది.

**క్షేత్రస్థాయి సర్వే ఇలా..** అధికారుల బృందం క్షేత్రస్థాయిలో జగనన్న లే అవుట్‌లో లబ్ధిదారుల జాబితా పరిశీలిస్తారు. ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుని నివాసం ఉంటున్న వారి వివరాలను సేకరిస్తారు. వివిధ స్థాయిలో నిర్మాణా లు ఉంటే వారి వివరాలను నమోదు చేసుకుం టారు. నిర్మాణం చేపట్టని లబ్ధిదారులను గుర్తిస్తారు. పల్లెల్లో సెంటున్నర స్థలం, పట్టణాల్లో సెంటు స్థలం సరిపోదని పక్కవారి స్థలాలను కొనుగోలు చేసి నిర్మిస్తే వారిని అనర్హులుగా పరిగణిస్తారు. అనర్హుల ను గుర్తించేందుకు 12 అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నారు. ఆదాయ పన్ను చెల్లింపులు, 10 ఎకరాలకు మించి పంట భూమి, నాలుగు చక్రాల వాహనం, ఇంతకు ముందే ప్రభుత్వ పరంగా ఇంటి స్థలం, ఇళ్లు పొందిన లబ్ధిదారులు అనర్హులు. ఇంటి పట్టా పొందిన లబ్ధిదారుకు మరో ఇంటి కరెంటు బిల్లు ఉన్నా అనర్హులవుతారు. ఇంటి స్థలం పొందిన వ్యక్తి ఇతర ప్రాంతాలకు వెళ్లడం (వలస), ఒకటికి మించి ఎక్కువ ప్లాట్ ఉన్నవారు. పట్టా పొంది అ మ్మిన వారి వివరాలను సేకరిస్తారు. ఇతర అంశాల ను కూడా పరిగణనలోకి తీసుకుని లబ్ధిదారుల అర్హత, అనర్హతలపై అధికారులు ఒక నిర్ణయం తీసుకుంటారు.

# 14 శాతం కమీషన్



భీమవరం : ప్రభుత్వం నాణ్యమైన మద్యం అమ్మకాలు సాగిస్తుండడంతో వినియోగం పెరిగింది. ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి తగ్గింది. మరోవైపు అక్రమ విక్రయాలపై ఎక్సైజ్ అధికారులు ఉక్కుపాదం మోపారు. లైసెన్స్‌దారులకు కమీషన్ రూపంలో ఊరట లభిస్తోంది. కాని, ప్రభుత్వ ఆదాయం పెద్దగా పెరగలేదు. ధరల తగ్గింపుతో ఆదాయాన్ని కోల్పోయింది. అయినా నాణ్యమైన బ్రాండ్‌లకే పెద్దపీట వేస్తోంది. మద్యం అమ్మకాలకు ఎగబడిన లైసెన్స్‌దారులకు కాస్త ఊరట లభించింది. వ్యాపారులకు 14 శాతం కమీషన్ లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. మద్యం ధరలను కాస్త పెంచి ఆ మొత్తాన్ని కమీషన్ రూపంలో వ్యాపారులకు అందిస్తోంది. ఫలితంగా లైసెన్స్‌దారులు కోలుకున్నారు. ప్రభు త్వం 20 శాతం కమీషన్ ఇస్తుందని దరఖాస్తు చేసుకున్న వ్యా పారులు మూడు నెలలపాటు పీకల్లోతు నష్టాల్లో కూరుకు పోయారు. కేవలం పది శాతం మాత్రమే కమీషన్ లభించింది. ప్రభుత్వం నోటిఫికేషన్‌లో పేర్కొన్న 20 శాతం కమీషన్ అమలు చేస్తే లైసెన్స్‌దారులకు 14శాతం మిగిలేది. పన్నుల రూపంలో ఆరు శాతం ప్రభుత్వానికి చెల్లించాల్సి వచ్చేది. వీటన్నింటినీ లెక్కలు వేసుకుని ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంది. లైసెన్స్‌దారులకు 14 శాతం కమీషన్ మిగిలేలా మద్యం ధరలను కాస్త పెంచింది. మద్యం ధరల విషయంలో ప్రభుత్వం ఆచితూచి అడుగులు వేసింది. చీప్ లిక్కర్ ధరను యతాతథంగా రూ.99 చొప్పున విక్రయిస్తు న్నారు. దీనిపై వ్యాపారులకు ఎటువంటి కమీషన్ లేదు. బీరు ధరలను కూడా పెంచలేదు. అయినా సరే ఇన్‌వాయిస్ ధరను తగ్గించి 14శాతం కమీషన్‌ను వర్తింపజేస్తున్నారు. ఇలా సామాన్యులు సేవించే చీప్ లిక్కర్, బీరు ధరలను పెంచలేదు. ఇతర బ్రాండ్ ధరలను క్వార్టర్‌పై పది రూపాయలు పెంచింది. ప్రభుత్వ నిర్ణయం వల్ల ఇటు మద్యం ప్రియులపైనా ధరల ప్రభావం పెద్దగా పడలేదు. మరోవైపు లైసెన్స్‌దారులు నష్టాల నుంచి కాస్త బయటపడ్డారు.

**కొంప ముంచిన పోటీ!..** గడచిన ఐదేళ్లపాటు ప్రభుత్వమే మద్యం అమ్మకాలు నిర్వ హించింది. నాసిరకం మద్యంతో జనం గగ్గోలుపెట్టారు. కూటమి ప్రభుత్వం తిరిగి ప్రైవేటు మద్యం విధానాన్ని అమలు చేశారు. దాంతో వ్యాపారులు ఎగబడ్డారు. ఒక షాపు దక్కించుకోవడానికి ఏకంగా రూ.50 లక్షల వరకు వెచ్చించారు. షాపుల అద్దె విషయంలో కూడా పోటీ పడ్డారు. ఎక్కువ అద్దె ఇచ్చిన వారికే షాపు లభించింది. ఒక్కో షాపు గరిష్ఠ అద్దె లక్ష రూపాయల వరకు ఉంది. మొత్తంపైన వ్యాపారుల్లో పోటీ పెట్టుబడి భారాన్ని పెంచింది. ప్రభుత్వం కమీషన్ పెంచినా సరే సంతృప్తి పడే పరిస్థితి లేకుండా పోయింది. ప్రభుత్వం 14శాతం పెంపు నిర్ణయం తీసుకోకుంటే మద్యం లైసెన్స్‌దారులకు పూర్తి నష్టమే.

**గత ప్రభుత్వం కంటే మద్యం ధర తక్కువే**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యం ధర తగ్గించింది. వైసీపీ హయాంలో రూ.260 ధర పలికే ఎంసి విస్కీ క్వార్టర్ ధర రూ. 190. ఇప్పుడు రూ.200లకు పెంచింది. గత ప్రభుత్వంతో పోలిస్తే క్వార్టర్ ధరపై 60 తక్కువ. చీప్ లిక్కర్ రూ.130 వరకు అమ్మకాలు సాగించేవారు. ఇప్పుడు నాణ్యత పెరిగింది. ధర రూ. 99కు తగ్గింది. ఇలా అన్ని రకాల బ్రాండ్‌ల ధర తగ్గించారు. ఇప్పుడు క్వార్టర్‌పై రూ. 10 పెంచినా సరే మద్యం ప్రియులపై పెద్దగా ప్రభావం చూపలేదు. వైసీపీ ప్రభుత్వం కంటే ధరలు తక్కువగానే ఉన్నాయి. మరోవైపు ప్రైవేటు లైసెన్స్‌దారులకు కమీషన్ పెరిగింది.

# జీబీఎస్ పనిపట్టేలా!

## ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో పది పడకలతో ప్రత్యేక వార్డు

## ఏడాది కాలంలో జిల్లాలో జీబీఎస్ కేసు ఒక్కటీ నమోదు కాలేదన్న వైద్యనిపుణులు

ఏలూరు : ఆందోళన కలిగిస్తోన్న గులియన్ బారే సిండ్రోమ్ (జీబీఎస్) వ్యాధి జాడలను ముందస్తుగా గుర్తించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఉమ్మడి కార్యాచరణను యుద్ధప్రాతి పదికన ప్రారంభించింది. జిల్లాలో వైద్య ఆరో గ్యశాఖ మూడు విభాగాలను నియంత్రించే డీఎంహెచ్‌వో, డీసీహెచ్‌ఎస్, డీఎంఈ జిల్లా అధికారుల పర్యవేక్షణలో క్షేత్రస్థాయి, జిల్లా స్థాయి నివారణ/నియంత్రణ/ అవ గాహన చర్యలను చేపట్టారు. అన్ని పీహెచ్‌సీల్లో సోమవారం నుంచి కీళ్ల నొప్పులు, అతిసార, చేతులు తిమ్మెర్లు, వంకర్లు రావడం, అకస్మాత్తుగా రక్త పోటు పెరగడం వంటి జీబీఎస్ అనుమానిత లక్ష ణాలతో ఆస్పత్రి ఓపీ విభాగాలకు వచ్చే రోగులు, ఆరేళ్ల లోపు పిల్లలపై నిశిత పరిశీలన చేయాలని డీఎం హెచ్‌వో డాక్టర్ మాలిని నేతృత్వం లో వైద్యాధికారులకు సూచనలు పంపారు. ఇదే క్రమంలో సంబంధిత రోగాలను పర్యవేక్షించే జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఇంటిగ్రేటెడ్ డిసీజెస్ సర్వైలెన్స్ ప్రోగ్రాం (ఐడీఎస్‌పీ) ఆధ్వర్యంలో నీటినాణ్యత పరీక్షలు, డయేరియా కేసుల తో పాటు, జీబీ ఎస్ అనుమా నిత లక్ష ణా లున్న వారి ని గుర్తిం చేందుకు ప్ర స్తుతం జరుగుతున్న ఎన్ సీడీ ఇంటింటా సర్వే సిబ్బందికే అద నపు బాధ్యతలు అప్పగించారు. ఇక విజయవాడ ప్రభుత్వ పాత ఆస్పత్రిలో జీబీఎస్ అనుమానిత లక్షణాలతో చేరిన చింతలపూడి మండలం యర్రగుంటపల్లికి చెందిన ఐదేళ్ల బాలిక ఆరోగ్యం మెరుగ్గా ఉందని వైద్యవర్గాలు తెలిపాయి. జిల్లాలో ఇంతవరకు జీబీఎస్ కేసు ఒక్క టీ నిర్ధారణ కానప్పటికీ ముందస్తు జాగ్రత్తలపై డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నారు. ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి అత్యవసర వైద్యవిభాగం (ఈఎండీ)లో పది పడకలతో జీబీఎస్ ప్రత్యేకవార్డును ప్రారంభించాలని సోమ వారం సాయంత్రం నిర్ణయం తీసుకున్నారు. ఇందులో ప్రతీ బెడ్‌కు వెంటిలేటర్, ఆక్సిజన్, తదితర సదుపాయాలను కల్పిస్తున్నట్టు ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.ఎస్.రాజు, జీబీఎస్ ప్రత్యేకవార్డు ఇన్ చార్జి డాక్టర్ సుధాకర్ వెల్లడించారు. ఈ ప్రత్యేక వార్డు మంగళవారం ప్రారంభమవుతుందన్నారు. కాగా ఆస్పత్రిలో ఇప్పటికే ఇతర రోగులతో బెడ్‌లు నిండిపోయి వార్డుల న్నీ కిక్కిరిసినట్టు తెలిసింది. అయినప్పటికీ జీబీఎస్ రోగుల కోసం ఒక వార్డును ప్రత్యే కించడానికి నిర్ణయం తీసుకున్నారు. జీబీఎస్ రోగుల కోసం వినియో గించేందుకు ప్రధాన మందు ఇమ్యునోగ్లోబిన్ ఇంజెక్షన్ల నిల్వలు సంతృప్తికరంగానే ఉన్న ట్టు వైద్యనిపుణులు వెల్లడించారు. జీబీఎస్ నిర్ధారణ అయిన రోగికి ఒక్కొక్కటి రూ.20 వేలు ఖరీదు చేసే ఇమ్యునోగ్లోబిన్ ఇంజెక్షన్ రోజుకి ఐదు చొప్పు న ఐదు రోజుల పాటు ఇవ్వాల్సి ఉంటుంది.

## శివరాత్రికి పటిష్ఠ ఏర్పాట్లు - ఎస్పీ మహేశ్వరరెడ్డి

జలుమూరు : శివరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీముఖలింగంలో పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్టు ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి తెలిపారు. ఈనెల 25 నుంచి జరుగనున్న శ్రీముఖలింగేశ్వర స్వామి శివరాత్రి మహెూత్సవ ఏర్పాట్లను ఆయన సోమవారం పరిశీలించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆలయ సిబ్బందికి సూచించారు. బారికేడ్లు, టెంట్లు వేయాలని, దర్శనాలు వేగవంతంగా పూర్తయ్యేందుకు అవసరమైన సూచనలు ఇచ్చారు. 26న మహా శివరాత్రి రోజున ఆలయంలో జరిగే పూజలకు సంబంధించిన ఏర్పాట్లు, చక్రతీర్థ స్నానాలకు వెళ్లే మార్గాలను పరిశీలించారు.

చక్రతీర్థ స్నానాలకు లక్షలాది మంది భక్తులు ఇతర రాష్ట్రాల నుంచి వస్తారని, ఆమేరకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. తాగునీరు. వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ఎస్పీ మహేశ్వర రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి డీఎస్పీ మూర్తి, సీఐ జె.శ్రీనివాసరావు, ఎస్ఐ అశోక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# 'పది'లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

### - విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త వరంగల్ సంచాలకులు సత్యనారాయణరెడ్డి

నస్పూర్ : రాబోయే పదోతరగతి పరీక్షల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలని విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త వరంగల్ సంచాలకులు సత్యనారాయణరెడ్డి అధికారులకు సూచించారు. జిల్లాలోని మండల విద్యాధి కారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపా ధ్యాయులతో నస్పూర్‌లో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆర్‌జేడీ సత్యనారాయణరెడ్డి మాట్లాడు తూ విద్యార్థులకు గుణాత్మక విద్యను అందిం చడానికి అమలు చేస్తున్న ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపీ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. కార్యక్రమాల అమ లుకు అందిస్తున్న నిధులు నిబంధనల ప్రకా రం ఖర్చు చేయాలని సూచించారు. టుడైస్ ప్లేస్‌లో పాఠశాలలో వసతుల వివరాలను నమోదు చేయాలని, పీజీఐలో జిల్లా, రాష్ట్ర ర్యాంక్‌లను మెరుగుపర్చడం కోసం చొరవ చూపాలన్నారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా పని చేయాలని ఆర్‌జేడీ సూచించారు. మార్చిలో జరిగే పదోతరగతి పరీక్షలకు హాజరైయ్యే విద్యార్థులు ప్రణాళికను రూపొందించుకుని వందశాతం ఫలితాలు సాధించే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. సమా వేశంలో ఇన్‌చార్జి జిల్లా విద్యాధికారిలలిత, పరీక్షల విభాగం సహాయ కమిషనర్ దామోదర్‌రావు, జిల్లా సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్లు చౌదరి యశోద, శ్రీనివాస్, సత్యనారాయణ మూర్తి, ఏఎస్‌సీ రాజ్‌కుమార్, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

**విద్యార్థులు ఒత్తిడికి లోనుకావద్దు..**

పదోతరగతి విద్యార్థులు ఒత్తిడికి లోనుకావద్దని, శ్రద్ధతో చదివి పరీక్షలు రాసి మంచిఫలితాలు సాధించాలని రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి యోగితారానా సూచించారు. విదార్థులకు ప్రేరణ కల్పించడానికి నస్పూర్ పట్టణం తీగల్ పహాడ్ జిల్లా పరిషత్ పాఠ శాల మంగళవారం టీసాట్ చానల్ ద్వారా సందేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా, ఆత్మవిశ్వాసంతో ముం దుకు వెళ్ళాలని సూచించారు. అంతకు ముందు పాఠశాల ను విద్యాశాఖ వరంగల్ ప్రాంతీయ సంయుక్తసంచాలకులు సత్యనారాయణరెడ్డి సందర్శించారు. విద్యార్థులతో మాట్లా డారు. మంచిగా చదివితే బంగారుభవిష్యత్ ఉంటుందని, ఉన్నతస్థాయికి ఎదిగే అవకాశం ఏర్పడుతుందని సత్యనారాయణ రెడ్డి సూచించారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యుడు రామన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 'ఉపాధి'లో పొలం బాటల అభివృద్ధి

### కాలిబాటలను దారులుగా మార్చేందుకు నిధుల కేటాయింపు - రైతుల పనులకూ ప్రాధాన్యం

వాంకిడి : జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో రైతుల పొలాల్లో బాటలను అభివృద్ధి చేసేందుకు గ్రామీణాభివృద్ధిశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. దీంతో అనేక సంవత్సరాలుగా పొలాల్లో రాకపోకలకు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తీరనున్నాయి. గతంలో నక్షా బాటలు, పూర్వ కాలం నుంచి బండ్ల బాటలు ఉన్న ప్రాంతాల్లో రహదారులను బాగుచేయగా.. తాజాగా రైతులకు ఉపయోగపడే పనులు చేపట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేస్తోంది. మార్చి నెలాఖరులోగా ఈ పనులను పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. వీటిలో జల సంరక్షణ పనులతో పాటు రైతులు తమ పొలాలలకు వెళ్లేందుకు ఉన్న కాలినడక బాటలను బాగు చేసేందుకు చర్యలు చేపట్టారు.

**కిలో మీటర్‌కు రూ. 10 లక్షలు**

రైతుల పొలాల మధ్య ఉన్న కాలిబాటలను దారులుగా మార్చేందుకు ఉపాధిహామీ పథకంలో కిలో మీటరుకు 10 లక్షలరూపాయల చొప్పున నిధులను కేటాయించనున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా ఆ నిధులను వెచ్చించేందుకు పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు జిల్లాలోని ఆసిఫాబాద్, సిర్పూర్(టీ) నియోజన వర్గాల్లో రైతుల అంగీకారం మేరకు పొలం బాట పనులు చేపట్టనున్నారు.

**రైతులకు ఉపయోగపడేలా..**

రైతులకు ఉపయోగపడేలా పశువుల షెడ్లు, అజోల్లా పెంపకం, వర్మీ కంపోస్టు తయారీ పనులు, జలనిధి ద్వారా చెక్‌డ్యాంల నిర్మాణం, ఇంకుడు గుంతలు, వ్యవసాయ బావులు, వర్షం నీటిని ఒడిసిపట్టే నిర్మాణాలు చేపట్టనున్నారు. పొలాల బాటలను బాగు చేయడానికి ప్రతీ నియోజకవర్గంలో ప్రత్యేక నిధులు వెచ్చించనున్నారు. తమ ఆవాసాల నుంచి పొలాలకు చేరుకునేందుకు రైతులు సరైన రహదారి లేక ఒడ్డు, గట్ల మధ్య నడిచి వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారు. ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, బోరు మోటార్లు, పైపులు తదితర సామగ్రిని పొలాల వద్దకు మోసుకెళ్లేందుకు అవస్థలు పడుతున్నారు. వర్షాకాలంలో వారి కష్టాలు వర్ణనాతీతం. ప్రభుత్వం పొలాలకు బాటలను బాగు చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయించడంతో రైతుల్లో హర్షం వ్యక్తం అవుతోంది.

# రక్షిత మంచినీటి సరఫరాకు చర్యలు చేపట్టాలి

కరీంనగర్ : స్వచ్ఛమైన రక్షిత మంచినీటిని సర ఫరా చేయడానికి బ్లీచింగ్, క్లోరినేషన్ ప్రక్రియ నిరంతరం చేపట్టాలని, ఉపరితల జలాశయాలను శుభ్ర పరచాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ అరుణశ్రీ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్‌లోని వివిధ డివిజన్‌లను సందర్శించి నీటి సరఫరా, పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణ, పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను పరిశీలించి అధికా రులకు పలు ఆదేశాలు జారీ చేశారు. హెలిపాడ్ ట్యాంక్, కృష్ణాన గర్, మల్కాపూర్, జంగాలపల్లి, న్యూ పోరట్‌పల్లి ప్రాంతాలలో పర్యటించారు. మురుగు నీటి కాలువలను, సీఎస్ఆర్ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. వెలగని వీధి దీపాలకు మరమ్మతు చేయించాలని ఆదేశించారు. అనంతరం 39వ డివిజన్ ప్రగతినగర్‌ను సందర్శించారు. పైప్‌లైన్ల ద్వారా నీటి సరఫరా జరుగుతున్నం దున ఇంధనం ఆదా చేయడానికి, నీటి వృధాను అరికట్టడానికి పవర్ బోర్ స్థానంలో చేతి పంపు అమర్చాలని ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, ఈఈ రామన్, ఎఈ తేజస్విని పాల్గొన్నారు.

**నీటి కొరత లేకుండా చూడాలి**

కార్పొరేషన్‌లో వేసవిలో నీటి కొరత రాకుండా చూడాలని, ప్రజల నుంచి ఫిర్యాదులు లేకుండా నీటి ఎద్దడిని తీర్చాలని నగరపాలక సంస్థ కమిషనర్ అరుణశ్రీ అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలో నీటి సరఫరా విభాగం, ఇంజనీరింగ్, రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కోటి



రూపాయల అంచనాతో వేసవి కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నామని, ప్రతీ ఇంటికి తగినంత నీటి సరఫరా జరిగే విధంగా చూడా లన్నారు. లీకేజీ ఉంటే యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు చేయాలని, పైప్ లైన్ల అవసరం ఉన్న ప్రాంతాలను గుర్తించాలన్నారు. నల్లా బకాయిలు పేరు కుపోయాయని, వసూలు చేయడానికి లైన్‌మెన్లు, బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టి రోజువారి లక్ష్యం ప్రకారం వసూలు చేయాల న్నారు. కార్పొరేషన్‌లో వంద శాతం ఇంటి పన్ను బకాయిలు వసూలు చేయాలని సూచించారు. ఆమె మాట్లాడుతూ పన్నులు చెల్లించని వారికి ఇప్పటికే రెడ్ నోటీసులు జారీ చేశామని, అందులో కొందరు పన్నులు చెల్లించారని చెప్పారు. క్షేత్రస్థాయిలో పన్నులు కట్టించే విధంగా అధికారులు ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. ప్రజలు పన్ను చెల్లించి నగరాభివృద్ధికి సహక రించాలని కోరారు. డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, రెవెన్యూ అధికారి ఆంజనేయులు, ఆర్ఐ శంకర్‌రావు, ఈఈ రామన్, డీఈలు హన్మంత్‌నాయక్, శాంతిస్వరూప, షాబాద్, జమీల్, ఏఈలు, పాల్గొన్నారు.

# రైతులపై బీఆర్ఎస్ మొసలి కన్నీరు..



ఎల్లారెడ్డిపేట : కాళేశ్వరం ప్రాజెక్ట్ నీరు వాడుకోకుండా ఎల్లంపల్లి, శ్రీరాంసాగర్ నీటిని 9వ ప్యాకేజీ కాల్వద్వారా రైతులకు అందిస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. దీన్ని స్వాగతించాల్సింది పోయి బీఆర్ఎస్ రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తోందని ఆరోపించారు. ఎల్లారెడ్డిపేట మం డలం అల్మాస్‌పూర్ గ్రామ శివారులోని 9వ ప్యాకేజీ కాల్వకు సరఫరా అవుతున్న నీటిని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్‌పర్సన్ సబేరాబేగంలతో కలిసి ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఎగువ ప్రాంత రైతులకు సాగు నీరందించే 9వ ప్యాకేజీ కాల్వ పనులను పూర్తిచేయడంలో కేటీఆర్ విఫలమయ్యారన్నారు. కొండపోచమ్మ, మల్లన్నసాగర్‌లకు నీటిని తరలించుకుపోయిన ఎందుకు పట్టించుకోలేరని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా మేడిగడ్డ వద్ద కుంగిపోయి సుందిళ్ల, అన్నారం బ్యారేజీల్లో వరద నీటిని నిల్వచేస్తే ప్రమాదం పొంచి ఉంటుందని నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారులు ఆదేశిస్తే గేట్లు ఎత్తి వేయడం వల్ల నీరంతా సముద్రంలో కలిసిపోయింద న్నారు. గత బీఆర్ఎస్ కాళేశ్వరం నీటితో 1.30లక్షల మెట్రిక్ టన్ను ల వరి ధాన్యం పండితే గొప్పలు చెప్పుకున్నారన్నారు. కుంగిపోయిన కాళేశ్వరం నీటిని వాడుకోకుండానే నాటి కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టల ద్వారా సాగు నీటిని అందించి 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు పండించారన్నారు.

సాగు నీటిని తీసుకువచ్చినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలకు క్షీరాభిషేకం చేయాలని సూచించారు. మల్కపేట నుంచి సింగసముద్రం చెరువు వరకు కాల్వ ద్వారా నీటిని అందిం చామని రానున్న రోజుల్లో ఎత్తిపోతలతో ఎగువ మానేరు జలాశయా న్ని నింపుతామని ఆది శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు నర్సయ్య, లక్ష్మారెడ్డి, గౌస్, రాంరెడ్డి, రాజయ్య, బాలయ్య, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, బాబు, బుచ్చాగౌడ్, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, అంజయ్య, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద రైసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు.

మల్కాజిగిరి,ఫిబ్రవరి19,(ప్రజా కలం ప్రతినిధి)

చత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి ను పురస్కరించుకొని వివేకానంద రెసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో మల్కాజిగిరి నియోజకవర్గం,గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని



వీధి నెంబర్ 28 లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.వివేకానంద రైసింగ్ సొసైటీ ప్రతినిధులు చత్రపతి శివాజీ చిత్రపటానికి వివేకానంద రైసింగ్ సొసైటీ పూలమాలల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వివేకానంద రైసింగ్ సొసైటీ అధ్యక్షుడు కుమ్మరి రాజు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ ప్రజలకు ఇచ్చిన సందేశం అన్నిటికంటే ముందు దేశం తరువాత గురువు,తర్వాత తల్లిదండ్రులు, తరువాత పరమేశ్వరుడు,కనక ముందు తన గురించి కాదు దేశం గురించి ఆలోచించాలని చెప్పిన గొప్ప యోధుడు శివాజీ మహారాజ్,అంతేకాకుండా భారతదేశంలో సతి సహగమనం పేరుతో మహిళలపై జరుగుతున్న అరాచకాన్ని అడ్డుకొని మహిళల చేత అన్నయ్య అని పిలవబడ్డ గొప్ప వ్యక్తి చత్రపతి శివాజీ మహారాజ్ అని,శివాజీ మహారాజ్ లాంటి ఎంతో మంది త్యాగఫలమే మనం ప్రజలం అనుభవిస్తున్న, స్వేచ్ఛ, స్వాతంత్రం,అలాంటి మహనీయులను గుర్తు చేసుకోవడంహొహొమన బాధ్యత అని అన్నారు.కార్యక్రమంలో మహమ్మద్ రషీద్,పవన్, జగదీష్, లచ్చయ్య, బబ్బి , మల్లేష్ , తదితరులు పాల్గొన్నారు.

## మొక్క ఉపేందర్ కు సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ పురస్కారం - 2025

### అందించిన ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ హైదరాబాద్- తెలంగాణ ఫౌండర్ ఆలూరి విల్సన్.

హైదరాబాద్, ఫిబ్రవరి 19
(ప్రజా కలం ప్రతినిధి)

హైదరాబాద్ లోని శ్రీ త్యాగరాయగానసభ శ్రీ కలా సుబ్బారావు హాల్లో మంగళవారం సాయంకాలం జ్యోతి ఆర్ట్స్ ఫౌండేషన్ గోదారి గట్టు మీద రామచిలకవే సంగీత విభావరిలో వచ్చిన సినీ హీరో చింతకుంట మాణిక్ రావు, సూపరింటెండెంట్ సీనియర్ సివిల్ కోర్ట్ పీవీపీ అంజని కుమారి, కన్వీనర్ కాశీ విశ్వనాథ్, డాక్టర్ ఆలూరి విల్సన్ జ్యోతి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, గణపతి స్తోత్రంతో ప్రారంభించి, సినీ ఫిలిం గీతాలు ఆలపించారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో సోషల్ సర్వీస్ లో విశేష సేవలు అందిస్తున్న మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ దివ్యాంగుల కాలనీకి చెందిన మొక్క ఉపేందర్ కు గౌరవ డాక్టరేట్ పురస్కారం ఆ సంస్థ గౌరవ సలహాదారు బోర్డు సభ్యులు, డాక్టర్ పి వి పి అంజని కుమారి, ఫౌండర్ చైర్మన్ బోర్డు సభ్యులు డాక్టర్ ఆలూరి విల్సన్ చేతుల మీదుగా అందుకోడం జరిగింది. ఉ



పేందర్ సమాజంలో విశేష సేవలు అందిస్తున్నట్లు మా సంస్థ గుర్తించడం జరిగిందని, ఈ సందర్భంగ 2025 సంవత్సరానికి గాను డాక్టరేట్ అవార్డు అందించడం జరిగిందని ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ హైదరాబాద్ ఫౌండర్ డాక్టర్ ఆలూరు విల్సన్, ఆ సంస్థ యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో గాన సరస్వతి, స్వర కౌముది, సుస్వరం జ్యోతి, బహుళ గాయని జ్యోతి ఆర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షురాలు రావుల దేవి జ్యోతి, తెలుగు, హిందీ సినీ సంగీత విభావరిని సమర్పించారు. ముఖ్య అతిథులుగా సినీ హీరో చింతకుంట మాణిక్ రావు, సీనియర్ సివిల్ కోర్ట్ హైదరాబాద్ సూపర్డెంట్ పీవీపీ అంజనీ కుమారి, డాక్టర్ ఆలూర విల్సన్, డాక్టర్ ఇందిర లక్ష్మి అనురాధ ఆనంది యాదగిరి వాసుదేవ రెడ్డి కృష్ణ ప్రసాద్ రవి కిరణ్ వారి గానామృతాన్ని వినిపించారు. ఈ కార్యక్రమానికి శ్రీపతి అచ్యుత వ్యాఖ్యానించారు. భవదీయులు శ్రీనివాస నాయుడు, సెగ్గెం కొమరెల్లి ఈ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ పొందిన మొక్క ఉపేందర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మొక్క మాట్లాడుతూ.. నాకింతటి గౌరవ డాక్టరేట్ పురస్కార సత్కారాన్ని అందించిన ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ హైదరాబాద్ వారికి కృతజ్ఞతలు తెలుపుతూ.. సమాజంలోని సమస్యలపై సామాజిక అభివృద్ధి పై సమాజంపై తన బాధ్యతను ఇంకా పెంచారని, తాను ఈ స్థాయిలో ఉన్నానంటే నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులతో పాటు నా చుట్టూ ఉన్న సమాజమే నన్ను ముందుకు తీసుకెళ్ళిందని అందుకు వారు ఇచ్చిన గౌరవ డాక్టరేట్ ఒక నిదర్శనం అన్నారు.

## మంద జ్యోతిని భారీ మెజారిటీతో గెలిపించాలి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి19:

ఉమ్మడి ఆదిలాబాద్ కరీంనగర్ మెదక్ నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆర్మూర్ పట్టణ కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. 19-02-2025 నాడు ధర్మ సమాజ్ పార్టీ అధినేత డా.విశారదన్ మహారాజ్ ముఖ్య అధితిగా హాజరైనరు ఈ కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జి రాష్ట్ర కార్యదర్శి




సుమన్,రాష్ట్ర నాయకులు ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి ప్రేమ్ మహరాజ్, జిల్లా అధ్యక్షులు సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికల్లో ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి " శ్రీమతి మంద జ్యోతి అయిన ఒక దళిత ఆడబిడ్డ ను కోట్ల రూపాయలు ఉన్న అగ్రవర్ణ పార్టీల అభ్యర్థులకు అభిముఖంగా పోటీలో నిలపడం జరిగింది అని చదువుకున్న విద్యావంతులు ఆలోచించి అమ్ముడుపోకుండా కాంగ్రెస్, బిజెపి పార్టీలు ప్రతి సారి ఎన్నికల సమయంలో అగ్రకులాల అభ్యర్థులకు టికెట్లు ఇచ్చి 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలకు టికెట్లు ఇవ్వకుండా కేవలం ఓటర్లుగా మారుస్తున్నారని మీకు ఈ పట్టభద్రుల నియోజకవర్గంలో ఏ ఒక్క బీసీ గాని ఎస్సీ, ఎస్టీ గాని కనబడలేదా? ఈ పార్టీలు బిసి, ఎస్సి ,ఎస్టి లను మోసం చేస్తూనే ఉంటాయని ధ్వజమెత్తారు ప్రస్తుతం జరుగుతున్న పోటీ కోటీశ్వరుల కి సామాన్యులైన మంద జ్యోతి కి జరుగుతున్న ఎన్నిక కాబట్టి వేల కోట్ల అధిపతులని మట్టిగరిపించి మంద జ్యోతి గారిని శాసనమండలికి ఎంపిక చేస్తే పట్టభద్రుల నిరుద్యోగ సమస్య, విద్య వైద్యం ఉపాధి భూమి ఇల్లు అనే అంశాల మీద శాసనమండలిలో ప్రజల పక్షమై గొంతు విప్పి ప్రభుత్వంపై పోరాడుతారూ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి సుమన్ ,మరో రాష్ట్ర నాయకులు ప్రేమ్ మహరాజ్, కమిటీ సభ్యులు ప్రశాంత్, విష్ణువర్ధన్, హనోక్, మైపాల్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీని యువత ఆదర్శంగా తీసుకోవాలి




మల్కాజిగిరి, ఫిబ్రవరి19(ప్రజా కలం ప్రతినిధి)

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను నాచారం లో ఘనంగా నిర్వహించారు. నాచారం బిజెపి డివిజన్ అధ్యక్షులు కొమ్మగల్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఆయన సేవలను కొనియాడుతూ మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఆయన ధైర్య సాహసాలు యువతకు ఆదర్శం అని వారు చూపిన మార్గంలో నడవాలి అన్నారు.ఈ కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు ప్రకాష్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యులు అభిషేక్ గౌడ్,చంద్రమౌళి,పాదం వెంకటేష్,అమర్ నాథ్, రవికాంత్,మంజుల వాణి, వెంకట్ నాయక్,ఓవి గౌడ్, ఉదయ్ కిరణ్ రెడ్డి,నవీన్ గౌడ్, సాయి గౌడ్,దర్శనల వెంకటేశ్వర్లు,ప్రతాప్ రెడ్డి, బాల కృష్ణ,వరలక్ష్మి,కల్పనా, నిత్య,పార్వతి,అరుణ,కృష్ణ గౌడ్, ప్రవీణ్,శేఖర్,వెంకటేష్, భాస్కర్,నవీన్ చింటూ,రాజు, కుశల్ వంశీ,మధు,రామ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## హత్య చేసి తప్పించుకొని తిరుగుతున్న నిందితుడు రిమాండ్ కి తరలింపు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 19:

ఇందుములంగా తెలియజేయునది ఏమనగా తేదీ 22-01-2025 రోజున ఏర్గట్ల పిఎస్ నందు కొండ అనూష దరకస్తూ చేసినది ఏమనగా తేదీ: 21-01-2025.రోజున నాగేంద్రనగర్ విలేజ్ కి చెందిన ఆశవర్కర్ ఐనా తన తల్లి కొండ లక్ష్మి కనిపించుట లేదు దరకస్తూ చేయగా కేసు నమోదు చేసిన పోలీసు వారు దర్యాప్తు చేయగా పొన్కల్ గ్రామం, మామడ మండలం ,నిర్మల్ జిల్లా కి చెందిన మేస్త్రి పని చేసుకునే కుంచపు వెంకటేష్ కి కొండ లక్ష్మి తో పరిచయం ఏర్పడింది అని, నిందితుడు తేదీ: 21-01-2025రోజున లక్ష్మి కి మాయమాటలు చెప్పి మమడ పిలుచుకొని అక్కడి నుండి దిమ్మదుర్తి -నల్దుర్తి రోడ్ లో వున్న అడవిలో హత్య చేసి తప్పించుకొని తిరుగుతున్న కుంచపు వెంకటేష్ ను బుధవారం పొన్నం. సత్యనారాయణ సిఐ ఆఫ్ పోలీస్ భీంగల్ సర్కిల్ మరియు బి.రాము ఎస్ఐ గార్లు పట్టుకొని విచారణ జరిపి నిందితుడు కుంచపు వెంకటేష్ ను రిమాండ్ కి తరలించనైనది .




## ఆస్తి పన్ను వసూలు అంతంతే!

సూర్యాపేట : పట్టణ వాసులు చెల్లించే పన్నులే మునిసిపాలిటీకి ప్రధాన వనరు. ఆస్తిపన్ను, భవన నిర్మాణ, లేఅవుట్ అనుమతులు, నల్లా చార్జీలు, ట్రేడ్ లైసెన్స, మునిసిపల్ ఆస్తుల అద్దెలు తదితర రూపాల్లో మునిసిపాలి టీకి ఆదాయం సమకూరుతుంది. వీటి లో ఆస్తి పన్నుదే ప్రధాన వాటా. నిర్మాణ అనుమతుల పేరుతో ఏడాది పొడవునా ఆదాయం లభిస్తుండగా, ఆస్తి పన్నును మాత్రం ఆర్థిక సంవత్సరం ముగింపు నాటికి వందశాతం వసూలు లక్ష్యంగా మునిసిపల్ యంత్రాంగాలు కృషి చేస్తుంటాయి. అయితే 2024-25 ఆర్థిక సంవత్సరం మరో 40 రోజుల్లో ముగియనుండగా, జిల్లాలోని సూర్యాపే ట, కోదాడ, హుజూర్నగర్, తిరుమ లగిరి, నేరేడుచర్ల మునిసిపాలిటీల్లో ఆస్తిపన్ను వసూలు అంతం త మాత్రం గానే ఉన్నాయి.. జిల్లాలో పన్ను డిమాండ్ రూ.28.77కోట్లు ఉండగా, ఇప్పటి వరకు కేవలం రూ.15.54కోట్లు (54.01 శాతం) మాత్రమే వసూల య్యాయి. ఆస్తి పన్ను వసూళ్లకు పాత బకాయిలు ప్రధాన అవరోధంగా మారుతున్నట్లు మునిసిపల్ సిబ్బంది పేర్కొంటున్నారు. గత ఏడాది సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో నూరుశాతాన్ని దాటి రికార్డు స్థాయిలో పన్నులు




వసూలు చేశారు. అయితే మిగతా మున్సిపాలిటీల్లో మాత్రం అంత ఆశాజనకంగా వసూళ్లు కాలేదు. ఈసారి అనుకున్న లక్ష్యాన్ని పూర్తి చేయాలని అధికారులు ముందుకువెళుతున్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలు గడువు సమీపిస్తున్న సమయంలో ప్రభుత్వం వడ్డీ మాఫీ ప్రకటిస్తుందని, ఆ సమయంలో పన్నులు చెల్లించేందుకు ఆసక్తి చూపుతున్నారు. అయితే అధికారులు మాత్రం ముందు నుంచే పన్నుల వసూళ్లపై దృష్టి సారించారు. ఇప్పటికే పన్నులు చెల్లించని దుకాణాలను సీజ్ చేశారు. సూర్యాపేట మునిసిపాలిటీలో ఇప్పటి వరకు 54.30శాతం మేర పన్ను వసూలు పూర్తయింది. కోదాడలో 55.70, తిరుమలగిరిలో 51.20 శాతం పన్ను లు వసూలయ్యాయి. జిల్లాలో నేరేడుచర్ల 75.73శాతం పన్ను వసూలులో ముందుండగా, హుజూర్నగర్లో కేవలం 39.03శాతంతో చివరి స్థానంలో నిలిచింది.

**పన్నుల వసూళ్ల కోసం ప్రచారం:** సూర్యాపేట మునిసిపాలిటీ అధికారులు ఇంటి పన్నుల వసూళ్లను ముమ్మరం చేశారు. ఇంటి పన్నులతో పాటు వాణిజ్య సముదాయాలు, సెమీ వాణిజ్య సముదాయాలకు పన్నులు చెల్లించాలని విస్తృత ప్రచారం చేపట్టారు. ముఖ్యంగా ఆస్తి, నాలా పన్ను, ట్రేడ్ లైసెన్స, ఇతర పన్నులు వసూలు చేయాల్సి ఉంటుంది. సూర్యాపేటలో ప్రత్యేకంగా వాహనాన్ని వినియోగిస్తూ అధికారులు ప్రచారం చేస్తున్నారు. జిల్లాలోని ఐదు మునిసిపాలిటీలకు కలిపి 30 బృందాలు ఈ ప్రచారం నిర్వహిస్తున్నారు. అదేవిధంగా అన్ని మునిసిపాలిటీల్లో మునిసిపల్ అధికారులు వాహనాల్లో తిరుగుతూ పన్నులు చెల్లించకుంటే ఆస్తులు జప్తు చేస్తామని హెచ్చరిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం పలు సర్వేలు, పథకాలకు అర్హులను గుర్తించేలా మునిసిపల్ సిబ్బం దిని నియమించింది. జ్వర సర్వేతో పాటు ఇతర పనుల సర్వేలను చేపట్టడం తో వసూళ్లలో వేగం పుంజుకోలేదు. గతంలో ఆర్థిక సంవత్సరం చివరి నెలలో మాత్రమే వసూళ్లు చేస్తూ లక్ష్యం మాత్రం పూర్తి చేయలేకపోయేవారు. గతానికి భిన్నంగా ఈ ఏడాది డిసెంబరు, జనవరి నెల నుంచే వసూళ్లు ప్రారంభించారు. 30మందితో కూడిన బృందంలో బిల్ కలెక్టర్లు, ఒక ఆర్ఐ, ముగ్గురు జూనియర్ అసిస్టెంట్లు, వీరితో పాటు మున్సిపల్ సిబ్బంది, జవాన్లు పన్ను వసూళ్లు చేస్తున్నారు. ఇతర పండుగల సెలవు దినాల్లో కూడా పన్నులు చెల్లించేలా ప్రజల సౌకర్థాం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు కూడా ఏర్పాటు చేశారు.

## కిడ్నీ రాకెట్ నిందితుడు విదేశాలకు జంప్?

హైదరాబాద్ : సంచలనంగా మారిన కిడ్నీ రాకెట్ కేసులో ప్రధాననిందితుడు విదేశాలకు పారిపోయాడా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు పవన్ అలియాస్ లియోన్ ఉరఫ్ కిషోర్.. విదేశాలకు వెళ్లిపోయి ఉంటారని అనుమానిస్తున్నారు. మూడు వారాలుగా అతడి ఆచూకీ లభించకపోవటంతో అతను విదేశాలకు పరారై ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సరూర్ నగర్ పోలీసులు తాజాగా లుకౌట్ సర్క్యులర్ ను జారీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా పేదలకు డబ్బులు ఆశ చూపించి.. కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు చేయించటంలో పవన్ కీలక సూత్రధారిగా పోలీసులు భావిస్తున్నారు. పేదల్ని కిడ్నీ ఇచ్చేలా ఒప్పించటం.. కిడ్నీ అవసరమైన వారిని గుర్తించటం.. ఆపరేషన్లు చేసేందుకు అవసరమైన వైద్యుల్ని ఇతర రాష్ట్రాల నుంచి తెప్పించటం.. సరూర్ నగర్ లోని అలకానంద ఆసుపత్రిలో ఆపరేషన్లు చేయించటం లాంటి అన్ని అంశాలకు ఇతడే కీలకసూత్రధారిగా భావిస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ కేసుకు సంబంధించి రెండు కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. అందులో ఒకటి మధ్యవర్తిగా వ్యవహరించిన విశాఖకు చెందిన లక్ష్మణ్ ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఇతడే హైదరాబాద్ కు చెందిన డాక్టర్ అవినాశ్ ను సంప్రదించి.. కిడ్నీ ఆపరేషన్లు చేసేలా ఒప్పించాడు. అనంతరం 2023 ఏప్రిల్నుంచి 2024 జూన్ వరకు సైదాబాద్ లోని జనని ఆసుపత్రిలో నలభై వరకు ఆపరేషన్లు నిర్వహించారు. ఇదే సమయంలో డాక్టర్ అవినాశ్ కు పవన్ పరిచయమయ్యాడు. జనని ఆసుపత్రిని మూసేసిన తర్వాత అలకనంద ఆసుపత్రి ఎండీ సుమంత్ ను ఆపరేషన్లు చేసేలా డీల్ కుదిర్చాడు. ఇక్కడే ఇరవైకు పైగా ఆపరేషన్లు.. అరుణ ఆసుపత్రిలో నాలుగు.. మరో ఆసుపత్రిలో పదికి పైగా ఆపరేషన్లు చేయటం



ద్వారా ఒక్క హైదరాబాద్ సిటీలోనే తొంభై వరకు ఆపరేషన్లు చేయించినట్లుగా గుర్తించారు. మొత్తంగా కిడ్నీరాకెట్ కేసు విచారణలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. విదేశాలకు పారిపోయినట్లుగా భావిస్తున్న పవన్ (లియోన్) ఆచూకీ లభిస్తే ఈ కేసులో పెద్ద బ్రేక్ త్రూ అయినట్లు అవుతుందని చెబుతున్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

వలిగొండ ఫిబ్రవరి 19 ప్రజాకలం:

ఛత్రపతీ శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను వలిగొండ మండలంలోని నాగారం గ్రామంలో మొట్ట మొదటిసారిగా శివాజీ జయంతి



శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వరాజ్యం కోసం,ధర్మస్థాపన కోసం తన ఎంతో పోరాటం చేశారని, మొఘులులను,ఎంతో మంత్రి కరుడుగట్టిన రాజుల్ని సైతం ఎదిరించి మట్టికరిపించారు. అంతే కాకుండా దేశం కోసం ప్రాణాలు సైతం అర్పించాలని కూడా మంచి సందేశాన్ని ప్రజలకు ఇచ్చారనీ వారన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం గ్రామ యువకులు గొల్ల నాగరాజు రేఖ వేణు,బర్ల వంశీ,మైసొల్ల శివ,పునబోయిన మచ్చి, ఆత్మకూరి మహేష్,యాదయ్య,గొల్ల నాగరాజు,నీలం యశ్వంత్, పోలు భాను,జూకంటి మహేష్, తుర్కపల్లి రాజు,గొల్ల ప్రసాద్, ఆలకుంట్ల శ్రావణ్,గుంజ సంపత్,మందుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## కరాటే విజేతలను సన్మానించిన: మాజీ సర్పంచ్ కొమ్మిడి శకుంతల ప్రభాకర్ రెడ్డి

అడ్డగూడూరు/ఫిబ్రవరి 19(ప్రజాకలం ప్రతినిధి)

అడ్డగూడూర్ మండలం లోని చౌళ్ళరామారం గ్రామానికి చెందిన ఉన్నత పాఠశాల విద్యార్థినులు T సంకీర్తన, U. శ్రీవల్లి, T. శైలజలు భువనగిరిలో స్టాండర్డ్ శిటొర్యు ఆధ్వర్యంలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలను పాఠశాల ఆవరణలో శాలువలతో సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ సర్పంచ్ కొమ్మిడి శకుంతల ప్రభాకర్ రెడ్డి ,మాజీ ఎంపీపీ దర్శణాల అంజయ్య, వారితోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మాజీ వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

భూదాన్ పోచంపల్లిబీ ఫిబ్రవరి 19,( ప్రజా కలం ప్రతినిధి)

పురపాలక కేంద్రంలోని శివాజీ మహారాజ్ యూత్ అస్సోసియేషన్ వారి ఆధ్వర్యంలో వీర శివాజీ మహారాజ్ జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించి



ప్రజలకు పండ్ల పంపిణి చేయడం జరిగింది. ఇందులో ఉత్సవ కమిటీ సహాయ కార్యదర్శి గొలనుకొండ ప్రభాకర్, ప్రచార కార్యదర్శి బేతి నిఖిల్, కార్యవర్గ సభ్యులు ఆడేపు అరవింద్ నేత,రజినీకాంత్, వంగూరి సిద్దు, పొట్టబత్తిని సాయినాథ్,సీతా మణికంఠ,గొట్టిముక్కల నరేందర్. సీత చక్రపాణి ,చిక్క కృష్ణ,డబ్బికారి సాయిష్, గంజి బసవలింగం, మేకల చొక్కారెడ్డి, యువత మూటపురం రవి, గంగాపురం శ్రావణ్ , బడుగు శ్రీకాంత్ ,మల్లేష్ , పాల్గొన్నారు.

## శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

శామీర్ పేట / ఫిబ్రవరి 19 ( ప్రజా కలం ప్రతినిధి ) :



శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద ఘనంగా అన్నదానం చేపట్టారు. బుధవారం శామీర్ పేట మండలం తూంకుంట మున్సిపల్ ఉప్పర్ పల్లి పరిధిలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. వివిధ గ్రామాల భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

## ఉమ్మడి మండలం లో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

శామీర్ పేట / ఫిబ్రవరి 19 ( ప్రజా కలం ప్రతినిధి ) :

చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఉమ్మడి మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉమ్మడి శామీర్ పేట మండలంలోని వివిధ గ్రామాలలో శివాజీ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన ధైర్య సాహసాలను గుర్తు చేసుకున్నారు. శివాజీ మహారాజ్ కీ జై అంటూ నినాదాలు చేశారు. ఆనాడు ఆయన చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల యువకులు, వివిధ పార్టీల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.





## సంక్షేమ సంఘాలు అభివృద్ధికి వారధులుగా నిలవాలి:ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

126–జగద్గిరిగుట్ట డివిజన్ షిర్డీహిల్స్ కాలనీ నూతన సంక్షేమ సంఘం అధ్యక్షులు బండ మహేందర్, కోశాధికారి కె.వినోద్ యాదవ్ లు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ...సంక్షేమ సంఘాలు ప్రజా ప్రతినిధులకు, కాలనీవాసులకు నిత్యం అందుబాటులో ఉండి అభివృద్ధికి వారధులుగా నిలవాలన్నారు.

ఈకార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామీ దేవస్థానం మాజీ ఛైర్మన్ వేణుయాదవ్, బస్తీ వాసులు నగేష్, పోచయ్య, స్వామీదాస్, గోపాల్, విజయ్, విష్ణు, అనిల్, రాజు, బాబు నాయక్, వీరారెడ్డి, లక్ష్మా రెడ్డి, సుందర్, కిషోర్, సాయి, జీవన్, నరేందర్ బండ, భాస్కర్, పవన్, రామకృష్ణ పాల్గొన్నారు.



## చత్రపతి శివాజీ ఆశయ సాధన కోసం కృషి చేయాలి:పీసరి కృష్ణారెడ్డి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ లో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు పాల్గొని పూలమాల వేసి నివాళులు మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి అర్పించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత మహారాజు ఛత్రపతి శివాజీని వారి కుటుంబం తల్లి జిజియమాత, కుమారుడు షంబాజీ, కోడలు ధర్మరక్షణ విషయంలో పోరాడి ప్రాణాలు కూడా అర్పించిన వారి ఘనమైన పటిమను స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజుల్లో దేశానికి సనాతన దర్మానికి ఎలాంటి ఆపద వచ్చిన ముందుండి పోరాడి ధర్మాన్ని రక్షించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో గోనె మల్లారెడ్డి, డి ప్రభాకర్ రెడ్డి, ఆర్ నర్సింహాచారి, ఆర్ఎస్ఎస్ ఖండ కార్యవాహ్ బీ.లక్ష్మారెడ్డి, ఎన్. శ్రీపాల్ రెడ్డి, నల్ల రాజిరెడ్డి, గడీల రవీందర్ ముదిరాజ్, చింత రాము ముదిరాజ్, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రేమించి పెళ్లి చేసుకున్న యువత

గొల్లపెల్లి ఫిబ్రవరి 19 గొల్లపెల్లి ప్రజాకలం

మండలంలోని గొల్లపెల్లి మండలం లోతునూర్ గ్రామానికి చెందిన కాళ్ళ పోషయ్య , పెగడపెల్లి మండలం బతికెపెల్లి గ్రామానికి చెందిన పండ్ల సంధ్య అను వారు గత నాలుగు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. వీరి ప్రేమకు పెళ్లి పెద్దలు అడ్డు చెప్పడంతో వారు వెల్గటూర్ మండలం కిషన్రపేట లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో పెళ్లి చేసుకున్నారు. అనంతరం గొల్లపెల్లి పోలీసులను ఆశ్రయించగా వారూ అమ్మాయి తల్లి తండ్రులను పిలిపించి మాట్లాడారు .వారూ ససేమిరా అనడంతో వాళ్లకు బద్రత అందిస్తామని తెలిపారు






## శ్రీ శ్రీ బ్రహ్మ సుత్ర పార్వతీ సమేత రాజరాజేశ్వరుడి 2వ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

ప్రజాకలం/ మేడ్చల్ జిల్లా (ప్రతినిధి)

మేడ్చల్ జిల్లా పరిధిలోని అత్వెల్లి గ్రామంలో శ్రీ శ్రీ బ్రహ్మాసుత్ర పార్వతి సమేత రాజ రాజేశ్వరుడి దేవస్థానం నిర్మాణధర్మకర్త రొయ్యపల్లి సరిత–మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ రాజ రాజేశ్వరుడి 2వ వార్షికోత్సవంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పిఠాధిపతి శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య విద్యారణ్య భారతి మహాస్వామి దీవెనలు పొందారు. వేద పండితుల ఆశీర్వచనల మధ్య స్వామి వారి ఆశీస్సులు స్వీకరించారు. ఈసందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ శ్రీ బ్రహ్మాసుత్ర పార్వతీ సమేత రాజరాజేశ్వరుడి వార్షికోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేవస్థాన నిర్మాణ ధర్మకర్త రొయ్యపల్లి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో చాలా మంచి గొప్ప దైవకార్యం ఏర్పాటు చేశారని కొనియాడారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, నారెడ్డి కొండల్ రెడ్డి, విభూది యాదగిరి, రాఘవేందర్ గౌడ్, దేవరాజ్, చాపరాజు, శ్రవణ్ గుప్తా, రేగు రాజు, వరదారెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బాల మల్లేష్, బుచ్చిరెడ్డి, శివకుమార్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, జిమ్మి దేవేందర్, కృష్ణయాదవ్, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (RTA) మెంబర్ గా, భీమిడి జైపాల్ రెడ్డి నియమితులైన సందర్బంగా శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (RTA) మెంబర్ గా, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి నియమితులైన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం భీమిడి జైపాల్ రెడ్డికి హన్మంతన్న శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పదవి రావడానికి భీమిడి జైపాల్ రెడ్డికి సహకరించిన హన్మంతన్నకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో శ్రీ సీతారామ స్వామి దేవస్థానం చైర్మన్ పేండం లక్ష్మి నారాయణ (నాని), ధర్మకర్తలు భీమిడి సంజీవ రెడ్డి (కొండల్ రెడ్డి), గుడిసెనీ హరికృష్ణ, తూంకుంట జగదీశ్ గౌడ్, అల్వాల్ సొసైటీ మాజీ డైరెక్టర్ మొగుళ్ళ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు జాఫర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వజ్జల శేశాంత్(బన్నీ), యూత్ నాయకులు భీమిడి బాల్ రెడ్డి, సందీప్ రెడ్డి, ప్రదీప్, వెంకటేశ్, భాను చందర్, భరత్ పాల్గొన్నారు.




## ఇంటర్ విద్యార్థినీలు పరీక్షల సమయంలో ఒత్తిడిని ఎలా అధిగమించడం సైకియాట్రిస్ట్ ( మానసిక వైద్యుడు) డాక్టర్:శ్రీ ప్రీతి స్వరూప్.

అడ్డగూడూర్/ఫిబ్రవరి19(ప్రజాకలం ప్రతినిధి)

ఇంటర్ విద్యార్థినీలు పరీక్షల సమయంలో ఒత్తిడిని ఎలా అధిగమించాలి అనే అంశంపై సైకియాట్రిస్ట్ (మానసిక వైద్యుడు) డాక్టర్: శ్రీ ప్రీతి స్వరూపు అవగాహనను కల్పిస్తూ. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/ కళాశాలలో సైకియాట్రిస్ట్( మానసిక వైద్యుడు) అయినా డాక్టర్: శ్రీ ప్రీతి స్వరూప్ సందర్శించి. అనంతరం వారు విద్యార్థినీలతో మాట్లాడుతూ: విద్యార్థినీలు పరీక్షల సమయంలో ఆందోళనకి మరియు స్ట్రెస్ కి గురికాకుండా ఉండడానికి మెడిటేషన్ ,మంచి ఆహారము, మంచి నిద్ర ,అవసరమని అవగాహన కల్పించారు. రివిజన్ సమయంలో కొత్త అంశాలు నేర్చుకొని భయాందోళనకి గురి కావద్దని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 14416 కి కాల్ చేసి సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఎలాంటి సందర్భంలోనైనా ఆందోళనకి గురి కావద్దు మరియు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని తోటి విద్యార్థినీలతో చదువు విషయంలో పోటీ తత్వం లేకుండా ఆరోగ్యకరమైన వాతావరణంలో ఎలా ఉండాలో తెలియ చెప్పారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ భరత్ రాథోడ్, గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ విజీనా చౌదరి , ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య బృందం , ఉపాధ్యాయ బృందము, తదితరులు పాల్గొన్నారు.



## “ఇంటర్నేషనల్ రైజింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు 2025” లో సత్తాచాటిన చిన్నారి కట్ట తేజశ్రీ, ఖుషీ శర్మలను అభినందించిన ఎమ్మెల్యే

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

బ్రిలియంట్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జనవరి 21 తేదీన 2025 ఇంటర్నేషనల్ రైసింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు పోటీలు నగరంలోని బంజారాహిల్స్ బిర్లా ప్లానిటోరియంలో జరిగాయి. ఈపోటీలలో తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందుతున్న విద్యార్థిని విద్యార్థులు దాదాపు 400 మంది పాల్గొన్నారు. వీరిలో కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పలు సర్టిఫికెట్లు, బహుమతులు పొందిన విద్యార్థులు, బ్రిలియంట్ మార్షల్ ఆర్ట్స్ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు దేవేందర్ గౌడ్ వద్ద శిక్షణ పొందుతున్న ఖుషి శర్మ, కట్ట తేజశ్రీ కి 2025 ఇంటర్నేషనల్ రైసింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డులు దక్కాయి. ఈసందర్భంగా బుధవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో “ఇంటర్నేషనల్ రైజింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ 2025” అవార్డు గ్రహీత చిన్నారులను తేజశ్రీ, ఖుషీ శర్మలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చిన్నారులను కట్ట తేజశ్రీ ని, ఖుషి శర్మలను అభినందిస్తూ రానున్న రోజుల్లో ఉత్తమ ప్రతిభతో మరిన్ని అవార్డులు సాధించి కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు మంచి పేరును తేవాలన్నారు. ఈకార్యక్రమంలో విజన్ ఆంధ్ర కుత్బుల్లాపూర్ ఇన్చార్జి నాగబాబు, టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా మెంబర్, C2 తెలంగాణ కుత్బుల్లాపూర్ ప్రతినిధి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



## శెట్టిబలిజ మహిళల పట్ల అసభ్యంగా మాట్లాడిన వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

శెట్టిబలిజ మహిళల పట్ల అసభ్యంగా మాట్లాడిన వ్యక్తిపై జీడిమెట్ల పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేశారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ లో తెలంగాణ శెట్టిబలిజ సంక్షేమ సంఘం తరపున అధ్యక్షులు గుత్తుల మీరాకుమార్ ఆధ్వర్యంలో కోళ్ల బత్తుల శివ అనే వ్యక్తి పైన ఫిర్యాదు చేశారు. శెట్టిబలిజ కమ్యూనిటీకి సంబంధించిన మహిళలపైన అసభ్యకరంగా మాట్లాడుతూ శెట్టిబలిజ జాతిని కించపరిచే విధంగా వీడియోలు పోస్ట్ చేయడం జరిగింది, ఇతనిపైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కంప్లైంట్ ఇచ్చారు. ఈకార్యక్రమంలో తెలంగాణ శెట్టిబలిజ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర రావు, శెట్టిబలిజ, ట్రెజరర్ పిల్లి నాగోపాలకృష్ణ, కడలి మృత్యుంజయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ విత్తనాలు భాస్కర్ రావు, చింతపల్లి వెంకటేశ్వరరావు, ఆర్గనైజ్ సెక్రెటరీ, గుబ్బల లక్ష్మీనారాయణ, శ్రీలం శ్రీనివాసరావు, చింతల సంఘం సభ్యులు, రంగారెడ్డి నగర్ శెట్టిబలిజ సంఘ సభ్యులు, కొప్పిగుంట శెట్టి బలిజ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## పెట్టుబడిదారులకు లాభాలు గ్యారంటీ చేసి, పేద మధ్యతరగతి ప్రజలను లూటీ చేయడమే 2025-26 బడ్జెట్- కీలుకానీ.లక్ష్మణ్, ఉమామహేష్.

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కేంద్ర బిజెపి ప్రవేశ పెట్టిన బడ్జెట్ ను నిరసిస్తూ సిపిఐ. సిపిఎం, మాస్లైన్. పార్టీల ఆధ్వర్యంలో షాపూర్ రైతు బజార్ దగ్గర నిరసన కార్యక్రమము నిర్వహించారు. ఈసందర్భంగా వామపక్ష నాయకులు మాట్లాడుతూ...భారీ పెట్టుబడులు, మౌలిక సదుపాయాల విస్తరణ లక్ష్యాలుగా ఉన్న బడ్జెట్‌తో సామాజిక సేవలు, పేదలు, నిరుద్యోగ యువత, రైతాంగం, వ్యవసాయ కూలీలకు ఒరిగేదేమీ లేదనీ విమర్శించారు. ప్రజలకు వినియోగ సామర్థ్యం, కంపెనీలకు పెట్టుబడి సామర్థ్యం పెరిగే ప్రణాళికలు రచించ బడతాయని ఆశించారు. 2016లో నోట్ల రద్దు తర్వాత ఈ రెండు అంశాలూ నానాటికీ బలహీన పడుతున్నయనీ ఒక్క మాటలో చెప్పాలంటే ప్రజలను ఓటు బ్యాంకుగా పరిగణించి, ఓట్లు రాల్చుకోవడానికి బడ్జెట్‌ను ఉపయోగించుకునేల కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. బీహార్ గురించిన బడ్జెట్ ప్రతిపాదనలే దీనికి ఉదాహరణ అన్నారు. దేశంలో ఉపాధికల్పనకు వెన్నెముక లాంటి చిన్న, మధ్యతరహా పరిశ్రమలు దాదాపు 23 కోట్లమందికి బతుకుదెరువు కల్పిస్తోంది. కానీ ఈపరిశ్రమలు అనేక, సంస్థాగత లోపాలు, పరిమితులు, బంధనాలతో మగ్గుతున్నాయి. దేశంలో కనీసం మూడోవంతు శ్రామికులకు ఉపాధి కల్పిస్తున్న ఈ పరిశ్రమలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నాయి జీఎస్టీ పేరుతోటి కేంద్రం చిన్న పరిశ్రమలను దివాలా తీయించి చిన్న పరిశ్రమల ఊసే లేకుండా చేసే ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. దేశంలో 200 మంది శతకోటీశ్వరులపై నాలుగు శాతం సంపద పన్ను ప్రవేశపెట్టి కార్పోరేట్ పన్నులు పెంచాలని వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతు ధర హామీ కల్పించాలని గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 50 శాతం కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య, విద్యారంగాలకు జిడిపిలో మూడు శాతం చొప్పున కేటాయించాలని, స్కీల్ వర్కర్ల గౌరవ వేతనంలో కేంద్ర వాటాను పెంచాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఈ.దేవదానం, పీ.అంజయ్య, డి.కరుణాకర్, కే. శీను, ఆర్.స్వాతి, సిపిఐ మండల నాయకులు కే. స్వామి, నరసింహరెడ్డి, జార్జ్, సుంకిరెడ్డి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు వి.ప్రవీణ్, జి వెంకన్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయాన్ని కాపాడే ఛాంపియన్లు:

# రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్

ప్రజా కలం ప్రత్యేకం..

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ప్రజా కలం ప్రతినిధి)

ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 20వ తేదీన జరుపుకుంటారు. ఈ దినోత్సవాన్ని యునైటెడ్ నేషన్స్ ప్రారంభించింది, ఎందుకంటే చాలా మంది సమాన అవకాశం లేకుండా జీవించాల్సి వస్తోంది. ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం సమానత్వాన్ని కల్పించడం కోసమే, సమానత్వం అంటే సమానమైన విద్య, ఆరోగ్య సంరక్షణ మరియు అన్ని ప్రజా సేవలకు సమాన అవకాశాలు ఉండాలి. వర్గం, జాతి, మతం, లింగం లేదా వర్గం కారణంగా ఎవరూ అన్యాయంగా నష్టపోకూడదు . సామాజిక న్యాయం అనేది సమాజంలో వనరులు, అవకాశాలు, మరియు ప్రాధాన్యతల సమానమైన పంపిణీ జరిగితే అది మంచిగా అనిపిస్తోంది . ప్రతి సంవత్సరం ఈ రోజునే ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం జరుపుకుంటారు, దీని ఉద్దేశ్యం పేదరికం, నిరాకరణ, లింగ సమానత్వం మరియు సామాజిక న్యాయం వంటి సమస్యలను పరిష్కరించడానికి అవగాహన పెంచడం మరియు ప్రాక్టికల్ పరిష్కారాలను ముందుకు తీసుకెళ్లడం . భారతదేశంలో, భారతీయ రైల్వేలు ప్రపంచంలో అతి పెద్ద రైల్వే నెట్‌వర్క్‌గా వుంది ఇది దేశంలోని అతి దూర ప్రాంతాలను కూడా అనుసంధానించే ఒక సంక్లిష్టమైన కనెక్టివిటీని కలిగి ఉంటుంది. భారతీయ రైల్వేలు చాలా మందికి సులభమైన మరియు తక్కువ ఖర్చుతో ప్రయాణం చేసే మార్గాన్ని అందిస్తుంది. ఈ రైల్వే లైన్లు భారతదేశం యొక్క అన్ని భాగాలను ఒకే సూత్రంలో కలిపి ఉంచుతాయి. రైళ్లు మరియు స్టేషన్లలో వందల కోట్ల మంది భారతీయులు, వారి వర్గం, జాతి, మతం, లింగం లేదా వర్గం దృష్ట్యా సమానంగా కలిసి, మిళితమై, మిత్రత్వాన్ని పంచుకుంటారు. ఈ ప్రయాణికుల భద్రత మరియు రక్షణను నిర్ధారించే ముఖ్యమైన పాత్ర రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ( ఆర్ పిఎఫ్ ) పోషిస్తుంది. సామాజిక న్యాయమేమిటి అంటే అన్ని వ్యక్తులకు




హక్కులు, వనరులు, అవకాశాలు మరియు రక్షణ సమానంగా అందించబడాలని ఉద్దేశం . ఇది సమానత్వాన్ని మరియు సమాన అవకాశాల కోసం ఉన్న అడ్డంకులను తొలగించడం కోసం ప్రేరేపిస్తుంది. సామాజిక న్యాయం కేవలం చట్టసంబంధిత న్యాయం కాదు, ఇది ఆరోగ్యం, విద్య, ఉద్యోగాలు మరియు ముఖ్యంగా భద్రత వంటి సామాజిక మేలు వంటి వాటికి కూడా ప్రాముఖ్యతను ఇస్తుంది. ఈ విశాలమైన దృక్పథంలో, వివిధ సంస్థల పాత్ర, ముఖ్యంగా చట్ట ప్రకటన సంస్థల పాత్ర, వ్యక్తులకు ఈ సేవలకు సమాన ప్రవేశం ఇవ్వకుండా అడ్డుకోకుండా నిర్ధారించడంలో చాలా ముఖ్యం. ఈ సందర్భంలో, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్ పి ఎఫ్ ) సంస్థకు మాత్రమే కాదు, సామాజిక న్యాయం అమలు చేయడంలో ముఖ్యమైన పాత్ర ఉంది. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ( ఆర్ పి ఎఫ్ ) భారతదేశంలోని భారీ రైల్వే నెట్‌వర్క్ యొక్క భద్రతను కాపాడడానికి బాధ్యతాయుతమైన భారతదేశ కేంద్ర బలగం. చట్టాన్ని అమలు చేయడమే కాకుండా, ఆర్ పి ఎఫ్ సమాజంలో పలు వర్గాల ప్రజల హక్కులను గౌరవించడంలో, రక్షించడంలో మరియు నిలబెట్టడంలో కీలకమైన పాత్ర పోషిస్తుంది. భారతీయ రైల్వే వ్యవస్థ ప్రతిరోజు లక్షలాది ప్రయాణికులకు సేవలు అందిస్తుంది, వీరిలో చాలామంది మహిళలు, పిల్లలు, వృద్ధులు వివిధ రకాలైన వ్యక్తులు ఉంటారు. ఆర్ పి ఎఫ్ ... ప్రయాణికులకు రక్షణ అందిస్తూ, వారి భద్రతను కల్పిస్తూ సామాజిక న్యాయం సాధించడంలో పునాదిగా మారుతుంది. ప్రయాణం చేసే ప్రతి ప్రయాణికుని హక్కులను కాపాడడంలో ఆర్ పి ఎఫ్ ఎంతో కీలకంగా వ్యవహరిస్తుంది. దీని లో భాగంగా అంగవైకల్యమున్న వ్యక్తుల కోసం ప్రత్యేకంగా ఉన్న కోచులలో సాధారణ ప్రయాణికులు పై చర్యలు తీసుకొంది .ఆర్ పి ఎఫ్ సాధారణ ప్రయాణికులను జాగ్రత్తగాగమనిస్తూనే అంగవైకల్యం వున్నా వారికీ ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకొంటోంది . 2024 సంవత్సరంలో, ఆర్ పి ఎఫ్ 95,175 మందిని ప్రాసిక్యూట్ చేసింది. భారతీయ రైల్వేలో మరో రక్షణకు లోబడిన వర్గం మహిళా ప్రయాణికులు. ఆర్ పి ఎఫ్ ప్రత్యేకంగా మహిళలకు కేటాయించిన కోచుల్లో ప్రొయాక్టివ్ గా పటిష్టంగా వ్యవహరిస్తుంది, ముఖ్యంగా వేకువ సమయంలో ప్రయాణించే మహిళలకు భద్రతను అందించే విధంగా. మహిళా ప్రయాణికుల భద్రత కోసం “మేరి సాహెలి” అనే ఆధికారిక కార్యక్రమం ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా 250 మందికిపైగా టీమ్స్ 500 రైళ్లలో ఈ విధంగా భద్రతను ఉంచి ప్రయాణించటానికి సహాయపడుతున్నాయి. మహిళలు మరియు పిల్లలు మానవ ట్రాఫికింగ్ తో బాధపడుతున్నప్పుడు ఆర్ పి ఎఫ్ “ఆపరేషన్ ఆఏహ్ట్” ద్వారా వారికి సహాయం అందిస్తోంది. 2024 సంవత్సరంలో ఆర్ పి ఎఫ్ 826 మందిని ట్రాఫికర్ల నుండి రక్షించింది. అలాగే, ఆర్ పి ఎఫ్ “ఆపరేషన్ నాన్హే ఫరిష్తే” ద్వారా అలానే విడిచిపెట్టిన పిల్లలను రక్షించి, వాటిని మనోభావాలను రక్షించేందుకు ప్రయత్నిస్తుంది. ఉల్లంఘన చేసే వ్యక్తులను, సంక్షేమ విభాగాల్లో రక్షణ పొందని వృద్ధులా, అనారోగ్యాలు ఉన్నవారిని మరియు అవసరమైన ఇతర వ్యక్తులను ఆర్ పి ఎఫ్ సహాయం చేస్తుంది. 2024 లో ఆర్ పి ఎఫ్ 4,047 మందిని ఈ విధంగా ఉత్సాహపరిచింది. కరోనావైరస్ మహమ్మారి సమయంలో, ఆర్ పి ఎఫ్ అనేక కార్మికులకు ఆహారం అందించింది. ఇవి సామాజిక న్యాయ సాధనలో సహాయపడుతున్న కార్యకలాపాలు. ఆర్ పి ఎఫ్ మహిళా బలగం అనేక ఇతర సి ఏ పి ఎఫ్ లు కంటే చాలా ఎక్కువగా ఉన్నట్లు గర్వంగా చెప్పుకోవచ్చు. ఇది సామాజిక న్యాయం లక్ష్యాలు సాధించడానికి దోహదపడుతుంది. ఆర్ పి ఎఫ్ అంతర్జాతీయ సామాజిక న్యాయ లక్ష్యాలను చేరుకోవడానికి విన్నూత్న కృషి చేస్తుంది

# ‘ఆర్థిక సంక్షోభంలో గ్రామ పంచాయతీలు’

గ్రామ పంచాయతీల దుస్థితిపై ప్రజా కలం దిన పత్రిక ప్రత్యేక కథనం...

- పాలకవర్గాలు లేక గాడి తప్పిన పల్లె పాలన'....
- కార్యదర్శులను వేధిస్తున్న తీవ్ర నిధుల కొరత
- పంచాయతీలకు రాని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు
- జీపిల్లో రోజువారీ పనులకూ డబ్బుల్లేవు..
- పల్లెల్లో పడకేసిన పారిశుద్ధ్యం..
- అప్పుల పాలవుతున్న పంచాయతీ కార్యదర్శులు

ప్రజా కలం ప్రత్యేకం..

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 20 ప్రజా కలం ప్రతినిధి : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గ్రామ పంచాయతీలు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నాయి. గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేకపోవడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని నెలలుగా నిధులు విడుదల చేయడం లేదు. దీంతో పల్లెలను నిధుల కొరత వేధిస్తున్నది. ఆదాయ వనరులు అంతగా లేని పంచాయతీల్లో కనీసం కార్మికులకు వేతనాలు కూడా చెల్లించలేని దుస్థితి నెలకొన్నది. దీంతో పంచాయతీ కార్యదర్శులు అప్పులు చేసి అత్యవసర ఖర్చులకు సర్దుబాటు చేయాల్సి వస్తున్నది. అభివృద్ధి పనుల మాట దేవుడెరుగు.. కనీసం వేతనాలు, కరెంటు బిల్లులు, ఈఎంఐలకైనా నిధులు ఇవ్వండి మహాప్రభో అని వేడుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

**గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యం... వ్యాధుల బారిన పడుతున్న ప్రజలు...**

పంచాయతీల్లో నిధులు లేక గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసింది. చెత్త సేకరించే ట్రాక్టర్లకు కనీసం డీజిల్ కూడా పోసే పరిస్థితి లేకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోతున్నది. దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ప్రతి ఇంట్లో ఒకరిద్దరు దవాఖాన పాలవుతున్నారు. గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛదనం, పచ్చదనం, బతుకమ్మ, దసరా పండగ సంబరాలకు నిధుల లేమి సమస్యగా మారిందని పంచాయతీ కార్యదర్శులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.




**జీపీలు నాడు కళకళ.. నేడు వెలవెల..**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు అధిక ప్రాధాన్య మిచ్చింది. కేంద్రం నుంచి వచ్చే నిధులకు అంతే మొత్తంలో జమ చేసి నెలకు రూ.250 కోట్లకుపైగా గ్రామ పంచాయతీలకు విడుదల చేసేవారు. దీంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు సాఫీగా జరిగేవి. గ్రామాలు పచ్చదనం, పరిశుభ్రతతో చూడముచ్చటగా ఉండేవి. ఇప్పుడు పరిస్థితి తారుమారైంది. నిధుల విడుదల ఆగిపోవడంతో అన్ని పనులు బంద్ అయ్యాయి. గత పది నెలల్లో పంచాయతీలకు దాదాపు రూ.2,500 కోట్లు, ఉపాధి హామీ పథకం కింద దాదాపు మరో రూ.1,300 కోట్ల నిధులు విడుదల కావాల్సి ఉన్నదని మాజీ సర్పంచ్‌లు చెప్తున్నారు. తాము అనేకసార్లు ప్రభుత్వాన్ని, గవర్నర్‌ను, ప్రతిపక్షాలను కలిసినా ఫలితం లేదని వారు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అప్పుల పాలవుతున్న కార్యదర్శులు...**

గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో కార్యదర్శులే చిన్నచిన్న పనులకు కూడా నిధులు లేకపోవడంతో వ్యక్తిగతంగా అప్పులు తెచ్చి పెడుతున్నారు. ప్రభుత్వం నిధుల విడుదలలో జాప్యం చేస్తుంటే వాటిని ఎలా తీర్చాలోనని మధనపడుతున్నారు. తమకు వచ్చే జీతంతో ఇల్లు గడవడమే కష్టంగా ఉందని దీనికి తోడు పంచాయతీల ఖర్చులు తామే భరించాల్సి రావడం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని పలువురు పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు.

**ఎన్నికలు నిర్వహించక పోవడంతో గాడి తప్పిన పాలన....**

గ్రామ పంచాయతీల పదవీకాలం ముగిసి సుమారు 14 నెలలు కావస్తున్నా ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం తిరిగి ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల్లో పాలన గాడి తప్పింది. సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ఫిబ్రవరి 2న ప్రత్యేకాధికారులను నియమించింది. నిధుల లేమి, సిబ్బంది జీతాల చెల్లింపుల్లో జాప్యం కారణంగా పంచాయతీ పాలన గాడితప్పుతున్నది. గ్రామాల్లో పారిశుద్ధ్యం పనుల కోసం బ్లీచింగ్ పౌడర్, చెత్త సేకరణ, మురుగు కాలువల్లో పూడికతీత, విద్యుత్తు దీపాల ఏర్పాటు, తాగునీటి పైప్‌లైన్ల లీకేజీలు, ట్రాక్టర్లకు డీజిల్ కొరత తదితర సమస్యలు రాజ్యమేలుతున్నా పట్టించుకు నేవారు కరవయ్యారు. ప్రత్యేకాధికారులు సైతం చేసేదేమీ లేక పంచాయతీలను పెద్దగా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

**వేసవిలో నీటి ఎద్దడి తీరేది ఎలా....**

రానున్న వేసవిలో గ్రామాల్లో నీటి ఎద్దడి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఇప్పటికే పలు గ్రామపంచాయతీలో బోరు బావులు వట్టిపోయినట్లు సమాచారం. దీంతో తాగునీటి సమస్య తలెత్తే అవకాశం లేకపోలేదు. నూతనంగా బోరుబావులు తవ్వించాలంటే నిధులు కావలసిన అవసరం ఉంటుంది. ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో నిధులు లేకపోవడంతో రానున్న వేసవి కాలంలో తాగునీటి సమస్యను ఎలా పరిష్కరిస్తారనేది పెద్ద సవాల్ గా మారింది.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com